Regd. No. H. 18.

విడిప్రతి 30 పైసలు

శుక్రవారం 26-11-71

జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 43 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 47

అన్ని సైజుల పాలిథిలిన్ సంచులు, ట్యూబులు, షీట్లు, డైమన్ స్పాట్ క్వాలిటీ ప్లాస్టిక్ కేను, సరసమైన ధరలకు దొరుకును.

తయారుచేయువారు :

V. S. ప్లాస్టిక్స్,

ఫోన్సు : 335, 738, 1015.

సంతపేట - నెల్లూరు.

హరనాథపురంలో

ఇండ్లప్లాట్లు

నెల్లూరు హరనాథపురంలో ఇండ్ల ప్లాట్లకు పనికివచ్చు 3 ఎకరాల స్థలం అమ్మబడును. మొత్తంగాకాని, విడిగాకాని అమ్మబడును. ఈ పొలానికి మూడు వైపుల ఇండ్లువున్నవి. వివరాలకు:-

ఎస్. మస్తాన్‌రెడ్డి,

(మద్రాసు బస్టాండు సమీపం)

నెల్లూరు - ఫోన్: 466.

ఎన్నికలకుముందుఅస్తవ్యస్తమైనరాష్ట్రకాంగ్రెస్!

బ్రహ్మానందరెడ్డిగారివర్గం మార్పుకు సమ్మతించివూరుకుంటుందా? ఎదురుతిరుగుతుందా?

(మా హైదరాబాదు విలేఖరి)

సావర్గకోటకు చెందిన శ్రీ మహ్మద్ ఇస్మాయిల్ అధ్యక్షుడుగాను, డాక్టర్ చెన్నారెడ్డిగారి సన్నిహిత అనుచరుడు శ్రీ కేశవులు కార్యదర్శిగాను, ప్రదేశ్ కాంగ్రెసు సంఘం అడ్‌హాక్ కమిటీకి నియామకం జరగడానికి నిర్ణయమైపోయింది. ఈ లేఖ వెలువడడానికి పూర్వమే ఢిల్లీనుండి ప్రకటన వెలువడవచ్చు.

ఈ విషయమై ప్రకటన ఇంత ఆలస్యం కావడానికి ప్రధాన కారణం కాంగ్రెసు అధ్యక్షుడు, ముఖ్యమంత్రి మధ్య అధ్యక్ష పదవికి ఎవరిని ఎంపిక చేయాలనే విషయమై ఒప్పందం కుదరక పోవడమేనని చెప్పవచ్చును.

> **అడ్‌హాక్ కమిటీకాదు-హెడ్‌ఏక్ కమిటీ!**
>
> రాష్ట్ర కాంగ్రెసు అడ్‌హాక్ కమిటీని ముఖ్యమంత్రిగారు 'హెడ్‌ఏక్ కమిటీ' గా చమత్కరించారు. ఆ హెడ్‌యేక్‌కు లక్ష్మీకాంతమ్మ అనే అమృతాంజనం పట్టిస్తే ఇట్టే నయమవుతుందని ఆయన భలాటపడ్డా, ఢిల్లీ వైద్యులు మహ్మద్ ఇస్మాయిల్ అనే అనాసిన్ బిళ్ళనే 'సదా వాడుడు'!-అన్నారు. అయితే నరసింహారావుగారి 'అమృతాంజనం' కూడా కాస్త మర్దించి, ఆయనకూ తృప్తి కలిగించారనుకోండి!


సంజీవయ్యగారు, సోషలిస్టు ఉద్యమంతో ఒకప్పుడు సన్నిహిత సంబంధమున్న నన్నపనేని వెంకటరావుగారి పేరు ఈ పదవికి సూచించిన విషయం అందరికీ తెలిసిందే. అందుకు బ్రహ్మానందరెడ్డిగారు తమ వ్యతిరేకతను తెలియజేశారు. ఆయనకు గుంటూరుజిల్లానుండి ఎవరినీ ఈ పదవికి ఎంపిక చేయడమిష్టంలేదు. అందులో తమ వర్గానికి మొదటినుంచి వ్యతిరేకంగానున్న నన్నపనేని వీమాత్రం ఇష్టముండదు. పి. వి. నరసింహారావుగారికికూడా నన్నపనేని పేరు ఆమోద యోగ్యంగా వుండి వుండదు. అందుకే ఆయన శ్రీ కాకాని తిరిగి గాంధీభవనం ప్రవేశించడానికి సుముఖతను తెలిపారు. బ్రహ్మానందరెడ్డిగారు కూడా వ్యతిరేకించలేరు. ఐతే పెద్ద వ్యతిరేకత శ్రీ కాకానిదే. మంత్రి పదవితోపాటుగా ప్రదేశ కాంగ్రెస్ అధిపత్యం బాధ్యత వస్తే, ఒప్పుకొనడానికి సిద్ధంగా నున్నారు కాని మంత్రిపదవిని వదులుకొనడానికికాదు. శ్రీ కాకాని విషయంలో ఎవరికైనా వ్యతిరేకత వున్నా లేకపోయినా, ఆయనే తిరిగి ఈ బాధ్యత వహించవలసివుంటే, ప్రదేశ కాంగ్రెసు ప్రస్తుత వ్యవస్థలో మార్పు ప్రవేశ పెట్టవలసిన అవసరమేమిటనే ప్రశ్న వుదయిస్తుంది. ఈ విషయం నరసింహారావుగారికి తెలియనిదికాదు. ప్రదేశ కాంగ్రెసు కొత్త నాయకుడు తనకు సన్నిహితుడైన వ్యక్తి కావాలని ఆయన వాంఛించడంలో ఆశ్చర్యపడవలసిందేమీలేదు. ఆయన శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మగార్ల తమ సుముఖతను వెల్లడిచేశారని తెలుస్తున్నది.

కాంగ్రెసు అధ్యక్షునికి ఆ పేరు సూచించినప్పుడు ఆయన ఆమోదించకపోగా, ఆమెకీ పదవి ఇచ్చినట్లయితే ఆంధ్రలో కాంగ్రెసు నిజయానికి సంబంధించిన బాధ్యత కానేమాత్రం వహించబోనని, ప్రధాన మంత్రికూడా తమఅభిప్రాయాన్ని గట్టిగా తెలియజేశారని తెలుస్తున్నది. చివరకి మరొకవ్యక్తి పేరుకోసమై అన్వేషణ జరిగింది. మహ్మద్ ఇస్మాయిల్‌గారిపేరు పైకి వచ్చింది. శ్రీ ఇస్మాయిల్ ఈ పదవికి అన్ని విధాలా తగినవ్యక్తి అనడంలో సందేహంలేదు. కేవలం మైనారిటీ వర్గానికి చెందిన వ్యక్తిగా అతనిని చూడడానికి వీల్లేదు. దీర్ఘమైన రాజకీయానుభవంకలవ్యక్తి ఆయన. ఐతే ముఖ్యమంత్రి సంతృప్తికోసం శ్రీమతి లక్ష్మీకాంతమ్మను ఉపాధ్యక్షురాలుగా వేయడానికి ప్రధానమంత్రి, కాంగ్రెసు అధ్యక్షుడు కూడా సమ్మతించారు. బ్రహ్మానందరెడ్డిగారి స్థానంలో శ్రీ పి. వి. నరసింహారావుగారు పార్టీ నాయకుడుగా ఎంపిక కావడంలో ముఖ్యమైనపాత్ర వహించినవారిలో శ్రీమతి లక్ష్మీకాంతమ్మ ఒకరు. ప్రదేశ కాంగ్రెసు సంఘంలో ఆమెకు ముఖ్యమైన స్థానం కల్పించాలని నరసింహారావుగారు భావించడంలో ఆశ్చర్యపడవలసిందేమీ లేదు. కాని ఇప్పటి పరిస్థితుల్లో ఆమె ప్రదేశ కాంగ్రెసుకు నాయకత్వం వహించడం వాంఛనీయమా అన్న విషయమై అభిప్రాయభేదం, నరసింహారావుగారికి అనుకూలమైన వర్గాల్లోకూడా చాలావుంది.

మంత్రుల ఎంపికకన్నా, ప్రదేశ కాంగ్రెసు నిర్మాణ దృష్టికూడా బ్రహ్మానందరెడ్డి వర్గంలో తీవ్రమైన అసంతృప్తిని ఆగ్రహాన్నికూడా కలిగిస్తుందనడంలో సందేహం లేదు. ప్రదేశ కాంగ్రెసును వీరి చేతుల్లో నుంచి తప్పించినప్పుడు జిల్లా సంఘాలను వీరిక్రింద వుంచుకొనకుండా చేయడం క్రమం. ఈ విధంగా, కొంతకాలంగా ప్రదేశ కాంగ్రెసును, రాష్ట్ర ప్రభుత్వాన్ని స్వాధీనం చేసుకొని వున్నవర్గాన్ని తప్పించే ప్రయత్నం జరుగుతున్నది. ఇది కాంగ్రెసు అధినాయకుల పూర్తి అంగీకారంతో వారి ప్రమేయంతోనే జరిగిపోతున్నది. బ్రహ్మానందరెడ్డి వర్గం వారు ఈ మార్పుకు సమ్మతించుతారో లేక తమ బలాన్ని అధికారాన్ని నిలుపుకొనడానికి ఏమైనా చర్యలు తీసుకుంటారో చూడవలసివుంది. వివిధ జిల్లాల్లో ఇప్పుడే తమ బలాబలాలను వరక్షించుకొనేటందుకు తీవ్రమైన కృషి ప్రారంభమైంది.

కర్నూలు జిల్లాలో విజయభాస్కరరెడ్డి ముఠాకు, ఉపముఖ్యమంత్రి సుబ్బారెడ్డి

—తరువాయి 12 వ పేజీలో



హైదరాబాదులో నెహ్రూ జన్మదినోత్సవ సందర్భంలో ముచ్చటగొలుపుతున్న బాలుర విన్యాసం

శుభవార్త

మా "లక్ష్మీనరిశింగు హోమ్" కు

28.11.71 ఆదివారంనుండి

నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రి పిల్లల స్పెషలిస్టు డాక్టరుగారగు

శ్రీ వై. అప్పారావు M.D.D.C.H.

గారు ప్రతిఆదివారం మా ఆసుపత్రికి సాయంత్రం 4 గం||కువిచ్చేయుచుందురుగాన యావన్మంది పిల్లల ఆరోగ్యవిషయమును గురించి పిల్లల స్పెషలిస్టు డాక్టరుగారి సలహాను పొందవలసినదిగా కోరుచున్నాము.

గమనిక :- ప్రతినెల పోలియో, ట్రిపుల్ యాంటిజన్, స్మాలుపాక్సు, బి. సి. జి., మశూచికాలు, ఆంటి మైలేరియా, రాబిస్ (పిచ్చి కుక్క కాటు), యాంటి టైఫాయిడ్, వేక్సినేషన్ వేయుదురు.

ఇట్లు,

డాక్టరు కె. హరినారాయణ,

రిజిష్టర్డు మెడికల్ ప్రాక్టీషనరు, కావలి.

వరి తెగుళ్లను

మా నాగలిమార్కు

బి. హెచ్. సి. 10%

ఎండ్రిన్ 20%, 25%

మలాథియాన్ 50%

అద్భుతంగా నివారిస్తవి.

పైమందులన్నీ భారతీయ ప్రామాణికసంస్థ (ISI) ప్రమాణాలకు తగినట్లు, శాస్త్రీయంగా తయారుచేయబడి, తెగుళ్ళ నివారణకు అద్భుతంగా పనిచేస్తున్నట్లు రాష్ట్రమంతటా రుజువైంది

— ఉత్పత్తిదారులు —

ది ప్లాంట్ ప్రొటెక్షన్ ప్రొడక్ట్స్ (ప్ర) లిమిటెడ్ - నెల్లూరు

ఫోన్: 67 PP

ఉత్తర క్రియలు

●●●

అర్యా! మా తండ్రిగారు కె. శ్రీనివాస నాయుడు 22-11-71 తేది స్వర్గస్తులైరి. 8-12-71 తేది బుధవారం చింతలాత్మ కూరులో నా స్వగృహమున ఉత్తరక్రియలు జరుగును. గాన తెలుపడమైనది.

కె. రాజేశ్వరరావు,
జ్యేష్ఠకుమారుడు

నర్సిపట్నం డి॥ ము॥ కోర్టులో

O. S. 211 of 70 E. P. 447 of 71

గ్రంధి సిలయ్యగారి కృష్ణమూర్తి అండ్ సన్సు ఫర్మ్ పై పార్టనరు జి.యన్. కృష్ణమూర్తి —డి. హో.

కోనూరు పెద్దబ్బి —జె డి. అర్.

ఈ నెంబరులో డి. హో. కు జె డి. అర్. వల్ల రావలసిన డిక్రీబాకీ రాబట్టుకొనుటకు జె. డి. అర్. తాలూకు యీ దిగువ షెడ్యూలు అస్తిని హైకోర్టులో 30-12-71 తేదిన వేలం వేయబడును. వలయువారు వేలంలో పాడుకొనవలయును.

షెడ్యూలు: విశాఖపట్నంజిల్లా నర్సిపట్నం సబ్ డి॥ తామరం గ్రామంలో జె. డి. కి హక్కు అనుభవముగల పాత సర్వే నెం. 403, కొత్త సర్వే నెం. 290/16 య 1-81 ట్లు వస్కిరి రూ. 19-80 లు శిస్తుగల పల్లం పూరా సెంటు. పట్టా నెంబరు 438. వాడికమ్మతు రూ. 1810 లు.

—దూర్వాసుల లక్ష్మీనరసింహం,
డి. హో. అడ్వకేటు.

కందుకూరు డి॥ ము॥ కోర్టులో

E. P. 160 of 70 Sc. 187 of 68

దేవరపల్లి వెంకటరెడ్డి —వాది.

పెనుమర్తి వెంకయ్య —ప్రతివాది.

ఈ దిగువ షెడ్యూలుదాఖలా స్థిరాస్తి హైకోర్టు వారివలన 20-12-71 తేదిన ఉదయము 11 గంటలకు బహిరంగముగా వేలము వేయబడును.

షెడ్యూలు: 1. కందుకూరు తాలూకా కరేడు గ్రామములో కోరుమెట్ల నె 518 రు పట్టాదాఖలా సర్వే నెం. 469/1A రు య 1.54 ట్లు (0-623 హె.) క్రయం రూ. 500 లు. అమీనాక్రయం రూ. 1770 కోర్టువారిక్రయం రూ. 1000 లు.

2. డిటో గ్రామంలో నె 518 రు పట్టాదాఖలా సర్వే నె 468/1 రు య 4-90 ట్లలో నగము య 2-45 ట్లు భూమికి హద్దులు: [తూ] కంజా కొండారెడ్డి వగైరాల భూమి [ద] ప్రతివాది తాలూకు మరియొక నెంబరు భూమి [ప] అడుసుమల్లి వెంకటసుబ్బమ్మ భూమి [ఉ] సర్కారు డొంక యీ లోని య 2-45 ట్లు (0-991 హెక్టార్లు) క్రయం రూ. 1000, అమీనా క్రయం రూ. 2225 లు, కోర్టువారిక్రయం రూ. 2000 లు.

—వి యల్. నారాయణ,
వాదితరపు అడ్వకేటు.

శ్రీ కాళహస్తి డి॥ ము॥ కోర్టులో

O. S. No. 166 of 1971

కె మునిరత్నంరెడ్డి —వాది.

కె. క్రిష్ణమూర్తిరెడ్డి —ప్రతివాది.

పై నెంబరులో ప్రతివాదికి నూటీ సమ్మన్లు కోర్టుద్వారా, పోస్టు ద్వారా పోయిర్ని నర్వుకానందున సబ్‌స్టిట్యూట్ సర్వీసుద్వారా సమ్మన్లుపంపమని ఉత్తర్వు కాబడినది. పై నెంబరున దావా 10-12-71 తేదికి వేయబడియున్నది. ప్రతివాది సదరు తేదిన కోర్టుకు హాజరుకానంతట ప్రతివాది పరోక్షములో పై దావా తీర్మానించబడగును.

—పాగాల భద్రారెడ్డి.
న్యాయవాది.

జమీన్‌రైతు

శ్రీ విరోధికృతు మార్గశిర శుద్ధ నవమి శుక్రవారం 26-11-1971

వినాశమే!

ఇండియాతో యుద్ధం రుచిని అయూబ్‌ఖాన్ చవిచూచాడు. యాహ్యాఖాన్‌కు ఏమి తెలుసు? అందువల్లే ఆయన మిడిసిపడుతున్నట్టున్నాడు. ఇండియాతో చెలగాటం ఎంత ప్రమాదకరమో అయూబ్ ఖాన్‌ను అడిగి తెలిసికొని ఆ విమ్మట యాహ్యాఖాన్ కుప్పిగంతులు ప్రారంభించివుంటే ఎందుకైనా బాగుండేది. అయూబ్ వలెనే తానూ పదభ్రష్టుడు కాదలచుకున్నాడేమో, యాహ్యాఖాన్ బాంగ్లా ప్రజలపై కత్తికట్టాడు; ఇండియాపై కాలుదువ్వుతున్నాడు. అయూబ్‌గతి యాహ్యాకూ పట్టకతప్పదు! పొగరు కాకుంటే, ఇండియా ఏమిచేసింది? యుద్ధానికి కవ్వించిందా? దానికి పాకిస్థాన్ దురాక్రమణ దురుద్దేశ్యం వుందా? అది చేసిన అపరాధమల్లా— కోటిమంది బంగ్లా కాందిశీకులను భరించలేక, వారు తిరుగా తమ స్వస్థానాలకు చేరుకునే ప్రశాంత పరిస్థితులను, విశ్వాసపూరితమైన వాతావరణాన్ని తూర్పు బెంగాల్‌లో కల్గించవలసిందిగా విజ్ఞప్తిచేసింది. ప్రజాస్వామ్య దేశం కబట్టి, బంగ్లా ప్రజల స్వాతంత్ర్యేచ్ఛకు నైతికంగా తన సానుభూతిని వ్యక్తంచేసింది. ప్రజలు పరిపూర్ణ విశ్వాసముంచిన బంగ్లా అవామీలీగ్ నాయకులతో రాజీపడమనికోరింది. ఆరేడుమాసాలుగా ఎంతో నిగ్రహం వహించింది. తూర్పు బెంగాల్ వ్యవహారాల్లో జోక్యం పెట్టుకోవడమే ఇండియా వుద్దేశ్యమైవుంటే, బంగ్లా స్వాతంత్ర్య పోరాటానికి అన్నివిధాల సహాయపడివుండేది; బంగ్లాదేశ్ ఈపాటికి ఏర్పడివుండేది. ఇండియా చూపిన నిగ్రహం ప్రపంచ దేశాల ప్రశంసలు పొందగలిగిందంటే, అది అనుసరించినమార్గం ఎంత సముచితమైనదో అర్థమవుతుంది.

అటువంటి ఇండియాపై ప్రకటించకుండా యుద్ధ చర్యలకు పూనుకోవడమంటే పొగరు కాక మరేమవుతుంది? ఈ అహంలో పాకిస్థాన్ నియంత వివేకాన్ని దూరదృష్టినికూడా కోల్పోయాడు. బంగ్లాదేశ్‌లో ముక్తివాహిని పాకిస్థాన్ సైన్యాన్ని గందరగోళం చేసేస్తున్నది; విజయపరంపరలు పొందుతున్నది. బంగ్లాదేశ్‌లో మూడవవంతుభాగం ముక్తివాహిని ఏలుబడిలోకి వచ్చేసింది. ఢక్కా నగరం చుట్టుముట్టబడుతున్నది; అదీ వారి స్వాధీనం కావడానికి ఎంతోకాలం పట్టకపోవచ్చు. బంగ్లాదేశ్ గెరిల్లాలతో తట్టుకోలేక చస్తున్న పాకిస్థాన్ తూర్పు పశ్చిమరంగాలలో సైన్యాలను మోహరించి ఇండియాను రెచ్చగొడుతున్నదంటే ఏమనుకోవాలి? స్వియశ్రేయో దృష్టితోనైనా దూరదృష్టితోకూడిపని అవుతుందా?

గత రెండుమూడు మాసాలుగా పాకిస్థాన్ సైన్యాలు భారత భూభాగంపైన, భారత గస్తీదళాలపైన విచక్షణ లేకుండా కాల్పులు జరుపుతున్నవి. అమాయకులైన ఎందరో భారతీయులు మరణించారు. ఎన్నో గ్రామాలు దెబ్బతిన్నవి. పాకిస్థాన్ విమానాలు హద్దులు అతిక్రమించి, భారత భూభాగంలో విహరించడం అలవాటైపోయింది. భారతదేశంమాత్రం ఎంతకాలం ఓర్పు వహిస్తుంది? ఎంతకాలం వూరుకుంటుంది? ఇండియా సహనాన్ని పాకిస్థాన్ బలహీనతగా భావించినట్టుంది. లేకుంటే పశ్చిమబెంగాల్‌లోకి ఐదు కిలోమీటర్ల పర్యంతం వారి విమానాలు చొచ్చుకొని వస్తాయా? భారత వైమానికదళ యుద్ధ విమానాలు వాటికి బాగ బుద్ధి చెప్పారు; మూడు శాబర్‌జట్లను కూల్చారు; పైలెట్ల ఇద్దరిని బందీలుగా తీసుకున్నారు. అట్లనే పదమూడు పాకిస్థాన్ టాంకులు విధ్వంసం గావించబడినాయి. ఈ సంఘటనలు కదిలేని పరిస్థితుల్లో జరిగినవి. భారతదేశమూ నిద్రపోతూ లేదని, ఎటువంటి పరిస్థితినైనా ఏ క్షణంలోనైనా ఎదుర్కొనుటకు సర్వసన్నద్ధంగావుందని ఇవి హెచ్చరిస్తవి. ఈ హెచ్చరిక లు పాకిస్థాన్‌కు కనువిప్పు కల్గించగలవనే నమ్మకం కలగడంలేదు. యాహ్యాఖాన్ అత్యవసర పరిస్థితిని ప్రకటించడాన్ని బట్టి ఇది విదితమవుతున్నది. పాకిస్థాన్ ఏ క్షణంలోనైనా యుద్ధం ప్రకటించవచ్చు; ప్రకటించకుండానే యుద్ధానికి దిగవచ్చు. పాకిస్థాన్‌లోని కలకలం ఈ విషయాన్ని స్పష్టంచేస్తున్నది.

ఇండియా యుద్ధాన్ని కోరడంలేదు. యుద్ధానికి అది విముఖంకూడా. యుద్ధంవల్ల తన అభివృద్ధికృషి కుంటుబడిపోతుందని అది ఆందోళన చెందుతున్నది. ఈ వుద్రేక తరుణంలోకూడా అది శాంతినే కోరుతున్నది; స్నేహాన్నే అభిలషిస్తున్నది. యాహ్యాపలె కపటంగా శాంతి సందేశాలివ్వడంలేదు; హృదయ పూర్వకంగానే వాంఛిస్తున్నది. కాని విధిలేక పోతే మాత్రం యుద్ధరంగంలోకి లిచి, దేశాన్ని కాపాడుకోడానికి, పాకిస్థాన్‌కు బుద్ధి చెప్పడానికి వెనకంజవేయదు. ఈ విషయంలో యావన్మంది కోట్లమంది భారతీయులు ఒక్కటిగా నిలుస్తారు; సర్వత్యాగాలూ చేస్తారు; ప్రాణాలుకూడా ధారబోస్తారు. చైనా, లేక మరొకరోవచ్చి తమను కాపాడతారనుకుంటే, లేక వారి సాయంతో తాను విర్రవీగగలననుకుంటే యాహ్యాఖాన్ పొరపడుతున్నాడని చెప్పాలి. ఈసారి ఇండియాతో యుద్ధమంటే పాకిస్థాన్ విచ్ఛిత్తేనని గమనించాలి. పాకిస్థాన్ ఎప్పుడూ భారతదేశానికి పక్కలో బల్లెంగా వుంటున్నది. ఎప్పుడూ బెదిరింపులతో, కవ్వింపులతో యుద్ధసన్నాహంతో బ్రతకవలసి వస్తున్నది. దురదృష్టవశాత్తు ఈ సారి యుద్ధమే సంభవిస్తే ఆ పీడను శాశ్వతంగా విరగడ చేసుకోవాలని భారతీయులు గాఢంగా కోరుకుంటున్నారు. యాహ్యాఖాన్ ఏ మాత్రం వివేకియైనా ఈ యుద్ధపు వెర్రిని కట్టిపెట్టాలి. బాంగ్లా ప్రజకు విముక్తి కల్గించాలి; కోటిమంది కాందిశీకులు తమ తమ నెలవులకు చేరుకోడానికి అవకాశం కల్పించాలి; భారతదేశంతో స్నేహ సామరస్యాలతో మెలగాలి. లేకుంటే ఈసారి పాకిస్థాన్ వినాశమనే గుర్తించాలి! పాకిస్థాన్ నియంతకు ఈ తుది క్షణంలోనైనా సదసద్వివేకాన్ని ప్రసాదించాలని సర్వేశ్వరుని ప్రార్థిస్తున్నాము.

అగ్రరాజ్యాలనేవి, ముఖ్యంగా అమెరికా, నిజంగా భారత ఉపఖండంలో శాంతిని అభిలషిస్తే, సులభంగా యుద్ధాన్ని నివారించవచ్చు. లాంచనప్రాయమైన శాంతి వచనాలతో కాకుండ, పాకిస్థాన్‌ను గట్టిగా హెచ్చరించి, యుద్ధప్రయత్నాలను మాన్పించవలసివుంది. ఈ ఉద్రేకతకు మూలకారణమేదో, ఆ బంగ్లాదేశ్ సమస్యను ప్రజాస్వామ్యయుతంగా పరిష్కరించుటకు పాకిస్థాన్‌కు మెడలు వంచవలసివుంది. అమెరికావంటి దేశాలకు చిత్తశుద్ధివుంటే ఇది అసాధ్యమేమీ కాదని మా అభిప్రాయం.

జనవాణి

కొండయ్య మార్పు— సమర్థన

జి. సి. కొండయ్య కొత్త కాంగ్రెస్‌లో చేరడంపై 'జమీన్‌రైతు' చేసిన వ్యాఖ్య, జనవాణి శీర్షికలో ప్రకటితమైన అభిప్రాయాలు గమనించాను. ఈ దేశంలో ప్రజాస్వామ్యం స్వచ్ఛంగా అమలు జరుపబడి, దానియందు రాజకీయ వాదులకు, ప్రజలకు పరిపూర్ణ విశ్వాసం వుండివుంటే – మీరు చేసిన విమర్శ సమంజసమై వుండేది. కాని మనది కేవలం Fabricated Democracy. ఈ ప్రజాస్వామ్యం పాలకుల కోరికలకు, అనుకూలాలకు అనుగుణంగా అనుక్షణం రంగులు మారుస్తూంది. పదవుల కోసం రోజుకు రెండు పార్టీలు మార్చే ప్రబుద్ధులకు ఈ ప్రజాస్వామ్యం శ్రీరామరక్ష! ఈ దృష్టితో ఆలోచిస్తే కొండయ్య గారి వైఖరిలో అనుచితమేమీ కన్పించదు; పైగా యింతకాలం యెదురు నిల్చినందుకు ఆయన్ను అభినందించవలసి వుంటుంది.

కాంగ్రెసు చీలిక తదనంతరం, పాత కాంగ్రెసులో వుండిన కొండయ్యను తమ వైపుకు తెచ్చుకోడానికి అప్పటి ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి చేసిన ప్రయత్నాలు మన మెరుగుదుము. కాంగ్రెసు ఐక్యంగా వున్నప్పుడుకూడా కొండయ్య, బ్రహ్మానందరెడ్డికి అత్యంత సన్నిహితంగా వుండినా పదవుల కోసం పరుగులెత్తిన సంఘటన లేదు. సంజీవయ్య కొత్తకాంగ్రెసు అధ్యక్షుడైన తర్వాత పార్టీ మారమని కొండయ్య మీద వచ్చిన ఒత్తిడి, జరిగిన ప్రయత్నాలు అందరికీ తెలుసు. నెల్లూరు జిల్లా రాజకీయ నాయకులతో పోల్చి కొన్నప్పుడు కొండయ్య కున్న సిద్ధాంత పరిజ్ఞానంగాని, దేశస్థాయిలో వివిధ రాజకీయ నాయకులతో వున్న పరిచయాలుకాని మరెవరికీ లేవు. అటువంటి వ్యక్తి, అధికార పక్షానికి వ్యతిరేకంగా వుండటానికి భయపడ్డాడని అనుకోవడం పొరబాటు.

ఇప్పటి రాజకీయ వాతావరణాన్ని బట్టి చూస్తే, దాదాపు పాతకాంగ్రెసు వాదులందరూ కొత్తకాంగ్రెసులో చేరడానికి సిద్ధంగా వున్నారనిపిస్తుంది. ఇక కొండయ్య ఒక్కడే ఈ ప్రవాహమ్మద్రాన్ని ఎదిరించి నిలువగలడా? పార్టీ పునాదులే కదలిపోగా, నామమాత్రపు బలం కూడా లేకుండా కొండయ్య ఒక్కడే నిలబడి సాధించగలిగేది ఏముంటుంది? ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ పక్షంతో వుంటేనేగాని పనులు జరగకపోవడం మనం ప్రత్యక్షంగా చూస్తున్నాము. ఇంతకాలం కొండయ్యను అనుసరిస్తున్నవారు, సమర్థిస్తున్న ప్రజలు, ఆయన కేవలం ప్రతిపక్షంలో నిలబడి, పొరహక్కులనుగూర్చి వుపన్యసిస్తేనంతే తృప్తి చెందుతారా? తన రాజకీయ జీవితాన్ని బలపరచే ప్రబల సంస్థ నుంకూడా ఆయన చూడాలికదా! ఈ దృష్ట్యా సమర్థుడైన ప్రతిపక్ష సభ్యునికన్నా, అసమర్థుడైన అధికార పక్ష సభ్యుడు మేలన్న అభిప్రాయం పాతుకపోవడం మనం విస్మరించలేము.

కాంగ్రెసు ఒకటిగా వున్నరోజుల్లోకూడా కొండయ్య తన వ్యక్తిగత భావాలను నిర్భయంగా వెలిబుచ్చాడు. ఇప్పుడుకూడ అదే లాగు కృషిచేస్తాడనే నమ్మకంతో, కొత్త కాంగ్రెసులోని వివాదాల ఆడంబరం తగ్గి, ఆలోచనకు, ఆచరణకు మధ్యవ్యత్యాసం తగ్గించేందుకు ప్రయత్నిస్తాడని ఆశిస్తూ ఆయన కొత్తకాంగ్రెసు ప్రవేశాన్ని హర్షిస్తున్నాను.

మద్రాసు —యం. కృష్ణ

▲

జి. ప. దాడి

ఈ సంవత్సరం జిల్లాలోని 14 సమితులకు పంచమని ప్రభుత్వం నెల్లూరు జి. ప. కు యిచ్చిన 123 సెకండరీ వుపాధ్యాయుల పోస్టుల్లో, ఛైర్మన్‌గారు కోట సమితికి ఒక్క పోస్టు మాత్రమే కేటాయించారు. ఈ పంపకం చేసేముందు ఛైర్మన్ కనీసం స్థాయీసంఘ సమావేశాల్లోకూడా చర్చించలేదు. ఏయే సమితులకు పోస్టులవసరమనే వివరం డి. ఇ. ఓ. తో కూడా సంప్రదించలేదు. కోట సమితికి కేటాయించిన ఒక్క పోస్టులో పూస్తు అయివుండిన ప్యానల్ అభ్యర్థిని వేసికొంటే, అందుకు ఛైర్మన్ అంగీకరించక, ఒక తెలంగాణా టీచర్ను వేసికోమని కోరారు. ఆ తెలంగాణా టీచరుకు ప్రిఫరెన్సు యిచ్చి, ప్యానల్ అభ్యర్థిని తొలగించమని ప్రభుత్వం నుండి ఆదేశం తెప్పించారు. తమకు అనుకూలంగా వున్న సమితుల్లో పనిచేస్తున్న వందలాది నాన్‌ప్యానల్ అభ్యర్థుల విషయం పక్కపెట్టి, కోట సమితిలోని ప్యానల్ అభ్యర్థిని తొలగించడం యేమి న్యాయం?

నాన్‌ప్యానల్ టీచర్లు యేయే సమితుల్లో యెందరెందరు పనిచేస్తున్నారో అరా తీయమని జి. ప. కార్యదర్శిని జిల్లాకలెక్టరు కోరారు. ఈలెక్కపక్కలు తేల్చేలోగా ఇంకో సంవత్సరమైనా కాలయాపన చేస్తారు. ఈలోగాప్యానల్‌వారు వూస్తుకావడం, నాన్‌ప్యానల్‌వారు వుద్యోగాల్లో కొనసాగడం జరుగుతుంది. అట్లా జరగకుండా వుండాలంటే, జిల్లాకలెక్టరు నాన్‌ప్యానల్‌వారి వివరాలను నేరుగా బి. డి. ఓ. ల నుండి తెప్పించుకోవాలి.

అసలు ఎలిమెంటరీ సెక్షన్లకు యిచ్చిన పోస్టులను జి.ప.ద్వారా పంపకం జరపడం యెందుకో అర్థంకాదు. మునుపు డి. ఇ. ఓ. గారే సమితులకు పోస్టులను పంచేవారు. చట్టప్రకారం ఎలిమెంటరీస్కూళ్ళ వ్యవహారం పూర్తిగా సమితులదేగాని, జి. ప. కు యేలాంటి సంబంధమూలేదు. చట్టప్రకారం యేనాడూ యెలిమెంటరీ సెక్షన్లలో జి. ప. ప్రమేయం వుండకూడదు.

కోట —యన్. శ్రీనివాసులురెడ్డి

▼

కలెక్టర్లకు అర్థం కావడంలేదా?

ఇటీవల ఏ పత్రికలో చూచినా హరిజనులకు, గిరిజనులకు గృహవసతి కల్పించే వార్తలు పుష్కలంగా రావడం, ఆశతో వేలాది హరిజనులు తలవొకటి 11రూ॥ లు చొప్పున సెంట్రల్ కోఆపరేటివ్‌బ్యాంకుల్లో చెల్లించి, జిల్లాకలెక్టర్లకు అర్జీలు పెట్టుకోవడం జరుగుతూంది. వెంటనే డబ్బుకట్టించుకోవద్దని బ్యాంకులకు, మెంబర్లను చేర్చుకోవద్దని సొసైటీలకు జిల్లాకలెక్టర్లు తాకీదులిచ్చినట్లు తెలియవచ్చినది. అసలు యీ స్కీము జిల్లాకలెక్టర్లకు అర్థం కావడం లేదని, త్వరలో తెలిసికొని చర్య తీసుకొంటామని కొందరు ఏ. అర్. ఓ. లు తెలియచేశారు. ఇట్లా ఆశచూపి, అమాయిక ప్రజానీకాన్ని నిరాశాంధకారంలో ముంచడంకంటే, కలెక్టర్లను వెంటనే సమావేశపరచి, ఈ స్కీమును గురించి వారికి క్షుణ్ణంగా తెలియచేసి, తర్వాత అమలులోకి తేవడం అవసరం.

సత్యవేడు —కలారి మునుస్వామి.
యం. యల్. వి.

▼

జీతాల్లేవు— వింజమూరు గోడు

వింజమూరు సమితి సిబ్బందికి సెప్టెంబరు, అక్టోబరు నెలల జీతాలు ఇంతవరకూ యివ్వలేదు. ఉపాధ్యాయులు నానా యిబ్బందులకు గురవుతున్నా, యిప్పటివరకూ ఒక్క

—తరువ 12 వ పేజీలో

జంతర్‌మంతర్ దౌర్జన్య సంఘటన

ప్రధానమంత్రి ప్రాయశ్చిత్తంచేసుకోవాలి!

ఇందిరాకాంగ్రెస్ ఉపగ్రహంగావుంటే కమ్యూనిస్టుపార్టీకి భవిష్యత్తులేదు!

రౌడీలను వినియోగించి ఎన్నికలలో గెల్వడం ఎరుగుదుము. సేన్‌గుప్త, సుభాష్ బోస్ అనుచరులు ఉద్రేకాలతో ప్రవర్తించడం ఎరుగుదుము. సూరత్ కాంగ్రెస్‌లో అతివాదుల వైపునుంచి జరిగిన ఒక ఘటన ఘోరమైనది.

కాని జంతర్ - మంతర్‌లో జట్టుగా కాంగ్రెస్‌వారు ఎక్కడా వెలితిపడలేదు. ఇదివరకు నిజలింగప్ప వగైరాలపై, ఇప్పుడు సాదిక్ అలీ వగైరాలపై, పోలీ

వారం వార్తం

సులు చూస్తూవుండగా కొందరు దుండగులు దౌర్జన్యం చేశారు.

ప్రధానమంత్రి దీనికై ప్రాయశ్చిత్తం చేసుకోకపోతే ఆమెకుండిక ఆదరం వుండదు.

అఖరుకు మార్క్సిస్టు నంబూద్రిపాద్ చేత ఎగతాళి చేయించుకునే గతిపట్టింది ఇందిరా కాంగ్రెస్ పార్టీకి!

పశ్చిమ బంగాళంలో ఇండికేట్ కార్యకర్తలను కొందరిని ఎడమపార్టీవారు హింసించినందుకు, ఆ పార్టీమూక ఏ విధంగా పగతీర్చుకుని ఎందరు నిరపరాధులకు హింస కలిగించిందో తెలిసిన విషయమే. కేంద్ర (బెంగాల్) మంత్రి సిద్ధార్థశంకరుని సమక్షంలో జరిగిందే పై ఘటన! ఇదే మన్యాయమంటే, ఇండికేట్ అనుచరులు తమ క్రోధాన్ని ఆపుకోలేక ఆ విధంగా చేశారని మంత్రివర్యులు సమాధానమిచ్చారు. అధికారంలో వుండే పక్షం నిరంకుశంగా ప్రవర్తిస్తే ఇది నెగ్గకపోతుంది! అదే ఆదర్శప్రాయమైన నడవడి!

జంతర్-మంతర్ రక్షస పార్లమెంటు ఎక్కింది. ఐతే ప్రతిపక్షాన్ని కలిసి ఆ రక్షసను చర్చింపవలసిందని కోరితే, అందులో రైటిస్టు కమ్యూనిస్టుపార్టీ చేరలేదు. తమ కొచిన్ మహాసభలో దేశంలోని ప్రజాతంత్ర శక్తులను ఏకంజేసి ప్రజాస్వామ్యాయ ప్రభుత్వ నిర్మాణానికి పాటుబడెదమని వీరేగదా పల్కింది? అది హంబక్కా- అంతేనా?

పట్టపగలు కండ్లయెదుట జరిగిన ఘోరాన్ని వకీలన చేయించవలసిందని అడగలేనివారు, ప్రజావుద్యమాన్ని నిర్మిస్తారా? అధికారంలో వున్నవారి ఛత్రఛాయలో వర్థిల్లదలచినవారు స్థిరంగా ఉద్యమాన్ని నడపలేరు. ఒకనాటికి తామూ తమరికి ఆశ్రయమిచ్చినవారూ, పరిస్థితులు విషమిస్తే, తుడుచుకపోగలరు. ఇందిరా కాంగ్రెస్ పార్టీకి ఉపగ్రహంగా బ్రతకదలచుకున్నవారికి పెద్ద భవిష్యత్తున్నదని తోచదు.

ఇందిరాగాంధికంటె ముందుకువెళ్ళి బలమైన ఆర్గనైజేషన్‌ద్వారా దేశాన్ని జయించి, దాని ఆదేశానుసారం ప్రభుత్వాన్ని నడపగల రాడికల్ (అతివాద) శక్తులదే ముమ్మాటికి పైచేయి!

* * *

ధరవరలుకూడా రౌడీలైనవి. ఎంతకూ అదుపులోకిరావు. ఎప్పటికప్పుడు చౌకడిపోలు తింపిగింజలకోసం కావలెనని మొత్తుకోవలసిన అవసరం కలగుతున్నది. ఉత్పత్తి పెంపకం, పంపిణీలో న్యాయం, బినామీ తరుగుదల, వ్యయంకోసం ద్రవ్యసృష్టి హద్దుమీరకుండా వుండడం- ఇవన్నీ సంభవమైతే ధరలు దారిలోకి రాగలవు. మన పరిపాలకులకు మొట్టమొదట కావలసింది పవర్. దానికోసం ఇవన్నీ చేయవలసివస్తే చేస్తారు.

కాని నెంబర్‌వన్ ఒక అంశమైవుండగా ఈ కార్యక్రమం నెంబర్‌టు అవుతుంది. ఆ విధంగానే కథనడుస్తున్నది.

బాంగ్లాదేశ్ విముక్తితో దానిని ఆదుకోవలసిన డ్యూటీకూడా మనమీదపడుతుంది. సరియైనమార్గంలో మనం దేశాన్ని దిద్దుకుంటే బాంగ్లాదేశ్‌వలన మనకు భారంతో పాటు పెద్ద ప్రయోజనం కూడా వస్తుంది.

ఇప్పటి పాలకవర్గం- వర్గం అనడం తప్పేమో? పాలించే ప్రభారాజ్య 'నియంత' అందామా?- ఇప్పటికంటె రాడికల్‌గా పురోగమనోన్ముఖమైనదిస్తేగాని మన సమస్యలు పరిష్కారంగావు. దేశంలోని పురోగామి శక్తులన్నిటినీ కల్పుకుంటేగాని ఇప్పటి ప్రభుత్వం నెగ్గలేదు.

పాలించేపార్టీలో సంపన్నులదే రాజ్యం ఇప్పటికీ. సామాన్యులకోసం చేసే శాసనాలను అంగీకరించి వీరు ఎన్నాళ్లు అమలు జరుపుతారు? ఎప్పుడు అడ్డం తిరుగుతారో తెలియదు. వారిని వదిలించుకోవడం ఎంత కష్టమో రాష్ట్ర అడ్‌హాక్ కమిటీల నిర్మాణంలో తెలుస్తున్నది.

ఒకమార్గం వున్నది. అది ప్రథమ సోపానం మాత్రమే. సోషలిస్టు పార్టీ నాయకుడు ప్రవేశపెట్టిన రాజ్యాంగపు సవరణ ముసాయిదానే పాలించే పార్టీ స్వీకరించి శాసనంచేసింది. అట్లే, ఇందిరా కాంగ్రెస్‌పార్టీ ఆర్గనైజేషన్ సోషలిస్టుపార్టీ వారికివ్వండి పవర్‌లో ఇందిరాగాంధీ కోరినవారినే వుంచండి. సోషలిస్టు ఫోరం సోషలిస్టుపార్టీ కలిసి ఒక ప్రత్యేకవేదికగా వుండి ఆర్గనైజేషన్ సంగతి చూస్తుంది. ప్రభుత్వం ప్రధానమంత్రి చూస్తుంది.

ఇదంతా ఒక పిచ్చి ప్లాన్ ప్రేలుడువలె పాఠకులకు అనిపించవచ్చును. కాని సోషలిజం కోసం పోరాడే కాంగ్రెస్ పార్టీలో ఒక సోషలిస్టుఫోరం వుండవలసిన కారణమేమిటో యోచించండి- దేశరక్షణకై పౌరుల శక్తిని సమీకరించేపని నందా



ఎంత వెల్తిపడ్డావమ్మా!

మహాశయునికి అప్పగించారు. ఆ పని ఇంకొకరికి పురమాయించండి. ప్రతిభ లాడుకుంటే జయప్రకాశ్ ఒప్పుకుంటారేమో చూడండి. ఇది పవర్‌గాక సేవ గనక అంగీకరిస్తారేమో? ఈ పంక్తులు వ్రాయగానే వచ్చిన జయప్రకాశ్ అనారోగ్యపు వార్త దుఃఖకరంగా వున్నది. ఈపాటికి ఆయన యథాప్రకారం ఆరోగ్యవంతులై వుండవచ్చును.

—కొరవ 8 వ పేజీలో

చైనా వాచాలత్వం!

ప్రపంచ సంస్థలోకి ప్రవేశించగానే చైనా ప్రతినిధి దండికొట్టాడు. అమెరికా అమితంగా నొచ్చుకున్నది. కాని ఒక విధంగా సంతృప్తి జెందింది: "ఈ వాచాలత్వం మనకు నూతనమా? కాని కాస్త నిల్పు, నిదానము, నిగ్రహము వస్తుందనుకుంటాముగదా, అది రాలేదు. సరేకానియండి. దాని చర్యలనుబట్టి మన వైఖరిని స్థిరపరచుకుందాం, మాటలకేమొచ్చె

లోకవృత్తం

లేంది!" ఇంతకూ ప్రెసిడెంట్ నిగ్సన్ చైనా వెళతాడా వెళ్ళడా? అబ్బే! ఎందుకు వెళ్ళడు? తప్పక వెళ్లివస్తాడట. పర్యటన తయారీలన్నీ సాఫీగా నడుస్తున్నవట.

ఇంతకూ మావో చైనా ప్రతినిధి ఏమన్నాడు? అనవలసినవన్నీ అన్నాడు. మొదట: "పెద్ద రాజ్యాలకు ఇతరులపై దూకుడు, పెత్తనం, దోక్యం, ఇతరులను బాధించడం నిత్యచర్య. చైనా ఆ విధంగా చేయదు." అమెరికా, రష్యాలకు రెంటికీ ఈ దెబ్బ తాకింది. కాని దూకుడు విషయంలో ఇండియాపై, టిబెట్‌పైన తన దేశప్రవర్తనను చైనా ప్రతినిధి మరచిపోయివుంటాడు!

ఏమ్మట: "విప్లవం చరిత్రలో తిరుగులేని పాత్రను వహిస్తుంది. అది తథ్యం." అంటే చైనా తన విప్లవ మూలాధారాన్ని విస్మరించలేదనీ, ఇతర దోపిడి కొంపల్లో తిరుగుబాట్లువస్తే తనఅండ వాటికి వుంటుందని తిరుగుబాటుదార్లకు అభయం, పెత్తందార్లకు పెద్ద నోటీసు! ఇక్కడకూడా, పాకిస్తాన్‌లో రేగిన అపూర్వమైన ప్రజాపెల్లవను పొగిడి దానికన్ని విధాలాసాయం చేయడం మావో చైనా శ్రద్ధంగా మరచిపోయింది. ఇందుకు మన మార్క్సిస్టులచే ముక్కా చీవాట్లు తిన్నది! ఈ తరుణంలో బాంగ్లాదేశ్ వీరులకు జోహారులర్పిస్తూ ప్రసంగాన్ని చైనా ప్రతినిధి ప్రారంభించివుంటే, బ్రహ్మాండంగా వుండేది.


ఆ పిమ్మట: "దూకుడును ఎదుర్కొనే ప్రజలకు మిలిటరీ సాయం వుచితంగా అందిస్తాము. మందు గుండు వర్తకులము మే మెన్నటికీ కాము. సాయముగ పేరుపెట్టి సాయమందుకునే దేశాలను దోచుకునే పద్ధతి మాకు గిట్టదు. మేము గట్టిగా అటువంటి విధానాన్ని విరోధిస్తాము. అమెరికన్ పాలసీ గర్హించదగినది. తాయ్‌వాన్ సీమకు విమోచనం కలిగిస్తాము. తాయ్‌వాన్, దక్షిణకొరియాలనుంచి అమెరికా సేనలను మరలించవలెను. కొరియా ఏకం కావలెను. పాలస్తీనా, అరబ్బి ప్రజలకు, మధ్యప్రాచ్య ప్రజలకు మాఅండ వుంటుంది. అరబ్బుల నడగకుండా పరిష్కారాలుచేసే అధికారం ఎవరికీ లేదు." బాంగ్లాదేశ్ కంటె, మనకంటె ఎక్కువగా దూకుడుకు గురియైనవారెవరు? ఈ విషయంలో తనకేమీ తెలియనట్లుండడం చైనాకు శోభించలేదు.

—కొరవ 8 వ పేజీలో



మాతృమూర్తి మాగాణికి మహత్తర పోషకాలు





పచ్చ పచ్చని పైరులతో నిండిన పొలాలనుంచి అచ్చివచ్చే నిండైన మెండైన వరిపంటలు, అంతా మీదే! ఎందువల్ల? సుఫల మరియు యూరియా మీరు వాడతారుగనక! మాతృమూర్తి మాగాణిని మరింత ఫలవంతం చేసే మహాద్భుతమైన ఎరువుల సాధన ద్వయమిది.

వరిపంట నత్రజని, భాస్వరం, పొటాష్‌లను చాలావరకు వినియోగించుకుంటుంది. కనీసం అంతమేరకు నేలను తిరిగి సారవంతం చేయాలి. 'సుఫల'-'యూరియా' ద్వయం తగినంతగా నేలను సారవంతం చేస్తుంది. మీ వరిపొలాలు మరింత నిండుగా ఫలిస్తాయి. పంటపు రెట్టింపు దిగుబడి ప్రతిఒక్కరికీ అధికాహారం, మీకు అధికలాభం, మీ కుటుంబ సభ్యులందరికీ సంతోషాతిశయంతో చిరునవ్వుల చిందులాట.



సుఫల

ది ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లి. [ట్రాంబే యూనిట్]
(కేంద్రప్రభుత్వ యాజమాన్య సంస్థ) 5-10-173, ఫతేమైదాన్‌రోడ్, హైదరాబాద్-ఎ. పి.

Kiron


నెల్లూరు వ్యవసాయశాఖ చర్యలు తీసుకోవాలి!

రసాయనిక ఎరువుల కొరత- ధరల పెరుగుదల

మళ్లీ రసాయనిక ఎరువుల ధరలు పెరిగిపోయ్యాయి; కొరతకూడా ఏర్పడింది: ఇటీవల మూడు నాలుగు సంవత్సరాల నుండి హాయిగా వుండింది. ఏ ఎరువు ఎంత కావలసివుండినా దొరికేది. కంట్రోలు ధర కంటే ఒక రూపాయ తక్కువకే వచ్చేది. కాని ఈ సంవత్సరం పరిస్థితి మళ్లీ మామూలుకే వచ్చింది.

యూరియా, నత్రేటు ధర పెరిగి పోయింది. యూరియా 50 కె. జి. ల బస్తా 47 రూపాయలు కాబోలు నిర్ణీత ధర అయితే 54-55 రూపాయల వరకు అమ్మ బడుతున్నది; 60 రూపాయలకు కూడా పోవచ్చునంటున్నారు. నత్రేటు అంతే. 100 కె. జి. ల బస్తాకు పది రూపాయలకు పైగా వున్నది ధర. వీటిధర ఇప్పుడు పెరిగితే, 'సోనా'ధర ఆరునెలలముందే పెరిగి వచ్చింది! బిల్లులేమో కంట్రోలు ధరలకే ఇస్తారు; ఎక్కువ రేటు తీసుకుంటారు. ఒక బస్తాకు ఐదుమొదలు పదిపదిహేను రూపాయల వరకు ఎక్కువ ధర పెట్టి కొనవలసి వస్తే, రైతుకు అది ఎంత భారమో ఆలోచించండి.

ఈ కొరత, ఈ అధికధరలకు కారణాలేమిటని విచారిస్తే; వుత్పత్తి తక్కువగా, సప్లయిలేదని, ఎక్కడో ఇతరచోట్ల ఎక్కువ ధరకు కొనితెచ్చి ఇక్కడమ్ముతున్నారని చెప్తున్నారు. ఉత్పత్తి తక్కువయితే ఇంకో చోటనూతం ఎక్కువ ధరకైనా ఎక్కడ నుండి వస్తుంది? వుత్పత్తి కొరతవుంటే వుండవచ్చుకాని, పంపకంలోని లోటు




పాట్లవల్లనే నెల్లూరులో కొరత ఏర్పడిందని, ధరలు పెరిగాయని అనుకోవలసి వస్తున్నది. దీన్ని విచారించవలసిన వారెవరు? విచారించేవారెవరు?

ఇటీవల రైతులు రసాయనికపు ఎరువులను ఎక్కువగా వాడడానికి అలవాటు పడ్డారు. రసాయనికపు ఎరువుల వేస్తే పొలం చెడిపోతుందనే పాతనమ్మకాల్లో వుండినవారుకూడా వాడుతున్నారు. పైర్లు కూడా వీటికి బాగ అలవాటు పడ్డాయి. రసాయనిక ఎరువువేస్తేనే పండుతున్నాయి; ఎంత ఎక్కువగావేస్తే అంతబాగ పండుతున్నాయి. వెయ్యాలిపైర్లు వెయ్యనక్కే వుంటున్నాయి అందువల్ల వసతివున్నా లేకపోయినా విధిగ వేయవలసివస్తున్నది. పూర్వం కరుకుకు వచ్చినపుడు నత్రేటు వేసేవాళ్ళు ఒకబస్తాతెచ్చి ఐదారు ఎకరాలకుకూడా వేసేవారు. 50 కె. జి. ల యూరియా బస్తా మూడు ఎకరాలకు వేసేవారు. తర్వాత దుక్కిలో సూపర్‌ఫాస్ఫేటు వేయుడానికి మొదలుపెట్టారు. ఇప్పుడు దక్కిలో ఒకసారి, నాటిన ఇరవై, నెల రోజుల మధ్య ఒకసారి, కరుకుసమయంలో ఒకసారి- మూడుసార్లు వేస్తున్నారు పోటా పోటీలుగా వేస్తున్నారు. వెయ్యకుంటే పండదనే భయం ఏర్పడిపోయింది. మూడుసార్లు రసాయనికపు ఎరువు వేయడమంటే- ఎకరాకు కనీసం నూరు, నూటపాతిక రూపాయల ఖర్చన్నమాట.

ఒక్క రసాయనికపు ఎరువులేకాక, సస్యరక్షణకుకూడా విరివిగా మందులు కొట్టవలసి వస్తున్నది. నారు దశనుండి అయితే కనీసం మూడు సార్లయినా కొట్ట

—కొరత 10 వ పేజీలో

దిట్టమైన కట్టడాలు: గ్రామ ప్రాంతం-1



ఏందమ్మా, ఇందిరమ్మా!

సోమారెడ్డి సుందరరామరెడ్డి

ఏందమ్మా! ఇందిరమ్మా!
ఈనాడు కంటికగపించే దృశ్యాలు
ఇంద్రజాల మహేంద్రజాలంగా వున్నవి
ఏందమ్మా! ఇందిరమ్మా!

అందమైన అవుదూడను వట్టకొచ్చి
అందరిచేత కనవు వేయించుకొని
కడుపార మేపించుకొనిపోయావు.
ఒంటాగావస్తే ఆవు
పాలు దండిగా పిండుకుంటని ఆశతో
చస్తున్న పేదవాడు,
దావటోతున్న సామాన్యుడు
ముళ్ళకంచెలు దాటివచ్చి
ముందుగా తోసుకవచ్చి
అవుదూడగుర్తుకే మా ఓటు
అని అరచి, అపెట్టెలో ఓటేశాడు.
'అలిండియా' ప్రధానమంత్రివయ్యావు నీవు
హస్తినాపురంలో తిష్టవేసి కూర్చున్నావు.

ఇక్కడ నిరుపేదల బాధల గాథలు
ఏమని చెప్పగలంటావు.
పేదా, బిక్కి, బీదాసాదా,
మధ్యతరగతి కుటుంబస్తులు
ఆకాశాన్నంటుతున్న వస్తువులధర
లందుకోలేక, అరిటాకు ప్లేటో
కూటికోసరం, నూటకపై పైసాలిచ్చి
మార్కెట్‌లో రేషనియ్యాలని కొనలేక
వస్తులతో పరండలేక
ప్రాణాలను పోగొట్టుకోలేక
అపరిష్కృతసమస్యావిషయము
ఆలోచిస్తు చస్తున్నారు.

ఏ వకీలు గుమ్మములో గాంచిన
ఏ రిజిస్ట్రారాఫీసులో చూచిన
భూస్వాములు గుంపులుగుంపులుగ
బురదన కారుల్లో తుర్రున వచ్చి
ఏవేవో బ్రాయంచిచేస్తున్నారు.
ఏవేవో రిజిష్టర్లు చేస్తున్నారు.
పదే ళ్లనాడు ప్రింటయిన
పాతస్టాంపు లెక్కడనుండో
సరుగెత్తుకొచ్చి రిజిస్ట్రాఫీసలో
దాక్యుమెంట్లుకొరకలతో
తాండవనృత్యం చేస్తున్నాయి.

రెక్కలువచ్చినతర్వాతనే
పక్కకునెట్టివేస్తుంది తల్లికోడి
పారదోలిపిల్లలను.
పాలుగుడుచు పసిపిల్లలనే
పారదోల్తున్నారు భూస్వాములు
"పాలీకత్తు"లు సృష్టించుకొనుటకు.

మరణానికి సిద్ధమయ్యి
మంచంలో పడియున్న భూస్వామి
భర్తయే దైవమని భావించే అర్ధాంగుల్లాలు
పండువంటి సంసారంనుండి
విడిపోయి విడాకులిచ్చుకుంటున్నారు.
విడిపోవడం నిజమోఅబద్ధమోకాని
నిలబడి న్యాయస్థానాల్లో
ఒకరిమీదొకరు పనిందలువేసుకుంటు
వకీళ్ళద్వారా ఇల్లగద్ది
వాదించి విడాకులుచేసుకుంటున్నారనే
వార్తలందుతున్నాయి అక్కడక్కడనుండి.
ఆస్తులు నిలబెట్టుకోడానికెంత
అసత్యంగావర్తిస్తున్నారు!
ఆస్తిఅనేది పుట్టుకతో తెచ్చుకొనేదికాదు
చచ్చేటప్పుడెత్తుకొనిపోయేదికాదు.

చేయదలచిన దేదైనమంచే
చేసిచూపుము ప్రజలకుముందు
అలస్యంచేసినచో అమృతమేవిషమౌతుంది
ఉంటేయింటుందిపదవి ఊడిపోతేపోతుంది
మీనాన్నగారుగూడ పోషలిజాన్నిగూర్చి
మిన్నువిద్దలయ్యేటట్లకరచారు
చిట్టచివర కేమిచేయలేకపోయారు
గుట్టుగ నోరుమూసుకొని కూర్చున్నారు.
అంతేనేమో నీవుచేయబోయేదిగూడ
అని అనుకుంటున్నారమ్మా! ప్రజలు.

నీవు నిజముగ పోషలిజం తెస్తావో
నిన్ను నమ్ముకున్న ప్రజలనెత్తిన
పిడకలకచ్చె పేర్చులు పేర్చులుగా
పేర్చుతావో తెలియడంలేదు!!

గుడ్లు: వాటివిలువ

మన శరీరపోషణకు, ఆరోగ్యపరిరక్షణకు కావలసిన ప్రొటీనులు గ్రుడ్లలో సరియైన పాళ్ళలో వున్నాయి పిల్లలు ఆరోగ్యముగా పెరుగుటకు, గర్భిణీస్త్రీలు, పిల్లలకు పాలిచ్చేతల్లులు ఆరోగ్యముగా వుండుటకు ప్రశస్తమైన ప్రొటీనులు కావాలి ఈ విధముగా ప్రతిరోజూ కావలసిన ప్రొటీనులలో 10నుండి 15శాతము ప్రొటీనులు 2కొడిగ్రుడ్లనుండి లభించగలవు.

ఒక్క 'సి' విటమిన్ మినహాగా శరీరమునకు కావలసిన ముఖ్యమైన విటమిన్లు, ముఖ్యముగా ఎ, బి, మరియు డి విటమిన్లు కోడిగ్రుడ్లలో వున్నాయి.

కోడిగ్రుడ్లలో వున్నంత 'ఎ' విటమిన్ జంతు సంబంధమైన ఆహార పదార్థములు వేటిలోనూలేదు. శరీరమునకు 'డి' విటమిన్‌ను సరఫరా చేయుటలో కాడ్‌లివర్ ఆయిల్, నదిచర చేపనూనెల తరువాత కోడిగ్రుడ్లు రెండవస్థానమును ఆక్రమించుచున్నాయి. ఎదిగే పిల్లలకు 'డి' విటమిన్ సరఫరా చేయుటలో గ్రుడ్లు ప్రముఖమైన పాత్ర వహించుతాయి.

ఇనుప లవణములను, భాస్వరమును సరఫరా చేయుటలోకూడా కోడిగ్రుడ్లు ప్రముఖమైనపాత్ర వహించుతాయి. ఇంతేకాక, కాల్షియం, సోడియం, క్లోరిన్, పొటాషియం, గంధకము, మెగ్నీషియం, మాంగనీసు, తుత్తునాగము, రాగి, అయొడిన్ వంటి ముఖ్యమైన మూల పదార్థములనుకూడా కోడిగ్రుడ్లు సరఫరా చేస్తాయి. బలమైన దంతములకు, ఎర్రని రక్తకణములు, శరీర వ్యాప్తము వృద్ధిచెందుటకు ఇవి చాలా ముఖ్యమైనవి. శరీరమునకు రోగనిరోధకశక్తి పెంపొందుటకు ఇనుపలవణములు ముఖ్యమైనవి. పాలద్వారా లభించే ఇనుపలవణముల కంటే కోడిగ్రుడ్లు ద్వారా లభించే ఇనుపలవణములు ఎక్కువ.

పాలలో వలెనే కోడిగ్రుడ్లులోని కొవ్వుపదార్థముకూడా సులభముగాజీర్ణమౌతుంది. ఆహారముగా ఉపయోగించుటకు గ్రుడ్లను

ఐ. సి. ఎ. ఆర్.

ఎన్నుకొనునప్పుడు పై పెంకు దళమైనదిగా వుండాలి. ఒక్కొక్క గ్రుడ్డు సుమారు 2 ఔన్సుల బరువు వుండాలి. ఈ గ్రుడ్లను కిరసనాయిలు, ఉల్లిపాయలు మొదలైన ఘాటైన వాసనవేసే పదార్థముల నుండి దూరముగా వుంచాలి.

పచ్చిగుడ్లను ఆహారముగా తీసుకొనుట కంటె సగం వుడికిన గ్రుడ్లను తీసుకొనుట మంచిది. ప్రస్తుతం వుత్పత్తి అవుతున్న గ్రుడ్లలో ఎక్కువ భాగము 'శాకాహారపు' గ్రుడ్లే కనుక వీటిని నిస్సంకోచముగా అందరూ తినుకొనవచ్చును. ఈ 'శాకాహారపు' గ్రుడ్ల నాణ్యత, స్వచ్ఛత, రుచి తక్కిన గ్రుడ్లకంటె ఎక్కువ కాలము వుంటుంది. అందుచేత ఈ 'శాకాహారపు' గ్రుడ్లను వ్యక్తిగతరంగములోను ప్రైవేటు రంగములోను విరివిగా ఉత్పత్తి చేయాలి.

ఇరవైఏళ్లయినా కనీస పౌరసౌకర్యాలు లేవు!

మేముఎవ్వరికీ ఓటుచేయం

సిద్దీపురం కాలనీవాసుల 'నోటీసు'!

ఎవ్వరు ఎక్కడ బెదరించాల్నో అక్కడ బెదిరిస్తే పనిఅవుతుంది. అది నిత్య జీవితంలో నేకాదు, సంఘ జీవితంలో కూడా సత్యమే. రాజకీయనాయకులు సర్వసాధారణంగా ఇటువంటి బెదిరింపులకు, బెట్టులకు గురిఅవుతుంటారు. వచ్చినప్పుడు సరిగా పలుకరించకపోయినా, మర్యాద చేయకపోయినా, అడిగినపని చేసిపెట్టకపోయినా అప్పుడేమీ యిబ్బందివుండదు. ఓట్ల బిజినెస్ పోయినప్పుడు దాని ఫలితాన్ని అనుభవించవలసి వుంటుంది. బెప్పాదుపులు, వ్యతిరేకతలు ఎదురౌతవి. అందువల్లే పాపం రాజకీయ వాదులు రాయికనపడ్డా దణ్ణం పెట్టాలి; ఇష్టంలేకపోయినా మర్యాద చేయాలి; అన్యాయపుపనిఐనా చచ్చినట్లు చేసిపెట్టాలి; కనీసంఅబద్ధాలైనా చెప్పాలి. అందువల్లే మనప్రజాస్వామ్యము, పరిపాలన భ్రష్టమవుతున్నది.

అప్పుడప్పుడు ఎన్నికల ముందు గ్రామాలనుండి, వర్గాలనుండి, ప్రాంతాల నుండి కొన్ని బెదిరింపులు వస్తూవుంటవి. ఫలానిపార్టీ మాకేమి చేయలేదు కాబట్టి, ఈ సారి మేము ఆ పార్టీకి వేయబోమనో, అసలు ఎన్నికల్లో పాల్గొనబోమనో; ఫలాని శాసనసభ్యుడు ఎన్నికల్లోతప్ప మళ్ళీ మా ముఖం చూడలేదుకాబట్టి అతనికి వేయబోమనో- ఇటువంటి బెదరింపులు వినబడుతూవుంటవి. వ్యక్తుల బెదరింపుల కన్నా ఇవి మంచివే; ఆరోగ్యకరమైనవే.

పల్లెల వార్తావళి

కాని విచారకరమైనవిషయం ఎక్కడంటే; ఇవి కేవలం పత్రికల్లో బెదరింపులేకాని, ప్రత్యక్షంగా విమిలజరగదు. తమకు ఏపార్టీ అయితే ఏమీ చేయలేదని అలుగుతారో, మునుపటికంటే గట్టిగా ఆ పార్టీకే వేయడం జరుగుతుంది. ఏ వ్యక్తి అయితే తమ ముఖం చూడలేదని ఆగ్రహం వెలిబుస్తారో, ఆ అభ్యర్థికే అహర్నిశలూ కృషిచేస్తారు. అందువల్లే ఈ బెదరింపులు వుత్తబెదరింపులని రాజకీయవాదులకు తెలుసు; అందువల్లే వారు వాటిని అంతగా పట్టించుకోరు! పత్రికలవారికి ఏవో వార్తలు కావాలకాబట్టి, పాఠకులకూ ఏదో కాలక్షేపం అవసరం కాబట్టి- ఇటువంటివి మేము ఇస్తుంటాము, మీరు చదువుతుంటారు. ఈ బెదరింపులు నిజంగా వుద్దేశించినవే అయితే, మన ప్రజాహిత జీవితం ఇంత కలుషంగా వుండి వుండదు; మన ప్రజాస్వామ్యం ఇంత పరిహాసంగా పరిణమించివుండదు!

సిద్దీపురం గాంధీ జనయానాదిసంఘం అగ్రికల్చరల్ కో ఆపరేటివ్ కాలనైజేషన్ డైరెక్టర్ల పేరుతో ఒక ప్రకటన వచ్చింది. వ్రాసింది వాళ్ళుకాదు; సంతకాలుమాత్రం వారివే వుండవచ్చు. శ్రీయుతులు బొక్కా వెంకయ్య, పాట్రూరు లక్ష్మినారాయణ, యిర్ల శక్కులయ్య, సావటూరు పుల్లయ్య, గదిరెడ్డి చెన్నయ్య, లింగంశెట్టి నారాయణ గార్ల చేవ్రాళ్ళతోవున్న ఆ ప్రకటన ఇదీ:

"సిద్దీపురం గాంధీజన యానాది సంఘం 1948 లో వెన్నెలకంటి రాఘవయ్యగారు ఏర్పాటు చేసినారు.

—కొరవ 11 వ పేజీలో

40 ఏళ్లనాటి 'జమీన్ రైతు'లో...

స్వాతంత్ర్య సమరంలో నెల్లూరుజిల్లా వహించిన పాత్ర గణనీయమైంది. చరిత్రకారుడెవ్వడూ ప్రత్యేకించి దీన్ని గ్రంథస్తం చేసినట్టులేదు. 'నెల్లూరుజిల్లా సర్వస్వం'లో శ్రీ ఒరుగంటి వెంకటసుబ్బయ్య 'నెల్లూరు జిల్లాలో భారత స్వాతంత్ర్యోద్యమము'అనే సుదీర్ఘ వ్యాసమొకటి వ్రాశారు. అంతకు మినహా యింకేవీ కనిపించడంలేదు. 40 యేళ్ళనాటి 'జమీన్‌దారీరైతు' స్వాతంత్ర్యోద్యమ వార్తలకు అధికప్రాధాన్యతనిచ్చింది. దేశవ్యాప్తంగా సత్యాగ్రహాల అరెస్టులు తదితరవార్తల నందివ్వడమేగాక, జిల్లాలో జరుగుతుండిన వుద్యమానికి కూడా తగు ప్రాముఖ్యతనిచ్చేది. వారంవారం ఆవార్తాంశాలు, వ్యాఖ్యలు యెందరినో వుత్తేజితులను చేసివుండాలి.

16-3-1930 పత్రికలో 'గాంధి మహాత్ముని శాసనోల్లంఘన ప్రయాణము' అన్న శీర్షికక్రింద బాపూజీ కార్యక్రమమంతా వివరించబడింది.

నెల్లూరు సత్యాగ్రహోద్యమం గురించి 6-4-30 పత్రికలో కొన్ని వార్తాఖండికలు యివ్వబడ్డాయి. అవి-

"నెల్లూరులో షుమారు 70 మంది వాలంటీర్లు చేరినట్లు తెలియుచున్నది.

' ' '

'సింహపురి' పత్రికాధిపతులుగానుండిన పాటూరు బాలసరస్వతమ్మగారుకూడా తన బిడ్డలను భర్తకు ఒప్పగించి వాలంటీరుగా చేరినది.

' ' '

నెల్లూరు సత్యాగ్రహులు మైపాడులో గాని, గంగపట్నంలోగాని బహుశ యీనెల 11 తేది సత్యాగ్రహం ప్రారంభింతురని తెలియుచున్నది.

' ' '

9 తేది ఉదయం రిజర్వు పోలీసులు రెండుబస్సులలో ఆ ప్రదేశాలకువెళ్ళినారట.

' ' '

పొణకా కనకమ్మగారికి వళ్ళు జబ్బుగా వున్నది. జబ్బు నెమ్మదికాగానే ఆమెకూడా వాలంటీరుగా చేరుదురని తెలియుచున్నది.

' ' '

కస్తూరిదేవి విద్యాలయ ప్రధానోపాధ్యాయుడు రాళ్ళపల్లి రామసుబ్బయ్యగారు గూడా వాలంటీరుగాచేరినారు. విద్యాలయం వారికి బార్జి వప్పగించి నేడో రేపో పోతున్నారు.

' ' '

వెంకటగిరి జమీందారీ కోనుండి యిప్పటికి 6 మంది వాలంటీర్లు సత్యాగ్రహంలో చేరినట్లు, యింకా కొంతమంది త్వరలో చేరనున్నట్లున్నూ తెలుస్తున్నది."

ఇట్లా క్లుప్తంగా, వుత్తేజకరంగా వార్తలు అందించేది. మైపాడు ఉప్పుసత్యాగ్రహంలో పాల్గొన్న వాలంటీర్లపేర్లు, ఉప్పు వేలం పాడిన పాటదార్లపేర్లు రెండు పట్టీలుగా 13-4-30 పత్రికలో యిచ్చారు. ఆవారమే వచ్చిన యింకోవార్త చూడండి-

"వెంకటగిరిలో పారాయిడిసా 12 నం

—కొరవ 11 వ పేజీలో

Office of the Co-op. Sub-Registrar (Liquidation)

Co-op. Central Bank Ltd., Nellore

Rc. No. 279/69-70 Dt. 17-11-71

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా, నెల్లూరు జిల్లా, కోవూరుతాలూకా, తలమంచి గ్రామములోయున్న తలమంచి చేనేత సహకార ఉత్పత్తి విక్రయసంఘముయొక్క ఆఫీసుభవనము, షుమారు 9 అంకణములు కట్టుబడి, 6 అంకణములు ఖాళీస్థలంకలసి, సదరుగ్రామములో ఆదేభవనంవద్ద 9-12-71 తేదిన ఉదయం 10 గంటలకు సదరుసంఘము లిక్విడేటరుగారిచే బహిరంగముగా వేలముచేయబడును గాన కొనదలచినవారు యీక్రింద షరతులకులోబడి పాటపెట్టవచ్చును.

షరతులు

1. పాటకుముందు పాటదారు రు. 1000/- డిపాజిట్టు కట్టవలెను.
2. పాటతెగినవెంటనే పాటదారు ధరావత్తుకతోసి 4భాగము చెల్లించవలెను.
3. మిగతాపైకము 15రోజులలోపల చెల్లించవలెను. లేనియెడల డిపాజిట్టు మొత్తం కోల్పోవుదురు.
4. స్టాంపు రిజిష్ట్రేషన్‌ఖర్చులు పాటదారుడే భరించవలెను.
5. ఎట్టికారణములు లేకుండానే పాట వాయిదావేయుటకు లేక నిరాకరించు హక్కులు లిక్విడేటరుగారికి కలవు.

ఇతరవివరములు ఆఫీసు పనిచేయుకాలములో తెలుసుకొనవచ్చును.

కె. వెంకటేశ్వర్లు,
Liquidator,
Talamanchi Weavers Co-op. Production and
Sale Society Ltd., and Co-op. Sub-Registrar(Liquidation)
Co-op. Central Bank Ltd., Nellore.



19తేది నెల్లూరు ఇందిరమ్మ జన్మదినసభలో 'జై ఇందిరా' అంటున్నారు జి.ప. ఛైర్మన్ మేనకూరు గోపాలకృష్ణారెడ్డి. వేదికమీద ఎడమవైపునుంచి- ఒరేపల్లి వెంకటసుబ్బయ్య, మెరక్‌సమితి అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, యల్. వి. కృష్ణారెడ్డి, పవని శ్రీధరరావు.

మాటకచేరి

★★ గోపి ★★

★ దొంగలుబడ్డ ఆర్నెల్లకు...అన్నట్టు చెప్పుకొంటున్న ఇంట్రో-

"నీ జమీన్ రైతు ప్రవేశంగూర్చిగాని, యీ శీర్షిక ప్రారంభించడంలో నీ లక్ష్యం గూర్చిగాని పాఠకులతో యేమీ ముచ్చటించకుండా, అప్రస్తుతంగా మొదలుపెట్టావేమయ్యా?" అని నన్ను నిలేసి అడిగిన మిత్రుడికి ఇదమిత్థంగా యేమీ సమాధానమివ్వలేకపోయాను. అప్పుడనుకొన్నాను- నిజమే; యీ శీర్షిక ప్రారంభంలో నే ఇంట్రోగా నాలుగు ముక్కలు చెప్పుకోనుండవల్సిందేమోనని! ఇప్పుడైనా మించిపోయిందేమీ లేదనుకోండి; అయితే 'దొంగలుపడ్డ ఆరునెల్లకు..' అన్నట్టుంటుందే అని వొకవైపు పీకుతూనేవుంది. అదీగాక యిదేమంత గొప్పసంగతా పాఠకుల టైమ్ వేస్టు చేసేందుకు- అని! అయినా రెండుమాటలు చెప్పాలనే అనుకొన్నానంటే యిది వార్తా ప్రాధాన్యతగల సంగతిగా గుర్తించిమాత్రంకాదు. కేవలం నా తృప్తి కోసం; వైయక్తికమైన ఆలోచనలను మీతో పంచుకొందామని, తలపోసికొందామని మాత్రమే!

నాకన్నా పదేళ్ల ముందుపుట్టిన 'జమీన్ రైతు' లో నేటికి నేనూ ఒక భాగస్వామి నయ్యాను. స్థానిక జర్నలిజమ్‌కో అర్థమై, "The Newspaper is the dial of humanity's Clock"— అన్న సూక్తిని యథార్థం చేయడానికి శక్తివంచన లేకుండా ప్రయత్నిస్తూ, పత్రికారంగంలో క్రొత్తబాటవడి, క్రొత్తమానాయేర్పరచి, నెల్లూరు మండలీయుల గౌరవాభిమానాలతో ప్రగాఢంగా పెనవేసుకొనిపోయిన 'జమీన్ రైతు' తో కలిసి, నా 'వైరిగొంతుక విచ్చి మోగే' అవకాశం నాకు కలిగింది. 40 ఏళ్ల క్రితం, పత్రికలంటే ఆదరణ అంతగాలేని కాలంలో, దారిపొడుగునా ముళ్ళకంచెలు, అగాధాలు యేర్పడివున్నా, వాటిని అచంచలమైన ధైర్యంతో, అకుంఠితమైనదీక్షతో

—కొరవ 12 వ పేజీలో



శ్రీ ముక్కాల
పట్టాభిరామయ్య
కురుగొండ

జననము 6-7-1933
మరణము 18-11-1971

మిత్రమా! భగవంతుడే క్రూరుడయినాడో లేక విధియే వక్రించినదో తెలియదు. కాని నీ పవిత్రమూర్తిని మాకు దూరముచేసి, మమ్మల్ని శోకసాగరంలో ముంచిపోయావు. నీ మిత్రుల హృదయాలు నలిగి కుమిలిపోతున్నవి. ఎన్నాళ్ళకు ఈ క్షోభ తగ్గుతుంది వట్టాభి! నీవు మాకు దూరమయినా నీ ప్రేమామృత హృదయంలో వెల్లువిరిసే ఆ స్నేహ వాత్సల్యాన్ని శాశ్వతంగా మరచిపోలేము. నీ పరమ పవిత్రాత్మకు శాంతిని చేకూర్చవలసినదిగా ఈ శోక పరితప్తహృదయాలు శ్రద్ధాంజలి ఘటించడంతప్ప- ఇకనేమి చేయగలవు? ఏమి చెప్పగలము-?

-అలవికాని ఆవేదనతో అలమటించే ఆత్మమిత్రులు.

శ్రద్ధాంజలి

చంద్రునిలోనయినా మచ్చ వుందిగాని, మా పట్టాభిరామయ్యలో ఏ మచ్చలేదని విర్రవీగిపోయిన మమ్మల్ని హఠాత్తుగా దుఃఖసముద్రములో ముంచిపోయిన శ్రీ ముక్కాల పట్టాభిరామయ్య నిర్మల పవిత్రాత్మకు శాంతిని చేకూర్చవలసినదిగా ఆ సర్వేశ్వరుణ్ణి ప్రార్థించుచున్నాము.

-గ్రామస్థులు.

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

శ్రీ గోపాలరెడ్డి

ఘోరమైన విమానప్రమాదంలో స్వల్పంగా గాయపడి నైనిటాల్ ఆస్పత్రిలో ప్రాథమిక చికిత్సపొందిన గవర్నరు డాక్టరు గోపాలరెడ్డిగారి కుటుంబం 18 తేది లక్నో రాజ్ భవన్ చేరుకున్నది.

గోపాలరెడ్డిగారికి ఎడమచేతి మణికట్టు వద్ద నొప్పుట; కట్టుకట్టి వున్నారు; ఇక మూడునాలుగు వారాలు ఈ ప్లాస్టర్ కట్టు వుండాలట. ఎముక విరగడం వంటిదేమీ వున్నట్టులేదు. చిన్నచిన్నగాయాలు మాను తున్నారుట. వీపునకూడా నొప్పి వుందట. వారు తన కార్యక్రమాలన్నిటిని రద్దుచేసు కున్నారు. ఈరోజు, రేపు ఢిల్లీలో వీర్రా పైన గవర్నర్ల సమావేశానికికూడా హాజరు కావడంలేదు. రాజభవన్‌లోనే అధికార కార్యకలాపాలన్నిటిని మామూలుగా చూచుకుంటున్నారు.

శ్రీమతి లక్ష్మీకాంతమ్మగారికి ఫ్రాక్చర్ ఎముక లొంగిందట; అది పాటుకట్రోయటి, ఆమె పడకమీద విశ్రాంతి తీసుకుంటున్నది. ఇతర గాయాలంత పెద్దవికావు: అవి మానకొస్తున్నవి.

ముగ్గురిలో ఎటువంటిదెబ్బలు లేకుండ తప్పించుకున్నది, ఆయన కుమార్తె అనూరాధ. ఒకటిరెండుబొట్లు గీచుకోవడంతప్ప, గాయాలేమీలేవట. ఆమె మామూలుగానే తిరుగుతున్నది. మొత్తానికి గోపాలరెడ్డిగారి కుటుంబం పెద్దగండాన్నే తప్పించుకున్నది.

ప్రమాదానికి లోనైన తమపట్ల సానుభూతిని ప్రకటించి, శుభాకాంక్షలు తెల్పిన మిత్రులకు, శ్రేయోభిలాషులకు శ్రీ గోపాలరెడ్డిగారు 'జమీన్ రైతు' ద్వారా తన హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నారు.

హాస్టళ్ల సంఘం

ప్రయివేటు హాస్టళ్ల స్థితిగతులు పరిశీలించడానికి ప్రభుత్వంచే నియమింపబడిన సంఘ సభ్యులు శ్రీయుతులు గుంటూరు బాపనయ్య, శ్యామారావు, రామారావు (జనసంఘం) ప్రభృతులు జిల్లాలో బుచ్చి, నెల్లూరు, కోట, వాకాడు హాస్టళ్ళను సందర్శించారు. వీరితోటి సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టరు, జిల్లాసంక్షేమ శాఖాధికారులు కూడా వుండినారు.

నిశితంగా చూడడం, చూచింది నివేదికలో పొందుపరచడం తప్ప, తమ అభిప్రాయాలు బహిరంగంగా చెప్పరుగదా! అయితే మాకు తెలుస్తున్న దాన్నిబట్టి, సర్కార్ జిల్లాల హాస్టళ్ళ కంటే నెల్లూరు హాస్టళ్లు ఎంతో మేలు అనే అభిప్రాయం కమిటీ సభ్యులకు కలిగిందట. ఇక ఒక్కో హాస్టలునుగూర్చి వారి అభిప్రాయాలేమిటో అధికారికంగా తెలియదుగాని; బుచ్చిలో ఒక హాస్టలు, నెల్లూరులో ఒక హాస్టలు బాగున్నాయని వారు అభిప్రాయపడినారట.

రాష్ట్రంలోనే వివాదాలకు, వాదోపవాదాలకు గురియైన హాస్టలు వాకాడుది. జనసంఘంవాళ్ళు, కమ్యూనిస్టులు యుద్ధం ప్రకటించిన హాస్టలు ఇది. రాజకీయమైన కారణాలతో, అసూయతో దుమారం లేవదీసిన హాస్టలు ఇది. యీ హాస్టలును కమిటీ వారు ఈకకు ఈక పీకకు పీక వొల్చినట్లు చూచారట. అప్పటినుండి మొదలు అర్ధాంతరంవరకు నవశల్యపరీక్ష చేశారు. ఒక్కొకరు ఒక్కొవిభాగం పంచుకొని, కళ్లు పెద్దవి చేసుకొని కూడా చూచారట. పద్మనాభరెడ్డిగారు మొత్తంగా వారిని అనుసరించడంతప్ప, మరేదీన్ళు లాగామనికూడా తానుగా చెప్పలేదట. ఈ సంస్థలు కమిటీవారికి ఎటువంటి అభిప్రాయం కల్గించినవో ఏమోకాని; అక్కడ విడిదిచెయ్యకుండా, అక్కడ భోజనం చెయ్యకుండా పోవాలని వచ్చినవారు; తామే కోరి వారి ఆతిథ్యాన్నిపొంది, వారి కల్చరల్ ప్రోగ్రాములుచూచి హాయిగా ఒక పూట వుండిపోయారట. కమిటీలోవచ్చిన ఒక సభ్యుడు హాస్టల్సునుగూర్చి ఎంతో సంతృప్తిని, సంతోషాన్ని వెలిబుచ్చారట. వీటిమీద జరుగుతున్న దుష్ప్రచారానికి ఆశ్చర్యం ప్రకటించాడట—పబ్లిక్‌గా కాదనుకోండి!

ఈ కమిటీవారి పరిశీలన వాకాడు సంస్థలకు మంచిదే. అందులో బాలకృష్ణారెడ్డి, జనార్దనరెడ్డిగారల పరోక్షంలో ఇది జరగడం ఇంకా మంచిది.

చెక్‌పోస్టును అతిక్రమించి బియ్యం లారీల పరారు!

బియ్యం దొంగరవాణా ఎంత సాహసంగా జరుగుతున్నదంటే-24 తేది వెంకటగిరి గుండా దూసుకుపోతుండిన మూడు బియ్యం లారీలను చెక్‌పోస్టు డిప్టీ తాసిల్దారు శ్రీ శేషయ్య, హెడ్‌కానిస్టేబిలు అడ్డగించగా వారిని క్రిందత్రోసి, అవి పారిపోయాయట. ఈ లారీలకు రక్షణగా వచ్చిన ఒక కారులోని బ్రహ్మయ్య అనే ఆయనమాత్రం దొరికాడట; అతన్ని అరెస్టు చేశారు. కారుమాత్రం వెళ్ళిపోయిందట.

ఈ బ్రహ్మయ్యగారు ఎవరా అని విచారిస్తే, దొంగరవాణాలో ఈయన బ్రహ్మ అని తెలిసింది. మద్రాసు దొంగరవాణా వ్యాపారానికి నెల్లూరులో ముగ్గురు ఏజంట్లు వున్నారట. బస్తాకు పదకొండు రూపాయలు యిచ్చి, బియ్యంతోటి లారీని వాళ్లకు అప్పగిస్తే, చెక్‌పోస్టులు గిక్‌పోస్టులు, అధికార్లు గిధికార్లను తప్పించుకొని చెప్పిన చోటికి చేర్చడం వీళ్ళ బాధ్యతట. ఒకవేళ లారీ పట్టుకొన్నా, బియ్యం ప్రభుత్వ స్వాధీనమైతే, ఆ ఖరీదును వీరు పంపిన వ్యాపారస్తుడికి చెల్లిస్తారట అంత నమ్మకమన్నమాట. ఈ వ్యాపారంలో వీరు లక్షలు గడించారట. ఆ ముగ్గురిలో ఈ బ్రహ్మయ్య ఒకడట. ఇదీ సంగతి!

డిప్టీ తాసిల్దారు శేషయ్య నిజాయితీ, ధైర్యం ప్రశంసనీయాలుకాని; దబాయించి పారిపోతున్న లారీలను పట్టుకోలేకపోతున్నలుకనే ప్రభుత్వ చెక్‌పోస్టులు మనకు సిగ్గుచేటు కాదా? మరి!

36 మంది టీచర్లు

జి. ప. చే తరుమబడి, సమితులచే నిరాకరింపబడిన 36 మంది టీచర్ల విషయం గతవారం చదివేవుంటారు. ఆ టీచర్లందరికి వెంకటగిరి వగైరా సమితుల్లో వుండిన నాన్ పేనల్ టీచర్లను తీసివేసి వుద్యోగా లిచ్చారట. ఇది ఎంతైనా సంతోషించదగిన విషయం. జి. ప. వారు ముందే ఈ పని చేసివుంటే ఈ అలజడే వుండివుండదు గదా! గోపాలకృష్ణారెడ్డి హృదయముండే మనిషి!

కావలి అవిశ్వాసం

మునిసిపల్ చేర్మెన్ శ్రీ టి. రామమూర్తి మీద ప్రతిపాదింపబడిన అవిశ్వాస తీర్మానం చర్చకు ఆర్. డి. ఓ. గారిచే తిరుగా ఈరోజు (26 తేది) పిర్యాదుచేయబడిన కౌన్సిల్ సమావేశం; హైకోర్టుస్టేతో మళ్ళీ ఆగిపోయింది. రామమూర్తి వర్గంవారు ఈ స్టే తెచ్చినట్టున్నారు.

మంత్రి చెంచురామానాయుడుగారు-21 తేది రామమూర్తిగారి చేత రాజీనామా చేయించగలవని కె. కె., డి. కె., క.యా. కె. ప్రభృతులతో చెప్పారట. వాళ్లకు విశ్వాసం లేకపోయినా తలూపారట. రామమూర్తి రాజీనామా యిచ్చేశాడనికూడా టపునంతా వదంతి వ్యాపించిందట. రాజీనామా యివ్వలేదుగాని, స్టే మాత్రం వచ్చినట్టుంది. అంటే రాజీనామా యివ్వడం ఆయనకు ఇష్టం లేదనేది స్పష్టమేగదా!

అపహరింపబడిన నాల్గవకౌన్సిలర్ జాడ ఇప్పటివరకు తెలియలేదట. ప్రతి పక్షానికి చెందిన 13మంది కౌన్సిలర్లు గట్టిగా వున్నారట. ఈ మునిసిపల్ రాజకీయాల రభస ప్రభావం రేపు శాసనసభ ఎన్నికల మీద బాగ వుండబోతుంది.

నేత్ర శిబిరాలు

నెల్లూరు లయన్స్ క్లబ్బు – పొదలకూరు సమితి సంయుక్త ఆధ్వర్యంలో పొదలకూరులో ఉచిత నేత్ర శిబిరం జరుగుతుంది. డిసెంబరు 4 తేది రోగుల పరీక్ష; 5 తేది ఆపరేషన్లు.

గూడూరు రోటరీక్లబ్ ఆధ్వర్యంలో డిసెంబరు 24 తేది గూడూరు జి. ప. హైస్కూల్లో వుచిత నేత్ర శిబిరం జరుగుతుందని; చికిత్స పొందగోరువారు డిసెంబరు 10 తేది లోగా తనతో సంప్రదించాలని క్లబ్బు అధ్యక్షుడు డాక్టరు భుజగేంద్రరావు తెలియజేస్తున్నాడు.

స్టేట్ బ్యాంకి వుత్సవం

నెల్లూరు 'గ్రీజరివల్యూషన్'కు ఆదిలో అత్యంతంగా దోహదమిచ్చిన నెల్లూరు స్టేట్ బ్యాంకి టవున్ బ్రాంచి, 25 తేది తృతీయ వార్షికోత్సవాన్ని సంతోషంగా జరుపుకున్నది. కలెక్టరు పి.ఎ. శ్రీ కె.వెంకటశివయ్య అధ్యక్షత వహించారు. మాటల్లో నడకలో లౌఖ్యని లొందర లేని ప్రసన్న ప్రశాంత శీలుడైన ఏజంటు శ్రీ గణేశన్ పాదుపుగా స్వాగతోపన్యాసం చేశాడు. వి బి ఎం. హాస్పిటల్ బుర్సార్ డాక్టరు బేగ్ బహుమతులు పంపకం చేసింది.

బ్యాంకి సిబ్బంది ఒక చిన్న నాటకం ప్రదర్శించారు. ఆ రోజంతా బ్యాంకికి వచ్చిన పబ్లిక్కుకు చాక్లెట్లు ఇచ్చారు.

ఉత్త సానుభూతే!

ఆకలితో, మనోవేదనతో మరణించిన టీచరు టి. వి. ఎన్. శర్మ కుటుంబానికి వుత్త సానుభూతులే ఎక్కువగా అందినట్లున్నాయి. ఇప్పటివరకు రూ 1400 లు మాత్రం రాగా, అప్పులకు కట్టివేశారట. ఇంకా రూ 560 లు చెల్లించవలసి వుందట. దయార్ద్రహృదయులు తోడినంతగా సహాయపడమని శ్రీ కె. నారాయణరావు విజ్ఞప్తి చేస్తున్నారు. విరాళాలు గవర్నమెంటు ట్రెయినింగ్‌స్కూలు హెడ్మిస్ట్రెస్ శ్రీమతి బృందాదేవి పేరుతో పంపవచ్చు.

మరణం

అజ్ఞాతంగా వుండే వ్యక్తులకు ఎంతో చరిత్ర వుంటుంది; ఆడంబరంగా కనబడే కొందరిలో ఏమీవుండదు.

ఆర్. వి. రెడ్డిగారని, నెల్లూరులో ఒక వ్యక్తి అజ్ఞాతంగా తిరుగుతుండేవాడు. నిక్కరుతొడుక్కొని, అరచొక్కావేసుకొని, అప్పుడప్పుడు తుపాకి చేతపట్టుకొని పిచ్చివాడుగా కనుపిస్తుండేవాడు ఆయన రెండో మనిషికి తెలియకుండా, ప్రకటనలులేకుండా ఆర్తులకు ఎంతో సహాయపడేవాడని, సేవ చేసేవాడని విన్నప్పుడు ఆశ్చర్యం కలిగింది. ఆయన 1920-30 ప్రాంతాల్లో ఏదోఒక సంఘం పెట్టాడు; పెద్దపెద్ద వాళ్ళతో వుత్తరప్రత్యుత్తరాలు జరిపాడు. బ్రిటిష్ ప్రధానమంత్రులు మొదలు, వైస్రాయిలు మొదలు, మన నాయకులవరకు ఎంతోమందినుండి వచ్చిన జవాబులు ఆయన పైళ్ళలో చెక్కు చెదరకుండా వున్నాయి.

ఆ సర్దారు ఆర్. వి. రెడ్డి మొన్న కాలధర్మంచెందాడు. 70 ఏళ్ళ వయస్సు. అవివాహితుడు. మన వి. ఆర్. కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. సుబ్బారెడ్డిగారి అన్న వీరు.

కాలేజీలు

నెల్లూరు వి. ఆర్. కాలేజి విద్యార్థులు సమ్మెమాని ఈరోజు (26 తేది) నుండి కాలేజీకి పోతున్నారు. డి. కె. డబ్ల్యు. కాలేజి సమ్మెలేకుండా జరుగుతూనేవుంది.

కందుకూరుకాలేజి 17 తేదినుండి జరుగుతున్నది. జిల్లాలోని తక్కిన కాలేజీల సంగతి తెలియలేదు.

సబ్ కోర్టులో వెంకటగిరి కాలేజి

వెంకటగిరి కాలేజికి కోర్టుల యిబ్బంది యింకా తీరినట్టులేదు. ప్రిన్సిపాల్ జలపతిరావు నెల్లూరు సబ్ కోర్టులో కాలేజి కమిటీ మీద యింజంక్షదావా వేశాడు. తాను పర్మనెంటు ప్రిన్సిపాల్‌గా కొనసాగవలసిందేగాని, కమిటీ తనను టెర్మినేట్ చేయడానికి వీల్లేదని దావావేసి, స్టే తీసికొన్నాడు. 25 తేది ప్రిన్సిపాల్ తరవున శ్రీ రేబాల దశరథరామరెడ్డి, కమిటీ పక్షంగా శ్రీ మేనకూరు ఆదిశేషారెడ్డి వాదించారు. తీర్పు రేపు వస్తుంది.

ఈ గొడవల్లో కాలేజి మూతపడకుండా, దు కాదిగా సాగిపోతూంది గనుక యింక వీళ్ళు యెన్నికోర్టు లెక్కినా, యెంత ధారబోసుకొన్నా యిబ్బందిలేదు. ఓపికున్నంతవరకూ పోరాడుకో నివ్వండి!

ముద్దయి హత్యలో శిక్ష

ఒక హత్యలో ముద్దయి యింకొక హత్యలో హతుడయ్యాడు. ఆత్మకూరు తాలూకా దేవూరువాసి సిద్దవటం వెంకటసుబ్బయ్య హత్యలో ఆ గ్రామానికిచెందిన శిద్దవటం ఓబయ్య ముద్దయిఅయి, జిల్లా సెషన్సులో శిక్షింపబడి, హైకోర్టుకు అప్పీలు చేసికొన్నాడు. బెయిల్‌మీద విడుదలయి, రామస్వామిపల్లెలో వుంటుండినాడు. మే 10 తేది రాత్రి పరొకరియిద్దరితోకలసి బండారుపల్లెకు పోతుండగా దారిలో 22 మంది పొంచివుండి, ఓబయ్యను చుట్టుముట్టి క్రూరవధచేశారు. తల, మొండెం వేరుచేసి, యెక్కడెక్కడో పారేశారు. ఆత్మకూరు పోలీసు రావిళ్ళ వెంకటసుబ్బయ్య వగైరా 22 మందిమీద కేసుపెట్టింది. అడిషనల్ జిల్లాసెషన్సుజడ్జి శ్రీ బషీరుద్దీన్ అహ్మద్ 23 తేది రావిళ్ళ వెంకటసుబ్బయ్య వగైరా 8 మందికి ఆరేసినెలల శిక్ష విధించారు.

ప్రాసిక్యూషన్ తరవున అడిషనల్ పి. పి. శ్రీ సి. రామకృష్ణ, శ్రీ వట్టిగ సుందరరామరెడ్డి; ముద్దయిలపక్షంగా శ్రీ టి. రామమూర్తి, ఆత్మకూరు లాయరు శ్రీ యస్. చెంచయ్యనాయుడు వాదించారు.

ఇందిరమ్మ జన్మదినం

గాంధీగారి అమ్మవారిగాభావించి కొలుపులు జాతర్లు చేస్తారట యెక్కడోఒకస్టో గ్రామాల్లో! మనకళ్ళముందే – సజీవంగా వున్న ఇందిరమ్మకు జన్మదినోత్సవమంటూ బుట్టబొమ్మలు, కీలుబొమ్మలు, మాతబిందులతో, మేళతాళాలతో వూరేగింపు చేస్తుండగా, చనిపోయిన గాంధిగారికి జాతర చేయడంలో ఆశ్చర్యపడవలసిందేముంటుంది? ఇట్లాంటి మూఢనమ్మకాలకు, సోమరితనంకు పాల్పడరాదు; కానీ ఆది కారంలో వున్నవారు మాటలరుసకొద్దన్నా అభిమానులు ఊరుకుంటారా? తమ అభిమానాన్ని వ్యక్తంచేసుకోవాలిగనకఅదను కొరవచెసుకొంటారా? అధికారానికి, అభిమానానికి వుండే లంకె అది!

కాంగ్రెసు పోషకుల్లో పోరం పికాకి శ్రీ యల్. వి. కృష్ణారెడ్డి 19 తేది ఇందిరమ్మ జన్మదినం పెద్దఎత్తున జరుపడానికి సన్నాహతతంగాలు చేశాడు. పెద్దవాళ్లను ఆహ్వానించాడు; పెద్ద మాస్‌ర్యాలి వీర్పాటు చేశాడు. కేంద్రమంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి, రాష్ట్ర నరికొత్త మంత్రి శ్రీ కె. బొడ్కారావు, సినిమా జగ్గయ్య, కవి అరుద్రాదులు సభలో పాల్గొంటారని వాల్‌పోస్టర్లు కూడా వేశారు; కాని ఆఖరుకు సభ ముగియబోయే కొద్ది నిముషాల ముందు కవి దాశరథి మాత్రం హైదరాబాదునుండివచ్చి, దర్శనమిచ్చాడు. రాష్ట్ర కస్టమరు యస్. రామచంద్రారెడ్డి, స్థానిక విద్యాంసులు మేగోర్, దమయంతీదేవి వగైరాలు పాల్గొన్నారు. ట్రాక్టర్లు, బస్సులు జనాన్ని, స్కూలు పిల్లల్ని ఊరంతా ఊరేగించారు. సోషలిజం జన్మదినానికి పెట్టుబడిదార్ల వాహనాలు బాగా వుపకరించినట్లున్నాయి!

జి. ర. సం

నెల్లూరుజిల్లా రచయితల సంఘ సమావేశం 5తేది అన్నదాన సమాజంలో జరుగుతుందని కార్యదర్శి అమల సుబ్రహ్మణ్యం తెలియజేస్తున్నాడు. కవిసమ్మేళనం, గోష్ఠి యిత్యాది కార్యక్రమాల తర్వాత, సాయంకాలం కలెక్టరు పి ఎ శ్రీ కె. వెంకట శివయ్య అధ్యక్షతన సభ వుంటుందట.

నెల్లూరు బజారు

మొలగొలుకులు	పుట్టి 1-కి	840-00
దొంగసంబర్లు	,,	700-00
వడ్లు (హైబ్రిడ్)	,,	780-00
రాగులు	,,	740-00
ఉలవలు	తూము 1 కి	55-00
పిల్లిపెసలు	,,	40-00
పచ్చపెసలు	,,	72-00
మినుములు	,,	100-00
నువ్వులు	,,	75-00
మిరపకాయలు	మణుగు	28-00

చలికాలానికి

ఉలన్ స్వెట్టర్లు

మఫ్లర్లు

పిల్లల

ఉలన్ సూట్సు

టోపీలకు

సిటీ డ్రెస్ హోం

ట్రంకురోడ్డు,

నెల్లూరు.

ఫోన్‌: 444.

ఇప్పుడు నెల్లూరులోనే

హోల్‌సేల్ రేటుకు లభించుచున్నవి.

INDECOR

Decorative Laminated Sheets

ఇండికార్

డెకొరేటివ్ లామినేటెడ్ షీట్లు

ఆథరైజ్డ్ డీలర్సు

సాయి ఏజన్సీస్

(అలంకార్ లాడ్జి ప్రక్కన)

కాపువీధి - నెల్లూరు.

(A. P.)

కందుకూరు డి॥ ము॥ కోర్టులో

I. A, 543 of 71 O. S. 186 of 71

జొన్నలగడ్డ కోటేశ్వరరావు — వాది.

ముప్పరాజు వెంకటసుబ్బయ్య -ప్రతివాది.

అమ్మూరి రామయ్యగారికి:-

ఈ నెంబరున వాది సిరపై తీర్పుకోరి పరిహారముకొరకు దావా దాఖలుచేసినందుకు నోటీసు నిమిత్తం 13-12-71 తేదికి వాయిదా వేసియున్నారు. వాయిదారోజు పగలు 10 గంటలకు పై కోర్టుకు హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల ఎక్సుపార్టీ చేయబడును.

—ఆలపాటి రాధాకృష్ణమూర్తి,
వాది అడ్వకేటు.

నెల్లూరుకుదొంగవందరూపాయలనోట్లుదిగుమతి!

మారకంరేటు–ఒకమంచినోటుకు, ఆరుదొంగనోట్లట–

ముగ్గురిఅరెస్టు: 720 నోట్లుస్వాధీనం: ముఖ్యునికొరకు గాలింపు

ఇటీవల దేశంమీద దొంగనోట్ల దాడి విపరీతంగానే వుంటున్నది. ఏ మూల చూచినా ఇదేగోల! నూరురూపాయల నోట్ల మొదలు రెండురూపాయల కాగితాలవరకు కుప్పతిప్పలుగ చెలామణిలోకివస్తున్నాయి. పోలిస్ ఎక్కడికక్కడ పట్టుకుంటూనే వుంది; జైలుకు పంపుతూనే వుంది; కాని దొంగనోట్ల ముద్రణ, చెలామణి అవిచ్ఛిన్నంగా, నిరాఘాటంగా సాగిపోతూనేవుంది! దక్షిణాదిన దొంగనోట్ల పీఠం కోయంబత్తూరే; అక్కడ తయారుకాని నోటులేదు. ఇప్పుడు అన్నిప్రదేశాలు కోయంబత్తూరును తలదన్నుతున్నాయి. అంధ్రకూడా ఈ విషయంలో వెనుకబడిలేదు; నెల్లూరు తీసిపోవడంలేదు.

మూడునాలుగేళ్ళక్రితం ఐదురూపాయల నోట్ల ముద్రణ నెల్లూరులోనే జరిగింది; ఆ దొంగనోట్లు కాగ చెలామణి

మా విలేఖరి

అయ్యాయి; పళ్ళకోట సాఫల్యంచెందాయి. ఎట్టనో పట్టుకున్నారు; నిందితులను జైళ్లకు పంపారు. ఇప్పుడు వుత్పత్తి కేంద్రం నెల్లూరు కాదుకాని, దొంగ నూరు రూపాయల నోట్ల చెలామణి కేంద్రంగా మాత్రం నెల్లూరు వెలుగులోకివచ్చింది. విజయవాడ నుండి దిగుమతైన ఈ నకిలీనరుకు, పళ్ళల్లోకి ఎంతవరకు చొచ్చుకొనిపోయాయో నీమోకాని, తొందరలోనే పట్టుబడిపోయినట్టున్నాయి. దిగుమతైనవన్నీ పట్టుబడ్డాయో, లేక చెలామణిలోకి పోగా మిగిలినవే పట్టుబడినాయో తెలియదు.

పోలిస్ వర్తమానం ప్రకారం– 72 వేల రూపాయల విలువకలిగిన దొంగ వంద రూపాయల నోట్లు దొరికాయి. ఇవి-అన్నా రెడ్డిపాళెం బండా సీతారామరెడ్డివద్ద 600, అంటే 60 వేల విలువ కలిగినవి; తరుణవాయి హరిజనుడు గంటా చంద్రయ్య వద్ద 64; వమ్మినవారిపాళెంకు చెందిన బోరెడ్డి శివరామరెడ్డివద్ద 56 నోట్లు పట్టుకున్నట్లు; ఈ ముగ్గురు అరెస్టు గావింపబడినట్లు అధికారవార్త.

ఈ ముగ్గురిలో బండా సీతారామరెడ్డి ఈ దొంగనోట్ల వ్యాపారంలో ఆరితేరినవాడు; అనుభవంగలవాడు. నెల్లూరులో జరిగిన దొంగ ఐదురూపాయల నోట్ల ముద్రణలో, చెలామణిలో ముఖ్యుడు. జైలుకు పంపబడి, గాంధీశతజయంతిసందర్భంలో ఏమో శిక్షాకాలం పూర్తికాకముందే విడుదలైవచ్చి, ఇంటివద్ద వుంటున్నాడు. ఇప్పుడు ఈ దొంగ నూరు రూపాయల నోట్ల దిగుమతిలో ప్రధానవ్యక్తి యితనే అయ్యాడు. ఒకసారి రుచిచూచిన తర్వాత మళ్లీ ఆ ప్రలోభాన్నుండి బయటపడలేరో, ఏమి పాడో!

దొంగనూరురూపాయలనోట్లదిగుమతి, చెలామణికి సంబంధించి అనధికారికంగా వినవస్తున్న వార్తలు, వదంతులు ఇవి:

ఈనోట్ల ముద్రణకేంద్రంవిజయవాడట. పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన ఒక వ్యక్తి దీని వుత్పత్తిదారట. నెల్లూరులో దొరికినవాళ్లు, దొరకవలసినవాళ్లు కేవలం, చెలామణి దారులేనట. మారకంరేటు–ఒక మంది నోటుకు, ఆరు దొంగనోట్లట! అక్షరాలతో నెల్లూరులో ఇద్దరు వ్యక్తులు ఈ నోట్లను దిగుమతిచేసుకున్నారట. అందులో ఒకరు బండా సీతారామరెడ్డి, ఇంకొకరు కూడా వున్నారు; అతని పేరు, అచూకి పోలిస్‌కు తెలిసినట్టుంది; మనకు తెలియదు. వీళ్ళిద్దరు జిల్లాలో పంపకంచేశారు; అవి ఎన్నెన్ని చేతులు మారాయో, ఎంత విలువకు చెలామణి అంతంపొయ్యాయో తేలవలసివుంది.

సీతారామరెడ్డి చెప్పినట్టు తెలుస్తున్న దానినిబట్టి 90 వేల రూపాయల విలువగలిగిన దొంగనోట్లు నెల్లూరు జిల్లాకు దిగుమతి అయ్యాయట. అందులో 72 వేల విలువ గలిగిన నోట్లు పోలిస్ పట్టుకున్నది. ఇంకో 10 వేల విలువ గలిగిన నోట్లు ఒక వ్యక్తి వద్ద వున్నట్లు; వాటిని పట్టుకోగలమని పోలిస్ విశ్వసిస్తున్నట్లు తెలుస్తున్నది. అంటే పట్టుకున్నవికాని, పట్టుకోగలమనుకునేవి కాని 820; అంటే 82 వేల విలువ గలిగినవి. తెల్చింది 90 వేలే అనేది నిజమైతే, ఇక 80 నోట్లు మాత్రం దొరకవలసివుంది. ఇందులో 40 వరకు కావలి, అత్మకూరు, రాపూరుకు పంపకమై వున్నట్లు పోలిస్‌కు వార్త. అంటే చెలామణి అయివుంటే మహా అయితే 40 నోట్లు (నాలుగువేల విలువగలిగినవి) చెలామణి అయి వుండాలని పోలిస్ వూహ, అంచనా. ఈ వూహ, అంచనాలు, నిజమైతే 90 వేలనే సీతారామరెడ్డి మాటమీద ఆధారపడినవే! కాని ఈ వ్యాపారంలో ఆరితేరిన సీతారామరెడ్డి నిజం చెప్పివుంటాడని ఎట్లా నమ్మడం? సీతారామరెడ్డి ద్వారానే కాకుండా, ఇంకా కొందరి ద్వారా లావాదేవీలు జరిగివుండవని ఎట్లా విశ్వసించడం?

ఇప్పటికి అరెస్టయింది ముగ్గురేఅయినా; అరెస్టు కావలసినవాళ్లు ఇంకా వున్నట్లున్నారు; వాళ్ళెవరైంది పోలిస్ తెలుసుకున్నట్లుంది, నేడోరేపో ఆ అరెస్టులుకూడా జరగవచ్చు. పోలిస్ వ్యస్తుతం స్థానికుల విషయమై కాకుండా, అసలు వుత్పత్తిదారుని, వుత్పత్తి కేంద్రాన్ని పట్టుకోవడంలో నిమగ్నమైనట్లుంది. ఆ వ్యక్తి రాష్ట్రంకో లేట్లు; ఇంకా మందికాగితము, మందిరంగులు వగైరా సాధన సామగ్రి కోసం బొంబాయి పోయివున్నట్లు; అతనికి స్వాగతం చెప్పడానికి పోలిస్ నిరీక్షిస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ వుత్పత్తిదారుడు ఒక్కపేరుతో చెలామణికాడట; అనేక పేర్లతో వ్యవహరిస్తుంటాడట. నెల్లూరులోనే రెండుపార్టీలకు రెండుపేర్లు చెప్పాడట. ఇంక ఎన్ని పేర్లున్నాయో, ఎన్ని ముసుగులున్నాయో!


నెల్లూరు హోల్‌సేల్రు, రీటైలర్లలో (అంటే ఈ నోట్ల వ్యాపారంలో) ఒక స్త్రీ కూడా వున్నట్లు తెలుస్తున్నది. ఈ దొంగనోట్లు 20 రోజుల క్రితం, అంటే నవంబరు 9 లేదా ప్రాంతంలో, నెల్లూరుకు దిగుమతైవుండవచ్చునని పోలిస్ వూహ. అంటే ఎక్కువగా చెలామణి అయ్యేదానికి వ్యవధి లేదని దారి అభిప్రాయమన్నమాట. పోలిస్ పర్యాప్తులో ఇంకేమేమి వివరాలు విశేషాలు వెల్లడికాగలవో, ఇంకేయేవ్యక్తులు వెలుగులోకి రాగలరో చూడవలసివుంది. ఈ దొంగనోట్ల వ్యవహారం ఎస్. పి. శ్రీ శ్రీకాంతరెడ్డిగారికి కీర్తిదాయకమైనదే. బహుశా సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ జయరాం ప్రభృతులుకూడా ఈ విషయంలో చాలచురుగ్గా దారవధ్యంగా పాటుపడుతున్నట్లున్నారు.

ఈ దొంగ వందరూపాయల నోటును చూస్తేనే, ఇది దొంగదని కనుక్కోవచ్చు. ముందు పైపురంగులు అతకలేదు; ముఖ్యంగా పింక్‌రంగు తేడాను కొట్టవచ్చినట్లు చెప్తుంది. ముందువైపు అచ్చుకూడా అధ్వాన్నంగావుంది. ముఖ్యంగా నంబర్లు; వాటర్‌మార్కు కొండమంగలపనిగా కనబడతాయి. అసలు నోటులో వాటర్‌మార్కు కాగితంలోనే ఇమిడిపోయి వుంటుంది; ఇది అచ్చుగుద్దివుంది, అది స్పష్టంగా కన్పిస్తున్నది. వెనుకభాగం చూస్తేమాత్రం, ఎటువంటి వారైనా మోసపోక తప్పదేమోనని పిస్తుంది; అసలునోటుకు, దీనికి భూతద్దం పెట్టుకొని చూస్తే తప్ప, తేడా తెలుసుకోవడం కష్టమే మోనని పిస్తుంది. ఈ దొంగనోటురకం, ప్రస్తుతం చెలామణిలో వున్నరకం వంటిదికాదు. ఇప్పటి వంద రూపాయల కాగితంమీద ఎడమవైపు పైనుండి క్రిందివరకు తెల్లరిబ్బారవుంది. అందులోనే అశోకచక్రం-సింహాల వాటర్‌మార్కు వుంటుంది. రెండుమూడు సంవత్సరాలక్రితం పూర్తిగా తెల్లదారవుండేది కాదు; వలయాకారపు తెల్లభాగంలో వాటర్‌మార్కు వుండేది. ఈ దొంగనోట్లు అహమ్మదాబాద్‌లో తయారయినట్లున్నాయి. 'AA 91' సీరీస్‌లో, గవర్నర్ ఎల్. కె. ఝా సంతకంతో వున్నాయి ఈ దొంగనోట్లు. బ్యాంకుల్లోనో, లేక డబ్బు గలిగిన పెద్దమనుషుల చేతుల్లోనోవుంటే ఇది దొంగనోట్లని వెంటనే కనుక్కోవడం కష్టమేమోనని పిస్తుంది.

ఎక్కువ చెలామణికాకముందే దొంగనోట్లను పట్టుకోగలిగినందుకు నెల్లూరు పోలిస్‌ను అభినందిస్తున్నాము. కాని ఈ దొంగనోట్ల చెలామణికంటే, దొంగనోట్ల పేరుతో జరుగుతున్న మోసం నెల్లూరులో విపరీతంగావుంది, పాతుకొనిపోయివుంది. మోసపోయినవారిమీద సానుభూతి చూపడం భావ్యంకాదుకాని; వందలు వేల మంది మోసపోయి వుంటారు, చితికిపోయి వుంటారు. కాని వారికి బుద్ధిరాదు, వ్యామోహంపోదు. ఈనోట్ల దగాకంపెనీలు ఎన్నో వున్నట్లున్నాయి; వేలు, లక్షలు అర్జిస్తున్నట్లున్నాయి. కాని పట్టుబడడంలేదు. పట్టుకున్నా, మోసపోయినవాడు చెప్తేతప్ప, కేసులు నిలువవట. వాళ్ళేమో దొంగకు తేలుకుట్టినట్లు గుట్టుగావుండిపోతారు. మరి ఈచెడ్డ అరికట్టబడేదెట్లా?



నెల్లూరులో పట్టుబడిన దొంగ వందరూపాయల నోటు ముందుభాగం



నోటు వెనుకభాగం



Venumbaka
Atchyuth Prasad Reddy,
has been awarded Nehru Gold Medal
given to the best out-going student of the year 1971 in the Regional Engineering College, Warangal. This Medal has been donated by Sri R. L. REDDY, of Nellore.

Atchyuth Reddy is the son of Sri Venumbaka Venkataramana Reddy, leading Advocate of Hyderabad. He is in U. S. A. doing M. S. in Engineering.

BENNY'S

MARATHON
SUITING,

SHIMPHONY
TRIUMPHS
SHIRTINGS

MODERN STORES
TRUNKROAD – NELLORE

Authori ed Dealers:
BENNY, METTUR
D. C. M.

ఓమ్
999999999
పరిశోధన
వాస్తుసలహాలకు,
హస్తరేఖా పరిశోధనకు
వాస్తుసామ్రాట్ సాధూరాంజీ శిష్యులు
వి. రామచందర్,
(గోల్డెన్ గైడ్‌సర్వీసు) కోర్టుఎదుట
నెల్లూరుకు వ్రాయండి.

భక్తవరేణ్యులు
కోవూరుతాలూకా లేగుంటపాడు
గ్రామములో వెలశివున్న
శ్రీ చెన్నకేశవ స్వామివారి
దేవస్థానం జీర్ణోద్ధరణకు
విరాళములిచ్చిన భక్తవరేణ్యులు
* * *
కోవూరు తాలూకా (పెనుబల్లి గ్రామం) శ్రీ దొడ్ల లక్ష్మీనరసారెడ్డిగారు శ్రీ తిరుపతి దేవస్థానమునుండి సుప్రభాతం మైకు కైంకర్యము– రూ 550–00

కోవూరుతాలూకా లేగుంటపాడు గ్రామ కాపురస్థురాలు జెట్టి సుందర రామారెడ్డిగారి భార్య రుక్మిణమ్మగారు శ్రీ దేవాలయ ముఖ మంటపము కైంకర్యం– రూ 1000–00

నెల్లూరుతాలూకా కలివెలపాళెం గ్రామ కాపురస్థురాలు శ్రీ చెన్నారెడ్డి పెంటారెడ్డిగారి భార్య లక్ష్మమ్మ శ్రీ దేవస్థానములో కళ్యాణమంటపం కైంకర్యం– రూ 1500–00

లేగుంటపాడు గ్రామం కాపురస్థుడు శ్రీ దేవరం వర్మర శేషురెడ్డిగారు వారి భార్య రమణమ్మ జ్ఞాపకార్థం ద్వార గోపురం కైంకర్యం– రూ 1000–00

ఇంకా విరాళములిచ్చిన భక్తవరేణ్యుల పేర్లున్నూ– ఇస్తానని వాగ్దత్తంచేసిన భక్తవరేణ్యుల పేర్లున్నూ విశదముగా తెల్పబడును.

నాగిరెడ్డి సీతారామిరెడ్డి.
లేగుంటపాడు.

కావలి డి॥ ము॥ కోర్టులో
O. S. 314-71
శ్రీ వెంకటరమణా చేనేత వస్త్రాలయం భాగస్థులు అమలా కొండయ్య వగైరా
—వాదులు
గోపిశెట్టి లింగయ్య —ప్రతివాది
ప్రతివాదికి దావానోటీసు—
యీ నంబరున వాదులు సదరు లావాదేవీ లెఖ బాకీకి దావా వేసినందుకు నీకు దావా నోటీసుల గాను 18-12-71 తేది వాయిదా వేసినారు. ఆ రోజు పగలు 10 గంటలకు కోర్టుకు హాజరై నీ అక్షేపణ ను తెలుపుకొనెది. లేని యెడల నీ పరోక్షమున తీర్మానించెదరు.

దబ్బు. రామయ్య,
వాది అడ్వకేటు.

శివారెడ్డి పద్యాలు

నెహ్రూ

జాతీయ నాయకోత్తమ!
మోతీలాల్ నోముపంట, మోహనరూపా!
పూతచరిత్రా నెహ్రూ!
చేతులుముకళించి నీకు చేతు నమస్సుల్.

భోగానికి నిక్షేపము,
త్యాగానికి పుట్టినిల్లు, కాముననూనా
యోగానికి, ఆదర్శము
నీగాథ పవిత్రమోయి నెహ్రూభాయీ!

కన్నా వీను చరిత్రము,
విన్నా సిద్ధార్థగాథ వేయిమడుగుల
ఖ్యాన్నతమై నీదగు నే
వన్నెట ప్రఖ్యాతిగాంచెనయ్యానెహ్రూ!

నీదు పాలనంలో నిద్రాణమౌజాతి
కనులువిప్పె నూత్న కాంతులీనె
పుణ్యభారతమ్ము పులకించిపొయ్యింది
ప్రకృతికాంత నెహ్రూ పరమపురుష!

యాహ్యాఖాన్

పుణ్యభూమిమాది, పుట్టింది ఇచ్చోట
వేదరాశి, ఋషులు వెలసినారు
మైలుపడును నీవు కాలూన సరిహద్దు
భారడల్లా వద్దు పోరుమనకు.

మాకు మీకు లడాయ్‌పెట్టి మధ్యవేరి
నవ్వుకుంటాయి నీగొంతు నలుపుతాయి
పొరుగుదేశాలు నష్టేట షట్టిముంచు
తాయి,వెకపోకుయహ్యాఖానతప్పటకుగు.

అమెరికన్లు నీకు ఆత్మీయులౌ గారు,
కానెకారు ఫ్రెండ్సు చీనివారు,
భారతీయులు నీకు బద్ధ శత్రువులు యే
నాడుగారు నీకు నట్టులాటు.

బానెడు బెత్తెడుమానిని
భానా మాతోటి దిగితి కయ్యంబునకున్
క్షీణదశ నేడు పాకి
స్థానానికి కెన్నుకట్టి సార్థకమేమీ?

పారబట్ట నీవు పల్నాటి చారిత్ర?
కన్నడ కృష్ణరాయ విజయ లేరి?
అన్ని తెలిసి నీవు అడుగేసితయ్యయ్యొ
వప్పులోన పాక్ ప్రభువు ఖాన!

ఎంత జెప్పి బుజ్జెక్కెదిగాపోదు
చెవికిరాదు హితవు చేదునీకు
మరణవ్యాధి దీర్చమాన్ప సాధ్యంగాదు
మందులిచ్చి, పోదు మంత్రమేస్తే!

గూడూరు మణిమాల

అమ్మా సుందరమణీ! సాం
గమ్ముగ నెమరేశ కొంత గానముజేశా
కమ్మని నీమణిసూక్తులు
మమ్మానందాబ్ధిదేల్చి మైమరపించెన్.

పారె వరదలయ్యి, ప్రవహించె నదులయ్యి
కాల్వలయ్యి నీదు కంటినీరు
చిన్న వున్న భక్త సంకీర్తనమె భక్తి
ముక్తిదాయకమ్ము ముదితలకును.

ఇంజనీరుగారు!

విద్యమెట్టి యెత్తి వీజారినీజారి
భూమిగొన్న మేనమామవద్ద
కలువుదియ్యబల్ల, కట్టబల్లానీళ్లు
నారుదీసకొట్టి నాటబల్ల?

పైనమబ్బులేస్తె పతివెర్య్యవలసిందె
దినుకుబడితెయుండ చెప్పుబల్ల
యింజనీరుగారు! ఎన్నాళ్లు యీబాధ?
కలిని కనికరించు కలుజొపెట్టు.

డాక్టర్ జయప్రద నిమ్మరసం

నిమ్మరసముతోటి నిండుదు యీపొట్ట?
త్రాగబోతుగాదు తమకు తెలుసు,
నాటుపురము కలికి నారింజ రసమేల?
వెళ్లి డాక్టరమ్మ! చేదు విషము!

లోకవృత్తం

(3 వ పేజీకొరవ)

అందువలన ఈ ప్రసంగ భాగంలోని మొదటి వాక్యం నీరసమైపోయింది. మిగిలిన విషయాలలో ఎవరిమీద ప్రయోగాలు చేసిందీ తెలుస్తూనే వున్నది.

ఆటుపిమ్మట: "ఆఫ్రికా ప్రజలు వలస తత్వాన్ని ఎదిరించి పోరాడే సమరానికి మా అండ." దీనిపైవ్యాఖ్య అవసరంలేదు.

అణుశక్తిగల శస్త్రాలు: ఈ శస్త్రాలు లేని రాజ్యాలను వదలి ఈ శాస్త్రాలు గలిగివున్న రాజ్యాంతో కలిసి నిరాయుధీకరణ చర్చలనబడే వాటిలో మేము పాల్గొనము. ఈ శస్త్రాలలో కొన్ని రాజ్యాల గుత్తను మేము బ్రద్దలు చేసినాము. స్వీయ రక్షణకై అట్టి శస్త్రాలను చేసినాము."

ఆఖరున చెప్పిన ఈమాట బాగావుంది. "అన్ని దేశాలు కలిసి ప్రపంచ వ్యవహారాలను దిద్దవలెను. పెద్దరాజ్యాల పన్నాగాలు సాగకూడదు."

ఇంతేగాక, తన సీమ మూడవ ప్రపంచమైన ఆఫ్రోసియా (లాటిన్ అమెరికా) భాగానికి చెందినదనీ, అదీ వెనుకబడిన ప్రాంతమేననీ చైనా ప్రతినిధి వల్కడం ముదావహం.

తన సీమ ఆర్థిక సాయానికి షరతులుండవనీ, పేదరాశైనందున ఎక్కువ సాయం చేయలేదని ఆ ప్రతినిధి అనడం కూడా బాగానేవుంది.

ఆర్థికంగానేగాక, సభ్యసమాజంలోనూ, విప్లవ సంకేతాలను గుర్తించడంలోనూ చైనా వెనకబడిపోయింది. ఇది పెద్దలోపం.

మున్ముందు ఈ లోపాన్ని మావో–చౌ ఎన్‌లాయ్ జంట నాయకత్వం సరిదిద్ది ప్రపంచంలో చైనాను ఒక అభ్యుదయ శక్తిగా సిద్ధం చేస్తుందని ఆశావాదులు భావిస్తున్నారు.

దీనితో మనకేమీ తగాదాలేదు కాని మెళకువ అవసరం. రష్యాతో స్పెషల్ బాంధవ్యం లేకుంటే మనకు ఎడవని పరిస్థితి వచ్చింది. ఆ బాంధవ్యం చైనాకు కంటకంగాకుండా కడుపుమంట పుట్టించకుండా చేసుకోవలెను.

• • •

చైనా తర్వాత మనం శ్రద్ధవహించవలసింది పాక్ సీమతో. దానికీ మనకూ బాంగ్లాదేశ్ మూలాన తెగతెంపులై పోతున్నది. ఇంత కుమును పే విరసంగా వుండెను. ఇప్పుడది ఓకసమై పోయింది.

సరిహద్దులలో యుద్ధ చర్యలు జరుగుతున్నవి. పెద్దరాజ్యాలు – ప్రపంచ సంస్థ పరిష్కారం కోసం సాయపడవలసిందని మన ప్రధానిని కోరినవి. బాంగ్లాదేశ్ ప్రజల ఆకాంక్షను గుర్తించే పరిష్కారమైతే తన సాయం వుండగలదని ఆమె చెప్పింది. ఐతే పరిష్కారమో లేక యుద్ధమో సమస్యను తేల్చివేస్తుంది. శుభం.

కాని ఈ బాంగ్లాదేశ్ విషయంలో మాకు కలిగిన ఖేదం ఎక్కడంటే, అంత బ్రహ్మాండమైన ప్రజాయుద్ధం ఆగడ్డన సాగితే, పెద్దరాజ్యాలు–పాశ్చాత్య రాజ్యాలు చాలా కాలం కండ్లు మూసుకున్నందుకు మాకు విచారంలేదు గాని, మన దేశంలో ఒక పొంగువలె బాంగ్లాదేశ్ ఆవేశం విజృంభించి రావడం, కవులు ఆ సమరాన్ని గూర్చి రచించడం, దానిని జనం గానం చేయడం, ఊరూరా వాడ వాడలలో బుర్రకథలు నేతాజీ కథలు చెప్పినట్లు చెప్పడం సంభవం కాలేదు.

మన ప్రభుత్వం – మన మిలిటరీ ముఖ్యంగా ఇందులో కల్పించుకున్నవి. ప్రజలంతా ఒక విశాలమైన సహాసంఘం క్రింద చేరా ప్రేక్షకులుగా పరిగణించబడినారు. పార్టీలన్నీ బాంగ్లాదేశ్ విమోచన సమరాన్ని బలపరచినవిగాని ఇంకా ఎక్కువ సమైక్యదృష్టితో దానిగూర్చి దేశంలో ప్రచారం చేయవలసివుండిరి. ఆ బాంగ్లా ప్రభావాన, ఈ బాంగ్లాలో నూతన తేజస్సు రాలేదు; జాతీయ ధర్మానుష్ఠాన కర్తవ్యంకోసం 'అంతర్యుద్ధాన్ని' అవివేయడం జరగలేదు; అది దండనీతి మార్గాన అణచివేయబడినది.

మార్క్సిస్టులు పునరాలోచించి పథకాన్ని వేసివుంటే రెండు బాంగ్లాలు, దేశం మొత్తం వారి ముందడుగును హర్షించేది. వారికి పాతపద్ధతిపోయి కొత్తమార్గం దొరికేది. జాతీయ జీవన ప్రవంతిలో వారికి గౌరవపూర్వకమైన స్థానం లభించేది. అటువంటి పరిణామంలేదు. దేశం మొత్తంమీద ఏ పార్టీగానీ బాంగ్లాదేశ్ ఉద్యమంవలన నేర్చుకోవలసినన్ని పాఠాలు నేర్చుకోలేదు. ఇది విచారకరం.

మున్ముందైనా నేర్చుకోకతప్పదు. మన ప్లానింగుకు–నిర్మాణ కార్యక్రమానికి– ఆ పొంగు అవసరం. స్వరాజ్య సమరంలో చూపిన ఉత్సాహంకంటె అధికమైనఉత్సాహాన్ని ప్రదర్శించి దేశాన్ని పునర్నిర్మాణం చేసి శక్తివంతంగా చేసుకోవలసివున్నది.

• • •

మనమీ సమీక్షను చైనా ప్రతినిధి ప్రపంచసంస్థలో పలికినవాక్యాలతో ఆరంభించాము. అందులోని ఒకవాక్యం: "విప్లవం చరిత్రలో తిరుగులేనిపాత్రను వహిస్తుంది." ఆవాక్యం విని థాయ్‌లాండ్ నాయకుడు ఫీల్డ్‌మార్షల్ థానోమ్ కిత్తికచోర్ణుకు భీతిజెంది పార్లమెంటును రద్దు చేసి సర్వాధికారి ఐనాడు. ఆర్మీ అండ వున్నంతకాలం బాధలేదు. ఇంతపని ఎందుకు చేశావయా అంటే తన దేశంలోని మూడుకోట్ల పదిలక్షల జనాభాలో ముప్పై లక్షలమంది, రమారమి పదవభాగం చైనా వారు; వీరిదృష్టి చైనా నడిగడ్డలోవుండే ప్రభుత్వంమీద వుంటుంది; మావో చైనాతో సంబంధాలను వృద్ధిచేసుకోవలెననీ ముఖ్యంగా వ్యాపార బాంధవ్యాన్ని పెంపు చేసుకోవలెననీ వీరికోరిక; ప్రస్తుతం కమ్యూనిస్టు దేశాలతో వ్యాపారాన్ని నిషేధించే శాసనం దేశంలో అమల్లోవున్నది; ఈచైనా వారికి వ్యాపారనైపుణ్యంగాక చైనా కమ్యూనిస్టు ధోరణి కూడా పట్టుబడితే ఏమవుతుందో?; అందువలన జాగ్రత్త పడుతున్నానని థానోమ్ తెలియజేశాడు.

ఈ విచిత్రమైన పరిణామ ప్రభావాన్ని శ్రద్ధతో గమనించవలసి యున్నది. లావోస్, ద. వియత్నాం, కంబోడియా సీమలు థాయ్‌లాండ్ పొరుగుదేశాలు. కంబోడియాలో సింహానాయకుడు మళ్లీ ప్రవేశిస్తే, అమెరికన్ బలం ద. వియత్నాంలో తరిగిపోతే, లావోస్‌లో ఎర్రశక్తి బలపడితే థాయ్‌లాండ్ ఏ విధంగా సంచరిస్తుందో చూడవలసి యున్నది.

వారం...వారం

(3 వ పేజీకొరవ)

సోషలిస్టుఫోరం మళ్ళీ ఆయన (నందా) అధ్యక్ష్యంలో జరిగేటట్లుచూడండి. ఆ ఫోరం ద్వారా సోషలిస్టు పార్టీతో సంప్రదింపులు జరిపి, సాధ్యమైనంతవరకు ఇందిరా కాంగ్రెస్ పార్టీ, సోషలిస్టుపార్టీ కలిసి కృషి చేసేటట్లు ఆయన చూడగలడు.

ప్రధానమంత్రి ప్రభుత్వానికీ, నందావంటి సోషలిస్టు సుగుణమణి పార్టీ నిర్మాణానికీ పెద్దలుగావుండి నడిపితే దేశం ఉన్నతస్థాయిని చేరగలదు. కాంగ్రెస్ అధ్యక్షుడుగా సంజీవయ్య, సోషలిస్టుఫోరం సంచాలకముఖ్యుడుగా నందా, సర్కార్ నడపడిత్తె ఇందిరాగాంధీ– ఈ మూర్తిత్రయం నిర్విరామంగాకృషిచేస్తేనే దేశంలో ఏమైనా స్థిరంగావుండేది.

పాలించేపార్టీ గట్టిగా వుంటేనే దానిని సవాల్‌చేసే ప్రతిపక్షాలుకూడా బలంగా వుండేది. ఈ సత్యాన్ని అందరు గుర్తెరుగడం మంచిది.

• • •

నెహ్రూ జయంతి సమయంలో ముఖ్యంగా చర్చించవలసింది పైసంగతులే. గాంధీజీ సహాయంచేసిన నైతికశక్తితో ఆధునిక భారత నిర్మాణానికి నెహ్రూ పూనుకున్నారు. ఆ నిర్మాణంలోని పెద్దలోపాన్ని ఇప్పుడు పూరించవలసియున్నది.

తన ఆశయాలకు విరుద్ధమైనవారిని తన సంస్థలోనుండి నెహ్రూ తొలగించలేకపోయినాడు. తన పవర్‌మీదకు దిసురు తెచ్చే 'కుట' ను కనిపెట్టి కామరాజీయం చేశాడు. కాని సంస్థకే అధికిత్స అవసరమై వుండెను. శస్త్రచికిత్స చేసేవాడో ఏమోగాని మనకాయన దక్కలేదు. ఇక నెహ్రూపుత్రికకే వచ్చిపడింది ఆ పరీక్ష.

నెహ్రూ నిర్మాణాన్ని పదికాలాలపాటు నిల్పి, దానిని ఇంకా శక్తివంతంగా సాగించవలెనంటే నెహ్రూపుత్రిక తన తండ్రి చేయకుండా వదలిన పనిని పూర్తిచేయవలసివున్నది. ఈమెకంటె అధికారం, యోగ్యత ఈ పని చేయడానికి ఇంకొకరికిలేదు. ఆ పనికి ఈమె పూనుకుంటేనే చంద్రశేఖర్, చంద్రజిత్ యాదవ్ ఇత్యాదులు ఈమెకు వుపకరించేది.

రామరాజ్, రామసుభాగ్‌సింగ్, మహావీరత్యాగి, సాదిక్ ఆలీ, రవీంద్రవర్మలు కూడా కలిసివస్తే ఇంకా ఎంతో మంచిది. వీరితో విరోధం దేనికింకా? వీరంతా నందా భాయికి తోడ్పడతామంటే మొరార్జీ కాదంటాడా? ఇక మొరార్జీ సంగతా? దేశానికి అవసరం కలిగినపుడు ప్రాణం ఇవ్వడానికి ఇప్పటికీ ఆయన వెనుకాడడు. అటువంటి అవసరంలో మనకాయన అండదండలు వుండనేవుంటవి.

కొంచెందూరదృష్టితో ప్రధానిప్రవర్తిస్తే కేవలం దాహమైనకర్మాత బావి తవ్వుకొవలసిన పనివుండదు.

జమీన్‌రైతు

సంవత్సరం చందా	రు. 15–00
6 మాసములకు	రు. 8–00
విడిప్రతి	రు. 0–20

పంచాంగం

గురుమూఢమి

నవంబరు 25 తేది మొదలు డిశంబరు 24 తేదీవరకు గురుమూఢమి. ఇందు శుభకార్యములు చేయరాదు.

అనూరాధకార్తె

డిశంబరు 3 తేది మధ్యాహ్నం గం. 12–33 నిమిషములవరకు అనూరాధకార్తె యుండును. ఇందు ఖండవృష్టి.

కుజ శని వీక్షణం

డిశంబరువరకు కుజ శనులు పరస్పర చతుర్థ దశమ విశేష వీక్షణంవలన దేశం సర్వత్రా విశేష కలహ ప్రకోపితములు.

నవంబరు తిథులు

27 శని దశమి రా. 1–09 గం. వ.
28 ఆది ఏకాదశి రా. 10–40 ,,
29 సోమ ద్వాదశి రా. 8–06 ,,
30 మంగళ
త్రయోదశి సా. 5–37 ,,
హనుమద్వ్రతం.

డిశంబరు తిథులు

1. బుధ చతుర్దశి మ. 3–16 ,,
దత్తాత్రేయజయంతి.
2. గురు పూర్ణిమ మ. 1–09 ,,
3. శుక్ర
కృష్ణపాడ్యమి మ. 11–24 ,,

—నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి.

ఘంటసాల సంగీత యాత్ర

ఘంటసాల తన బృందంతో విదేశ యాత్రకు బయలుదేరి వెళ్ళిన సంగతి మీకు తెలుసు. అక్టోబరు 7 తేదీన విమానంలో బెంగుళూరుద్వారా బొంబయికి చేరారు. బొంబయిలోని ఆంధ్రులు ఆయనకు విమానాశ్రయంలో స్వాగతమిచ్చారు.

అక్టోబరు 8 తేది ఉదయానికి పశ్చిమ జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్ చేరారు. ఆరోజు అక్కడి విశేషాలన్నింటినీ చూచి, మర్నాడు గాట్టింజన్‌లోని యూనివర్శిటీకి చేరారు. ఆ యూనివర్శిటీలోని భారతీయ విద్యార్థులు ఘనసన్మానం ఏర్పాటుచేశారు.

10 తేదీన శ్రీ డి. శ్రీధరబాబు అనే ఆయన ఎమ్మెస్టీ ఇంటర్నేషనల్ తరఫున బ్రహ్మాండమైన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. దాదాపు వేయిమంది ప్రేక్షకుల సమక్షంలో ఘంటసాల మూడుగంటసేపు మన లలితసంగీతం, జానపదగేయాలు, కర్ణాటక సంగీతం వినిపించి ముగ్ధుల్ని చేశారు. ప్రేక్షకుల్లో నూటికి తొంభైమంది పైగా జర్మను దేశస్థులే. ఆ ప్రేక్షకుల్ని చూస్తుంటే ఘంటసాలే తన్మయులైనారట. ప్రేక్షకులు ఆయన గాన మాధుర్యానికి పరవశులైపోవటం చూచి, 'ఏమి టి, వీరింత సమ్మోహితులవుతున్నారు? ఆ మహత్మ్యం

కొలను
బ్రహ్మానందరావు

నా గొంతులో వుందా? సంగీతంలోవుందా? భాషలోవుందా?' అని సంశయం కలిగిందట, ఘంటసాలకు. ఆ ప్రేక్షకులు అంత ఇదిగా పరవశమొందుటకు సంగీతం, దానిలోని రాగ, తాళ, లయ, వీటన్నిటికీ తోడు తనగొంతు కారణమై వుంటుందని ఘంటసాల అంచనావేసుకున్నారు! ప్రతిరాగము, భావమూ జర్మనుల హృదయాలను కదిలించివేశాయి. కాబట్టే వాళ్లూ తలలూపారు. ఆఖరులో 'రఘుపతిరాఘవ రాజారాం' 'హరేరామ హరేకృష్ణ' పాడుతుంటే ప్రేక్షకులందరూ భజనచేయటం ప్రారంభించారు. తాను గానంచేయటం పూర్తి అయినాకూడా, యింకా వారు భజన చేస్తున్నారంటే వారెంతగా లీనమైపోయారో!

ఆ నగరం మేయరు ఘంటసాలను అభినందించి, కొన్ని నవనిర్లనుకూడా బహూకరించారు. కచేరీకాగానే, ప్రేక్షకులు వేదిక మీదకువచ్చి తనను అభినందిస్తుంటే ఘంటసాల చెప్పరాని ఆనందాన్ని పొందారట!

ప్రేక్షకులు "మళ్ళీ ఎప్పుడొస్తారు ఈ దేశానికి? మీరు మళ్ళీ పాడాలి" అని ఒకటే అహ్వానలు!

ఫ్రాంక్‌ఫర్ట్‌నుంచి బయలుదేరుతుంటే విమానాశ్రయానికి అనేకమంది వచ్చి వీడ్కోలిచ్చారు.

తన విదేశ యాత్రలోని ప్రథమ మెట్టుయింత విజయవంతంగా జరిగినందుకు ఘంటసాలకు మరింత ఉత్సాహం కల్గిందట.

పశ్చిమ జర్మని నుంచి రెండో మజిలీ లండన్. లండన్ విమానాశ్రయంలో దిగగానే, అక్కడ కాపురం ఉంటున్న మన టంగుటూరి సూర్యకుమారి, ఇతర మిత్రులు స్వాగతాన్నిచ్చారు. ఆరోజు ఊరంతా చూసి, మర్నాడు సూర్యకుమారి నడుపుతున్న నాట్య శిక్షణాలయంలో ఒక చిన్న సమావేశం ఏర్పాటయింది. ఆ సమావేశానికి లండన్‌లోని ప్రముఖ సంగీత



విద్వాంసులెందరో వచ్చారు. వారి సమక్షంలో ఘంటసాల గానంచేసి, వారి మెప్పునకూడా పొందారు. ఫ్రాంక్‌ఫర్ట్‌లో వలె యిక్కడకూడా టైం సంగతి అందరూ మరచిపోయారు.

లండన్‌నుంచి 13వ తేది మధ్యాహ్నానికి న్యూయార్కులోని కెన్నడీ విమానాశ్రయంలో దిగారు. అక్కడి తెలుగు లిటరరీ అండ్ కల్చరల్ అసోసియేషన్ వారు ఘన స్వాగతాన్నిచ్చారు. ఆరోజునుంచి నవంబరు 1 తేది వరకూ ఒకటే ప్రోగ్రాములు; అమెరికా, కెనడాలతో సహా దాదాపు పదివేల మైళ్ళు ప్రయాణం చేసి ఉంటారు.

తెలుగు సంఘం వారు పకడ్బందీగా ప్రోగ్రాములను ఏర్పాటు చేశారు. న్యూయార్క్, వాషింగ్టన్, లాస్‌ఏంజెల్స్, శాన్‌ఫ్రాన్సిస్కో, డెట్రాయిట్, చికాగో, టోరంటో, బోస్టన్, యునైటెడ్‌నేషన్స్, సిరాకాస్‌లలో ప్రోగ్రాములు జరిగాయి.

ఈ పట్టణాల్లో విదేశీయులకన్నా, భారతీయులే ఎక్కువగా కచేరీలకు వచ్చారు. విదేశీయులు కూడా ఓపిగ్గా అంతసేపు కూర్చోటం ఆశ్చర్యాన్ని కలిగించింది. వాళ్ల ఉత్సాహాన్ని చూస్తుంటే ఆయన కెంతో బలం కలిగేదట.

తెలుగు సంఘం వారు చేసిన ఏర్పాట్లు, పంక్చువాలిటీ చూస్తుంటే ఆశ్చర్యం కలిగిందట. వారి అతిథి సత్కారాలుకూడా అంతే. వారే ఘంటసాల బృందానికి నయాగరా జలపాతాలు, డిస్నీలాండ్ మొదలైన వింతలెన్నో చూపించారు.

ఉత్తరఅమెరికానందర్శించిన దివ్యంగా అక్కడ 'గోల్డన్ రికార్డ్' ఫంక్షన్ ఏర్పాటు చేశారు. ఘంటసాల పాటలను రికార్డు చేశారు. ఆఖరురోజున సన్మానం జరిపి దుశ్శాలువలు బహూకరించారు. యునైటెడ్ నేషన్స్‌లో ఘంటసాల గానం చేసి, యునైటెడ్ నేషన్స్ శాంతిపతకాన్ని పొందారు.

ఈ ప్రోగ్రాములన్నింటిలో ఘంటసాల మాత్రమే పాడటం కాకుండా, జనార్దన్ సితార్, నంబాడయ్య మురళీ గానంకూడా చేయించారాయన. జవిగాళ వేణుమాధవ్ మిమిక్రీకూడా ఏర్పాటుచేశారు.

పదిమంది ఆర్కెస్ట్రా బృందంతో ఒక భారతీయ గాయకుడు విదేశయాత్ర చేయటం యిదే మొదలు. ఈ అమెరికా యాత్రకు ముఖ్యంగా సహకరించి, అక్కడ భారీ ఎత్తున ఏర్పాట్లు చేయటంలో శ్రీయుతులు టి. ఎ. నరసింహారావు, ఆర్. ఆర్. పాలంకి, టి. నారాయణరావు, రామదాసు, శ్రీమతి లక్ష్మీబులును ఎంతో తోడ్పడ్డారు.

న్యూయార్క్‌నుంచి పారిస్ వచ్చారు. అక్కడ రెండురోజులు వింతలు విశేషాలు చూచారు. పారిస్‌లో ప్రోగ్రాంలు ఏమీలేవు.

ఇక తుదిప్రోగ్రాం కువాయిత్‌లో జరగవలసింది. నవంబరు 5 తేదికి అక్కడ ఎన్నో ఏర్పాట్లు చేశారు. కాని పారిస్‌నుంచి బీరూట్ విమానం విపరీతంగా మంచు పట్టటంవల్ల బయలుదేరటం ఆలస్యమవటంతో అక్కడ ప్రోగ్రాం క్యాన్సిల్ అయింది. కువాయిత్‌లో ప్రోగ్రాం ఏర్పాటుచేసిన శ్రీ డి. ఎన్. లింగంగారు చాలా నిరుత్సాహపడ్డారు. ఇంకోసారి ఈ ప్రోగ్రాంలో పాల్గొంటామని ఘంటసాల చెప్పారు.

5 తేది కువాయిత్ నుంచి బయలుదేరి 6 తేది మధ్యాహ్నానికి మద్రాసు చేరింది ఘంటసాల బృందం.

తన పర్యటనల విశేషాలను తెలియచేసేందుకు ఘంటసాల ఈనెల 18 వ తేదీ సాయంకాలం పత్రికా ప్రతినిధుల సమావేశాన్ని ఏర్పాటు చేసి కమ్మని విందు భోజనంకూడా పెట్టారు.



కాళహస్తివాసి డాక్టరు సి. వెంకటశేషయ్య, నెల్లూరులో హజూర్ సిరస్తదారుగా పనిచేసి, ప్రస్తుతం నరసారావుపేట డిప్టీకలెక్టరుగానున్న శ్రీ ఎస్. నాగభూషణరావు కుమార్తె, చింతవరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డాక్టరు రాజశ్రీ. వీరి వివాహం గత 22 తేది నరసారావుపేటలో జరిగింది.

ప్రశ్నోత్తరావళి

జయరామారావు — నెల్లూరు

ప్ర: మద్రాసు ఫిలిం ఇన్స్‌టిట్యూట్‌కు యెప్పుడు దరఖాస్తులు పెట్టుకోవాలి? చిరునామా చెప్తారా?

జ: ఫిలిం ఇన్స్‌టిట్యూట్, అడయార్, మద్రాసు-20కి వ్రాసి వివరాలు తెలుసుకోండి.

యం. సుబ్బారావు — నెల్లూరు

ప్ర: 'రామాలయం' చిత్రానికి సంగీతం ఘంటసాల, నేపథ్యం రాజేశ్వరరావు అన్నారు. ఎందుచేత?

జ: పాటల బాణీ న్నీ ఘంటసాల కట్టి, రికార్డు చేశారు. రీరికార్డింగ్ సమయానికి ఆయన విదేశపర్యటనకు వెళ్ళారు—ఆ పని రాజేశ్వరరావుకు అప్పగించి! అందుకని ఇద్దరి పేర్లూ వేశారు.

గోవిందరావు — సింగరాయకొండ

ప్ర: 'నిండు దంపతులు' విడుదల సమయంలో ఆ చిత్ర నిర్మాత మళ్ళీ యన్. టి. రామారావు కథానాయకుడుగా ఒక చిత్రం నిర్మిస్తానని అన్నారు. ఆచిత్రం పేరు?

జ: 'మాయాబజారు' రంగుల్లో తీస్తామన్నారు; కానీ అది యిప్పట్లో జరిగేదికాదు.

కె. మాల్యాద్రి — కావలి

ప్ర: నటుడు కృష్ణ, 'అగ్నిపరీక్ష'లో నటించిన మోహన్‌కృష్ణ, నిర్మాత జి. ఆదిశేషగిరిరావు అన్నదమ్ములా? కృష్ణ పూర్తి పేరేమిటి?

జ: అవును. కృష్ణమూర్తి.

కె. వెంకటేశ్వర్లు — నెల్లూరు

ప్ర: నాగేశ్వరరావు మదిర, మానినిలతో తెరపై దర్శనమిస్తే, కనకవర్షమేనని 'ప్రేమనగర్' నిరూపించిందనుకుంటాను. ఏమంటారు?

జ: 'శ్రీమంతుడు', 'రంగేళీరాజా' మాటయేమిటంటాను!

వెంకటసుబ్బయ్య — మేనకూరు

ప్ర: నటుడు ప్రభాకరరెడ్డి ఏంతవరకూ చదువుకొన్నాడు?

జ: ఎం. బి., బి. యస్.

యల్. సుధాకరరెడ్డి — కావలి

ప్ర: సినిమారేట్లు యెక్కువకావటంవల్ల పేద ప్రజలు గుల్లయిపోతున్నారని, నటుల సంఖ్య పెరిగితేతప్ప సినిమారేట్లు తగ్గవని మంత్రి మూర్తిరాజు అన్నారు. నిజమేనంటారా?

జ: ఆరెంటికీ సంబంధమేలేదు. మంత్రిగారిని సినిమాలమీద పన్ను తగ్గించమనండి!

> **ప్రశ్నోత్తరాలు**
>
> పాఠకుల ప్రశ్నలను ఈ క్రింది అడ్రసుకు పంపాలె
>
> **కొలను బ్రహ్మానందరావు,**
> 7—నాగేశ్వరరావు రోడ్డు,
> టి. నగర్, మద్రాసు—17.

ఎం. చంద్రమోహన్ — నెల్లూరు

ప్ర: 'ఇలవేలుపు'లో 'చల్లనిరాజా ఓ చందమామా' పాడింది సంగీత దర్శకుడు దక్షిణామూర్తేనా?


జ: అవును.

ఏ. బాబు — నెల్లూరు

ప్ర: 'అదృష్టవంతుడు'లో రైలుమీద ఫీట్ చేసినందుకు అందరూ నాగేశ్వరరావును మెచ్చుకొన్నారు. మరి ఆనందమోహన్ మాత్రం చేయలేదా? అతనెందుకు మెచ్చుకోరు?

జ: అదేకాబోలు మోజు!

—కొరవ 10 వ పేజీలో



ఆల్విటాల్
రక్తవృద్ధినిరముకుబలమునిచ్చుటానిక్
స్ప్రైటోన్
స్త్రీలముప్పు గర్భాశయవ్యాధులకుశ్రేష్ఠమైనది
డైబిటాల్
మధుమేహము అతిమూత్రమునకుమంచిది
రోజలాక్స
మలబద్ధకము పోగొట్టును

నొప్పులకు, జలుబులకు
బాలాజీ బ్రాండు
బామాయిలును
ఎల్లప్పుడు వాడండి.
అన్ని ఫ్యాన్సీషాపులలోను దొరకును.

కుప్పం డి॥ ము॥ కోర్టులో

O. E. P. 119/69 O. S. 345/67
Thirupathur D. M. C.

యస్. షణ్ముగ మొదలియార్- —వాది (డి. హో.)

1. నల్లాపురి అనే కుంజనదలా అనే వెంకట బోయలా, 2. కూసివదలా అనే రామ బోయలా —ప్రతివాదులు (జె. డి లు.)

పై నెంబరులో వాది డిక్రీబాపత్తు రాబట్టు నిమిత్తం రెండవ జె. డి. అర్. అయిన కూసివదలా అనే రామబోయలాకు చెందిన షెడ్యూలు దాఖలా అస్తిని పై కోర్టువారి యెదుట 28-12-71 తేది ఉ॥ 10-30గం॥ లగాయితు వేలం వేయబడును. తదితర విషయములు, వాది అడ్వకేటు ఆఫీసులోగాని, కోర్టులోగాని తెలిసికొనవచ్చును.

షెడ్యూలు : చిత్తూరు రెవిన్యూ డిస్ట్రిక్టు కుప్పం సబ్ డిస్ట్రిక్టు, కుప్పం తాలూకా నలగాంపల్లెగ్రామములో రెండవ ప్రతివాది కూసివదలా అనే రామబోయనికి చెంది అతని స్వాధీన అనుభవములో యుండు భూమి వివరం: సర్వే నెం 78/5 నంజ, విస్తీర్ణము 0-67 సెంట్లు, 0-271 హెక్టారులు పూరా. పై అయిటముపైన ఎట్టి తగాదాలులేవు.

కోర్టువారి మతింపు : రూ 2500

—పి. గురునాథం,
వాది అడ్వకేటు.

కోవెలకుంట్ల డి. ము. కోర్టులో

E. P. 54/70 O. S. 51/65

రైక పాపమ్మ. -డి. హో.
తురక యిమాంహుసేని. -జె. డి

ప్రతివాది తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా అస్తి పై కోర్టువారి యెదుట 3-12-71 తేదిన వేలం వేయబడును. కావలసినవారు పై కోర్టులో ఆదినం పగలు పదిగంటలకు హాజరుకావలసినది.

షెడ్యూలు : కర్నూలు డి॥ అవుకు సబ్ డిస్ట్రిక్టు అకుమల్లగ్రామం పొలంలోని జె.డి. భూమి: సర్వేనెం 607, విస్తీర్ణం 3-85 సెంట్లు, శిస్తు రు 2-25, పేరు అల్వకొండ బావితోట.

—వై. రామమోహనరెడ్డి.
అడ్వకేటు.

పసిరికలు-
-కామెర్లు
భయపడపనిలేదు
డాక్టర్ సి. రామయ్యంగార్
రంగనాయకులపేట - నెల్లూరు.

నవంబరు 19 జన్మదిన సందర్భంలో

తానె భారతిగ మారెను!

దాశరథి

వీరనారి మన ఇందిర
విజయ శంఖ మూదిందిరా!
పేదల భారత భూమిపై
విప్లవమే తెచ్చిందిరా!

నవతా చిహ్నం ఇందిర
సమతా గమ్యం ఇందిర
ధనికుల ఆటలు సాగనీయని
జనతా బంధువు ఇందిర

రాజుల భుజాను దులిపెరా
రైతును రాజుగ నిలిపెరా
ధన స్వామ్యమును త్రుంచెరా
జన స్వామ్యమును పెంచెరా!

సమైక్య భారత ధాత్రికై
సతతం పోరాడిందిరా
భారతదేశం గౌరవం
వసుధను కాపాడిందిరా

ఝాన్సీరాణికి సోదరి
వీర రుద్రమకు నెచ్చెలి
నరకాసురునే పరిమార్చిన ఆ
ధరణి సత్యకే బాంధవి

తిరోగాములకు శత్రువురా
పురోగాములకు మిత్రమురా
కార్మిక కర్షక మధ్యతరగతి
కష్టజీవులకు ప్రాణమురా!

విశ్వశాంతికై పోరెను
యుద్ధోన్మాదుల దూరెను
ప్రగతి శక్తులతో చేరెను
తానె భారతిగ మారెను.

ఇందిర కండగ నిలవండి
ప్రజా శత్రువుల గెలవండి
సామ్యవాదమును సాధించండి
జాతికి జీవం అందించండి

అందరికేమో ఆపద
కొందరికేనా సంపద
ఈ దోపిడి ఇక సాగదు
కాలచక్రమిక ఆగదు.

సామ్యవాదమే గమ్యము
ప్రజాస్వామ్యమే రమ్యము
రక్తపాతమూ హింసావాదం
లేని విప్లవమే భావ్యం

కోట్ల ప్రజలము మనమండి
ఓట్ల విలువను తెలియండి
నోట్లకు అమ్ముడు పోకండి
కత్తిపోట్లకు భయపడకండి

ఇందిర అంటే ఇండియా
ఇండియా అంటే ఇందిరా
ఇందిర తోడుగ నిలువరా
ముందుకు ముందుకు సాగరా.

—

ఆహ్వాన పత్రిక

నారపరెడ్డి

అవినీతికివాళ పుట్టినరోజు
అబద్ధాలూ, స్వార్థాలూ
వడదీయురాళ్లూ, బ్లాకుతక్కులూ
అందరూ రండి!
అధికారాలన్నీ మూటగట్టి
జన్మదిన కానుకలివ్వండి
ప్రగతిపథంలో పయనించే
ధరల నందుకోలేక
ఉపవాసవ్రత మాచరించే
డొక్కడొక్కల ఓటుకు
పయోముఖ విషకుంభంనుంచి
సోషలిస్టోపన్యాస పాయసం
దండిగా నిండుగా వడ్డించబడును
మానవతను తినిపెరిగిన నవత
నవతనారాధించి త్యాగంచచ్చి
స్వార్థం పెరిగిపోయిన యువత
పాత పెట్టుబడిదార్ల కోటను
బ్రద్దలుకొట్టి పారేస్తుంది
ప్రజాధనాన్ని ప్రభుత్వంద్వారా
చట్టబద్ధంగా; అప్పుగా నప్పుగా
కైంకర్యంజేసి ప్రగతిపథంలో
నయాపెట్టుబడిదారి భవనాలకు
యంత్రాలకు, తంత్రాలకు
పునాదిరాళ్ళు వేయబడును.
అసలు సోషలిస్టు నినాదాలందించి
ఆశావహంగా ఆనందంగా
అతిసున్నితంగా అద్భుతంగా
కార్మిక రక్తాన్నిదీసుకుని
కారుకు పెట్రోలు జేసుకుని
ప్రజాప్రాతినిధ్య ముద్రకోసం
ప్రయత్నాలకు, కుయత్నాలకు
ప్రారంభోత్సవం జరుగును.
తొమ్మిదినెలలు జీతంలేక
సోషలిజంకిని బ్రతకలేక
ముక్తిపథ మందుకొన్న
బడిపంతులు శర్మగారి ఆత్మకు
వీడ్కోలు సమర్పించబడును.
హిందీచీనీ భాయీభాయిగా
చీనీభాయీ ల్రాక్రమించుకున్న
భారత భూభాగానికి తిలోదకాలిచ్చే
మహత్తర కార్యక్రమంగూడా
ఈ శుభసమయంలో జరుగును.
ఈ శుభోత్సవ సందర్భంలో
నవయువ కవిత మారుల కవితలు
గాయకుల మనోహరగానాలు
కథన, గంధోళికళ్ళ
కపటనాటక ప్రదర్శన
కని విని ఆనందించండి
మీకీ శుభాహ్వానాన్ని
పోస్టు చేయాలనుకున్నాం
ప్రజాస్వామ్యంపైన
సోషలిజమెక్కిం్టు
అయిదు నయాపైసలెక్కి
అభ్యుదయంగా పరుగెత్తే
పోస్టుచార్జీలతో పరుగెత్తలేక
పత్రికాముఖంగా పంపామని
సామాన్యుడి సంకరించిన
సోషలిస్టు పన్నులప్రగతికి
ధరవరల అభ్యుదయానికి
అనంతకందళిత హృదయార
విందులమై విన్నవించుకుంటున్నాము.

—

ఎరువులు

(4 వ పేజీతరువాయి)

వలసివస్తున్నది. అంటే ఎకరాకు ఐదొక ఇరవై ఇరవై అయిదు రూపాయల ఖర్చన్న మాట.

ఎరువులు, మందులు ఇంతగా వాడుటకు అలవాటుపడిన రోజుల్లో, ఇంతగా వాడ వలసినఅవసరంవున్నరోజుల్లో వాటిధరలు పెరిగిపోతే, అవి కొరత ఏర్పడితే రైతు ఏమిచేయాలి? అతనికి ఎంత నష్టము? ధాన్యం ధరలు పెరగకూడదంటాము; విపరీతంగా పెరగకూడదుకూడా. కాని వ్యవసాయపు ఖర్చులు ఒక టొకటి ఎంతగా పెరిగిపోయింది ఆలోచించడంలేదు.

వ్యవసాయశాఖ కొత్త కొత్త పైర్లను ప్రవేశ పెడుతున్నది; ప్రచారం చేస్తున్నది; ప్రయోగాలు జరిపిస్తున్నది. పైరున ఒక్కి 60 ఎకా వెయ్యాలని, 160 ఎకా వెయ్యాలని నేలహో యిస్తున్నది. నత్రజని-భాస్వరం-పొటాష్ వాడి తీరాలని ప్రబోధిస్తున్నది. కాని ఎరువుల దొరక్కపోయినా, ఎరువుల ధరలు పెరిగిపోయినా, అది తనకు సంబంధించిన సమస్య కాదన్నట్లు పూరుకుంటున్నది. ఇది మంచిదికాదు. కొత్త కొత్త రకాలను ప్రవేశపెట్టడంలో చూపుతున్న శ్రద్ధను, ఉత్సాహాన్ని, ఎరువుల వగైరాలు రైతులకు పుష్కలంగా అందించుటలోకూడా చూపాలి. ప్రస్తుతం నెల్లూరులో ఏర్పడిన యూరియా, సల్ఫేట్ కొరతను, ధరల పెంపకాన్ని నివారించి; ఎరువులు తగినంతగా లభ్యంచేయుటకు, వాటిని కంట్రోలు ధరలకే అందుబాటు చేయుటకు స్థానిక వ్యవసాయ శాఖవారు చర్యలు తీసుకోవాలి. డిప్టీ డైరెక్టరుగారు ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలి. —మా వి.

—

ప్రశ్నోత్తరావళి

(9 వ పేజీతరువాయి)

గౌస్ మొహిద్దీన్ ఆత్మకూరు

ప్ర: 'దసరాబుల్లోడు'లో పద్మనాభానికి మాట్లాడేప్పుడు నత్తివుందేసత్తి, పాటపాడేప్పుడు యేమైంది?

జ: అదేమీ అసంభవంకాదు. అట్లా చాలామంది వున్నారు.

యం. లక్ష్మీనారాయణశర్మ, శివప్రసాద్ నెల్లూరు

ప్ర: 'శ్రీకృష్ణసత్య' కథ చదువుతుంటేనే అది అతుకుల బొంత అనిపిస్తూంది. ఇక చిత్రం యెలా వుండబోతుందో? పైగా ఒక్కొక్క కేంద్రంలో ఆరేసి నెలలు ఆడించాలని ఒప్పందమట-సాధ్యమేనా?

జ: ఒక్కసారిగా చిత్రంచూసి 'ఇది అతుకుల బొంతే' అని చెప్పేస్తారని, యిప్పటి నుండే ప్రేక్షకులను ప్రిపేర్ చేసి పెడుతున్నారు-కథను అర్థం చేసికొనేందుకు. ఆరునెలలు కండిషను నేనూ విన్నాను. 'గుణసుందరి కథ'కి కూడా మొదట యిలానే నిబంధనపెట్టారు. తర్వాత చిత్రం దెబ్బ తినగానే దియేటరు వారికి ముదరా యిచ్చారు. అది వ్యాపార లక్షణం!

ఖాదర్ హుస్సేన్ కావలి

ప్ర: పిస్తోళ్ళ పిక్చర్లు దాం దాం అని పేలిపోతున్నా, ఇంకా నిర్మిస్తునే వున్నారు. కారణం?

జ: పిస్తోళ్ళ పిక్చర్లకు రాలేదబ్బులు రెండు వారాల్లోనే వచ్చేస్తాయి. అదిచాలు నిర్మాతకు యింకో చిత్రం మొదలు పెట్టడానికి!

జి. వి. కృష్ణయ్య నెల్లూరు

ప్ర రామారావు, నాగేశ్వరరావు కలిసి, 'బ్రాగుబోతు', 'తిరుగుబోతు' అనే చిత్రం తీస్తారని విన్నాను. నిజమేనా?

జ: ఈ ప్రశ్న చాలామంది అడగుతున్నారు. ఆ వార్త శుద్ధ అబద్ధం; ఏప్రిల్ ఫూల్ జోక్ అయివుండాలి.

ఎం. లక్ష్మయ్య పెదకనుమళ్ల

ప్ర: 'కంచుకాగడా' నిర్మాణం మధ్యలో ఆగిపోయిందా?

జ: ఆగిపోలేదు; ఎందుచేతంటే అసలు మొదలుపెట్టనేలేదు గనుక. ప్రారంభిస్తారనే నమ్మకమూ లేదు.

డి. వి. సదాశివరావు కనిగిరి

ప్ర: రామానాయుడు సుఖంగా వ్యాపారం చేసికోడానికి నాగేశ్వరరావుతో పిక్చర్లు తీస్తున్నారని ఒకసారి మీరన్నారు. రామారావుతో తీసిన 'రాముడు-భీముడు' కంటే 'ప్రేమనగర్' బాగుందా; లేక కోట్లు ఆర్జించిందా?

జ: సుఖంగా వ్యాపారం చేసికోడానికి అన్నాను. చిత్రం బాగోగులు, డబ్బును గురించి నేను అనలేదే!

ఖాజా ఖాదర్ ఖాజా నెల్లూరు

ప్ర: దర్శకుడు కె. యస్. ప్రకాశరావు చాలా అనుభవం కలిగివుండీ, 'ప్రేమనగర్'ను అన్నిలోటుపాట్లతో తీశారేం?

జ: ఆయన అది నిర్దుష్టమైనదనే అనుకొంటున్నారు.

ఎం. హరనాథరెడ్డి నెల్లూరు

ప్ర: 'శ్రీకృష్ణసత్య'లో రామారావు రామ, కృష్ణ, రావణాసుర పాత్రలను వేస్తున్నాడా? త్రిపాత్రాభినయంచేస్తున్నాడా?

జ: మూడు పాత్రలు ధరిస్తున్నది నిజమే; కాని అది త్రిపాత్రాభినయం కాదు. మూడుపాత్రలూ ఒకే షాట్‌లో కలుసుకొనేది వుండదు.

అజిత్ కుమార్ వాకాడు

ప్ర: వాణిశ్రీకి మొట్టమొదట మంచిపేరు తెచ్చిన చిత్రం?

జ: 'మరపురానికథ'!

పి.వి. నాగేశ్వరరావు నెల్లూరు

ప్ర: తెలుగు సినిమాల్లో తల్లి, అత్త పాత్రలను ఎవరు చక్కగా పోషించగలరు?

జ: ఎలాంటి తల్లి; యెలాంటి అత్త?

యం. హరి నెల్లూరు

ప్ర: కాంతారావు నటించిన చిత్రాలు 20 రోజులైనా ఆడడంలేదు. కారణం కాంతారావా, లేక ఆ నిర్మాతల రాతా?

జ: కథరాత బాగుంటే యిద్దరి రాతా బాగుంటుంది.

యస్. సుధాకరం నెల్లూరు

ప్ర: 'ఆదిపరాశక్తి'లో యస్వీ రంగారావు దక్షుడుగా నటిస్తే, ఆంధ్రప్రభ దిన పత్రిక మహిషాసురునిగా నటించినట్లు వ్రాసిందే?

జ: రంగారావు దక్షుడుగానే నటించాడు.

—

కాకినాడ డి. ము. కోర్టులో

O. S. 664/1966 E. P. 611/1970

సున్నా సత్తిరాజు -డి. హో.
పాలిక వీరమ్మ -జె. డెటరు.

ఈ దిగువ షెడ్యూలుదాఖలా జె. డి. తాలూకు స్థిరాస్తిని పై డిక్రీబాకీ నిమిత్తం 30-11-71 తేది ఉదయం 11 గంటల లగాయతు బహిరంగముగ వేలము కాబడును. పాడుకొనవారు డిక్రీహోల్డరు అడ్వకేటువారిని కలువవలయును.

: షెడ్యూలు :

తూర్పుగోదావరిజిల్లా కాకినాడతాలూకా తి. వేమవరంగ్రామం తాలూకు పట్టానెం. 2,3 తిరాయితీ పల్లం యు 3-80 సెంట్లు (1.37 హె.) హద్దులు:-

[తూ] పుంత: [ప] ద్రయనేతికాల్వ. [ఉ] నిమ్మగడ్డ చిననారాయణ భూమి. [ద] సాగిలిభూమి. సదరు హద్దులమధ్యస్తమైన భూమిన్ని అందలి నానావిధ ఫల వృక్షములు యాటిమెంటు హక్కులు నిబిదనర్లు వగైరాలతోసహా వేలం కాబడును.

వాది కిమ్మతు రు. 6,000/-
అతినా కిమ్మతు రు. 7,600/-

-- పి. గోవిందకుమార్,
అడ్వకేటు.

చీరాల డి॥ ము॥ కోర్టులో

O. S. 33 of 1971

కొంజేటి వెంకటనరసయ్య కూనాగ వెంకటేశ్వరరావు అండ్ కం., రెప్యూటెండ్ బై మేనేజింగ్ పార్టనరు కొంజేటి వెంకటనర్సయ్య -వాది.

చిన్ని సుబ్బారావు వగయిరా -ప్రతివాద్లు.

చిన్ని సుబ్బారావు s/o సురపయ్య, గార్లపాడు, కనిగిరి డి. యం. సి. గారికి

పైనెంబరున దావానమన్సు మీకు ఎన్ని సార్లు చేసినను తీసుకోకుండా evade చేయుచున్నందున substituted సర్వీసు నిమిత్తం 15-12-71 తేదికి వాయిదా వేసినారుగనుక మీకు అక్షేపణలుండేయెడల తెలుపుకొనవలసినది. లేనిచో మీవరోక్షమందు తీర్మానించబడును.

—చెన్నుపాటి సోమయ్య,
అడ్వకేటు.

పల్లెల వార్తావళి

(5వ పేజీకొరవ)

మొదటినుండి మేము మా ఓట్లను కాంగ్రెస్‌కే తప్పకుండ ఇస్తూ వుండినాము. మా పంచాయతీ సమితి, పరిషత్ నాయకులుఇంతవరకుమాకు వీధిదీపాలుకాని, రస్తాలుకాని వేయలేదు. కాబట్టి బురదలో పొర్లాడవలసిన గతి మాకు పట్టినది. అందువల్ల పై వసతులను మాకు రెండు నెల్లలో కల్గించని ఎడల మేము ఎవ్వరికి మా ఓట్లను శాసనసభకుగాని, పంచాయతీలకుకాని ఇయ్యదలచుకోలేదు. ఇది మా నిశ్చయము''

ఈ బెదరింపు డైరెక్టర్ల పేరతోవుండనే కాని, రామయ్యగారి బెదరింపుక్రింద దీన్ని పరిగణించవచ్చు. అయితే ఇది రాజకీయమైన బెదరింపుకాదు; న్యాయమైనది. సిద్ధిపురంకాలనీ స్థాపక నిర్వాహకుడు శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య. అటువంటి వ్యక్తికి, ఇరవైఏళ్లు గడచినా, ఆ కాలనీలో కనీసావసరాలు కూడా కల్గించబడక పోవడం బాధకల్గించడం సహజం. ఈ బెదరింపులో అబాధ ఇమిడివుంది. అందువల్లనే ఇది న్యాయమైనదని, రాజకీయంకాదని చెప్పగలుగుతున్నాము.

సిద్ధిపురం కాలనీలో 300 కుటుంబాలున్నాయి. యానాది, ఎరుకల, బంశ వగైరా గిరిజన తెగలున్నాయి. జనాభా షుమారు 1500 వుండవచ్చు; ఓటర్లు వెయ్యమంది వున్నారు. అందరికీ ప్రభుత్వమే ఇండ్లు కట్టించింది. కాలనీ స్థాపించి రెండు దశాబ్దాలు గడచిపోయినా, కనీసావసరాలుకూడా తీర్చబడలేదు. రోడ్లులేవు, లైట్లులేవు, పారిశుద్ధ్యంలేదు- ఏమీలేదు. ఒక పంచాయతీ కల్గించవలసిన కనీస సౌకర్యాలుకూడా కల్గించబడలేదు. ఇది సిద్ధిపురం పంచాయతీలో చేరింది. ఇంత పెద్ద కాలనీ, అందులో వెనుకబడిన పేదవ్రజలున్నకాలనీ ఇంతగా విస్మరింపబడడం అన్యాయమేగదా! ఇరవైయేళ్ళ తర్వాత ఇంకా నోరుమూసుకొని వుండలేక అడగడం సమర్థనీయమేగదా!

ఇది కాలనీ వాసులు అడుగుతున్న విషయమైతే, మేము అడగతగినదీ ఒకటుంది: ఈ కాలనీ వాసులకు రాఘవయ్యగారు మంచి మాగాణిభూమి తలా ఒక ఎకరా ఇప్పించారు. ఇప్పుడు ఎకరా ఎనిమిదివేలు ఖరీదు చేస్తుందట. ఎకరాలో ముప్పందుం మొలగొలుకు ధాన్యం నికరంగా పండుతుంది. ఈభూమి అభివృద్ధికి, సేద్యానికి అవసరమైన సహాయం కల్పింపచేశారు శ్రీ రాఘవయ్య. చిరుచాపల నేత పరిశ్రమ రెండవ ముఖ్యమైనవృత్తి. ఒక కుటుంబం రోజుకు నాలుగుచాపలైనా నేయగలుగుతుందట. అంటే రోజుకు ఐదారు రూపాయల అర్జనన్నమాట. 170 కుటుంబాల వారు ఈ వృత్తిలో వున్నారు. ఐంద్ వాళ్లు నవరాలు గివరాలు అమ్ముకొని బాగనే సంపాదించుకుంటున్నారు. ఎరుకల వాళ్లు ఉప్పువ్యాపారంలో బ్రతుకుతున్నారు. ఈ విధంగా ప్రతికుటుంబానికి ఆస్తివుంది, పనివుంది, సంపాదనవుంది. కాని ఆకాలనీలోని ఇళ్ళనుచూస్తే దరిద్రం కొట్టుకుంటున్నాయి. ప్రభుత్వం కట్టించిన ఈ ఇళ్ళు శిథిలావస్థలో వున్నాయా అన్పిస్తుంది. వాటిని అభివృద్ధి పరచుకోకపోతే పోయారు; వున్నదానికి అత్యవసరమైన మరమ్మత్తులైనా చేసుకోవడం, గోడలకు తెల్లగా సున్నం వేసుకోవడం, ఇంటిని శుభ్రంగా వుంచుకోవడం, పరిసరాలను బాగ పెట్టుకోవడం-ఏదీ కనపడదు. ఏదో క్షీణించిపోతున్న గ్రామంగా, దరిద్ర్యాన్ని అనుభవిస్తున్న వూరుగా సాక్షాత్కరిస్తుందేకాని; ప్రగతి పథంలో వున్నట్లు కనబడదు. నిన్నమొన్న వచ్చిన కాలనీలు తిపకళ వుట్టిపడుతున్నాయి. మరి ఇరవై ఏళ్ళ వయస్సున్న ఈ కాలనీ దుస్థితికి కారణమేమి? లోపమేమి? తిరుపతిలో చదువుతు వున్న విద్యార్థి ఎవరైనా పరిశోధిస్తే బాగుంటుందని పిస్తుంది. కనీస పౌర సౌకర్యాలు కల్గించలేదని పంచాయతీని, సమితిని, ప్రభుత్వాన్ని తప్పుపట్టే ఈ కాలనీవాసులు; ప్రభుత్వంనుండి అన్నిరకాల సహాయాలు పొందిన, పొందుతున్న తాము ఎంతవరకు అభివృద్ధి చెందాము, కాలనీని ఎంతవరకు అభివృద్ధి చేశాము అనేది ఆత్మపరిక్ష చేసుకోవడం అవసరంకదా!

గిరిజన సంక్షేమానికి ఎన్నెన్నో నిధులున్నాయి; ఎన్నో సహాయ కార్యక్రమాలున్నాయి. లేవలేని పంచాయతీలను దేబిరించేబదులు, చెరువుమీద అలిగినట్లు తమకున్న ఓటుహక్కును వినియోగించబోమని బెదిరించేబదులు- ఈ నిధులనుండి గ్రాంట్లు సంపాదించి, కాలనీలో సమష్టి సౌకర్యాలు కల్గించుకోకూడదా! ఏమైనా సిద్ధిపురం కాలనీ వుండతగినంత సంతృప్తిగా, వుండతగినంతగా అభివృద్ధిలో లేదేమోనని పిస్తుంది. ఒక్కో కుటుంబస్థితి సంగతి తెలియదుకాని, కాలనీ బాహ్యస్థితిని చూస్తే మాత్రం ఆ విధంగా అనిపిస్తుంది.

ఏరుకొల్లు చావులు ఆత్మహత్యలేనా?

ఉదయగిరి తాలూకా ఏరుకొల్లులో మేదరమెట్ల రామిరెడ్డి, అతని కుమార్తె, సోదరి చావులకు సంబంధించి హత్యలుగా వుంటాయని అనుమానింపబడుతున్నట్లు 29-10-71 జమీన్‌రైతులో ఒక వార్త ప్రకటించాము.

కాని పోలీస్ విచారణలో ఇవి ఆత్మహత్యలుగానే ధృవపడినట్లు; హత్యలుగా అనుమానించడానికి ఒక్క శాతం కూడా ఆస్కారంలేనట్లు ఎస్. పి. శ్రీ శ్రీకాంతరెడ్డి చెప్పారు. ఆత్మహత్యలుగా నమ్మడానికి తగినన్ని కారణాలున్నట్లు వారన్నారు. శ్రీకాంతరెడ్డిగారు స్వయంగా అక్కడకు పోయికూడా వచ్చారు. పోలీస్ నిరాధారంగా ఇంత దృఢమైన నిర్ణయానికి వచ్చివుండరుగదా!

పెనుబల్లి ధాన్యం దోపిడి - 37 మంది అరెస్టు

ఈనెల 5వ తేది రాత్రి కోవూరు తాలూకా పెనుబల్లిలో జరిగిన ధాన్యంలారీ దోపిడికి సంబంధించి మొత్తం 37 మంది అరెస్టు గావింపబడి రిమాండుకు పంపబడినట్లు తెలుస్తున్నది.

ఈ దోపిడివార్త ఇచ్చినపుడు మేము అనుమానం వ్యక్తం చేసినట్లే, ఈ విషయంలో పెనుబల్లి హరిజనులకు దామరమడుగు కమ్యూనిస్టులే దిక్కయినట్లుంది. వూళ్ళో ఎవ్వరూ జామీను యివ్వడానికి ముందుకు రాలేదట. అందువల్ల దామరమడుగువారిని ఆశ్రయించి, జామీను ఏర్పాట్లు చేసుకున్నట్లు చెప్తున్నారు.

పెనుబల్లి హరిజనులు చేసింది గర్హించవలసినపని. వారికి ఎవ్వరో చెడుసలహా యిచ్చారు. కాని వారిని కమ్యూనిస్టుల పాదాలవద్దకు పంపడంమాత్రం మంచిది కాదని మా అభిప్రాయం.

కలెక్టరు కార్యక్రమం

కలెక్టరు శ్రీ ఎం. ఎస్. వీరరాఘవన్ కార్యక్రమం—

27 తేది రాపూరు, రాత్రి నెల్లూరు; 29 వెంకటగిరి, రాత్రి నెల్లూరు; 30 నెల్లూరు- జి. ప. స్థాయిసంఘాల సమావేశం; డిసంబరు 1 తేది నెల్లూరు.

బుచ్చి వార్తలు

12 తేది బుచ్చిలో జి. ప. అసిస్టెంటు ఇంజనీరు కార్యాలయం తెరువబడింది. మన జిల్లాకు కొత్తగా రెండు అసిస్టెంటు ఇంజనీరు పోస్టులు మంజూరు చేయబడ్డాయట. అందులో ఒకదాని కార్యాలయం జి. ప. ఆఫీసులోనేవుండి జిల్లాలోని మంచినీటి వథకాలు పర్యవేక్షిస్తుందట. ఇంకొక కార్యస్థానం బుచ్చి. ఇది బుచ్చి, ఆత్మకూరు కోవూరు సమితులలోని కరవుపనులు, క్రాష్ ప్రోగ్రాములు, సమితులు జి. ప. పనుల పర్యవేక్షిస్తుంది. ఈమూడు సమితులకు బుచ్చి కేంద్రం కాబట్టి, అందరికి అందుబాటుగావుండి పనులు చకచక జరిగిపోతాయని సంతోషపడుతున్నారు. పూర్వం వీళ్ళు ప్రతిపనికి కావలి పరుగెత్తవలసి వచ్చేది. ఇప్పుడా అవసరంలేదు- సిమెంటురోడ్డు దిగకుండా పనులు చేసుకోవచ్చు.

బుచ్చిలో ఆఫీసులేమో పెరిగిపోతున్నాయికాని, ఇండ్ల వసతిలేదు. ధైర్యంచేసి ఎవరన్నా పది క్వార్టర్లు కట్టిస్తే, మంచిడబ్బు గిట్టుబాటవుతుంది!

, , ,

11 తేది సహకార వారోత్సవం జరిగింది. ఇక్కడేకాదు, అన్నిచోట్ల జరిగింది. కాని బుచ్చి వుత్సవం విశేషమేమిటంటే, ఉత్తరదక్షిణ ధృవాలైన బుచ్చి- పవ్వేరు రూరల్ బ్యాంకులు; అంటే మేనకూరు- దొడ్లవారి అధ్వర్యంలో వున్న బ్యాంకులు ఒకచోటచేరడం, ఒకవేదికమీద నిలవడం గొప్పవిశేషం! సహకార వారోత్సవం సార్థకత చెందినట్లే! ఈ రెండు రూరల్ బ్యాంకులే కాకుండ, శ్రీ సామంతుల సుబ్బారెడ్డి అధ్యక్షతన కొత్తగా ఏర్పడిన మార్కెటింగ్ సొసైటి, చేనేత సహకార సంఘం కూడా ఈ వుత్సవంతో చేతులు కలిపాయి.

ఆంధ్ర బ్యాంకు ఏజంటు శ్రీ టి. మాలకొండారెడ్డి సభకు అధ్యక్షత వహించారు. కావలి డెప్యూటిరిజిస్ట్రార్ శ్రీ ఆర్. లక్ష్మిరెడ్డి ముఖ్య అతిధిగా వచ్చి వుపన్యసించారు. సిండికేట్ బ్యాంకి శ్రీ బదరీనారాయణ, పవ్వేరు బ్యాంకు వుపాధ్యక్షుడు శ్రీ పి. భుజంగరావు, బ్లాకు పౌరసంబంధాధికారి శ్రీ ఎం. రామమూర్తి ప్రభృతులు వుపన్యసించారు.

, , ,

కళానముత్తినిగూర్చి ఒక వ్యక్తి ఆవేదనతో వ్రాస్తున్నాడు. విచారిస్తాము!

"మసూరి" చూడండి!

సమితిలోని ఇందుకూరుపేట, తోటపల్లి గూడూరు, గుండ్లపాలెం గ్రామాలలో; బాపట్లలో పనిచేసిన జపాన్ వ్యవసాయ బృందం వారిచే విడుదల చేయబడిన 'మసూరి' వరి రకాన్ని వ్యవసాయశాఖవారు ప్రదర్శనక్షేత్రాలుగా సాగుచేయించి వున్నారని; 140 మొదలు 150 రోజులలో కోతకువచ్చే మసూరి ధాన్యం జి. ఇ. బి 24 వలె సన్నగా నాణ్యంగా వుంటుందని, మంచి ధరవస్తుందని; సాధారణంగావచ్చే తెగుళ్ళు, చీడలను తట్టుకోగలుగుతుందని; ఆసక్తిగల రైతులు ఈ క్షేత్రాలను సందర్శించ వచ్చునని- ఇందుకూరుపేట సమితి వ్యవసాయ విస్తరణాధికారి శ్రీ వై. మధుసూదనరావు తెల్పుతున్నాడు.

ఈ 'మసూరి' బుచ్చి వగైరా సమితుల్లో కూడా సాగుచేయబడి నట్టుంది. అక్టోబరులో, దొంగనాటుకు అదునగ నాటినా, బాగున్నది. దీనికి మన జిల్లాలో మంచి భవిష్యత్తు వుండవచ్చుననే అనిపిస్తుంది. ఫలితం వచ్చిన తర్వాత దాని సంగతి సందర్భాలన్ని సవిస్తరంగా రైతాంగానికి నివేదించగలం.

అరవపాళెం సర్‌పంచ్

కోట సమితిలోని అరవపాలెం పంచాయతీ ఎన్నిక 15 తేది జరిగింది. కోర్టు స్టే వల్ల అన్నిటితోపాటు గత సంవత్సరం జరగలేదు. ఆలస్యం కావడంకూడా ఒకందుకు మేలే అయింది. గ్రామంలోని రెండు పార్టీలు రాజీపడి, శ్రీ నల్లారెడ్డి దశరథ రామరెడ్డినే ప్రెసిడెంటుగా నిర్పోటీగా ఎన్నుకున్నారు. దశరథరామరెడ్డి ప్రెసిడెంటు కావడం ఇది రెండవసారి.

సర్‌పంచ్‌గా శ్రీ దశరథరామరెడ్డి గ్రామాభ్యుదయానికి బాగానే పాటుపడ్డాడు. ఆయన సాధించిన కార్యాల్లో అన్నిటికంటే ముఖ్యంగా పేర్కొనదగింది విద్యుచ్ఛక్తి. హరిజనవాడలకూడా విద్యుత్ సౌకర్యాన్ని పొందాయి.

కురుగొండ మరణం

కాంగ్రెస్ అభిమాని, దాతయైన శ్రీ ముక్కాల మురహరిరెడ్డి కుమారుడు; తన మంచితనంతో, శాంత స్వభావంతో, ఔదార్యంతో గ్రామస్థుల హృదయాలు చూరగొన్న శ్రీ పట్టాభిరామయ్య గుండెపోటుతో 18 తేది హఠాత్తుగా అకాల మరణానికి గురియయ్యాడు. పట్టాభిరామయ్య మరణం కల్గించినంత శోకాన్ని, గ్రామస్థులకు మరేదీ కల్గించలేదు. ఆరోజు పెక్కు ఇండ్లలో పొయ్యిలోని పిల్లి లేవలేదంటే అతిశయోక్తి కాదు. పట్టాభిరామయ్యకు వృద్ధులైన తండ్రి, భార్య, ముగ్గురు పిల్లలు వున్నారు.

ఇటువంటి సత్పురుషుని కోల్పోవడం మా దురదృష్టం. —గ్రామస్థుడు

తిక్కవరం విలాపం

గూడూరు తాలూకా తిక్కవరం హైస్కూలు ఇలా విలపిస్తుంది:

"గవర్నరు డాక్టరు గోపాలరెడ్డిగారి సహాయమేరకు 1969 లో ఎనిమిదవ తరగతితో పాత ఛేర్మెన్ శ్రీ చంద్రశేఖరరెడ్డి హైస్కూలు ప్రారంభించారు. 1970 లో తొమ్మిదవ తరగతి వచ్చింది. ఆయన దిగిపోయాడు. ఈ సంవత్సరం, అంటే 1971 లో, జిల్లాలోని అన్ని హైస్కూళ్లలో పదవ తరగతి ప్రారంభించబడింది. నాకు మాత్రం ఆ అదృష్టం పట్టలేదు. 9 వ తరగతి పాసైనవారందరికీ హెడ్మాస్టరుగారు టి. సి. లిచ్చి తరిమేశారు. కొత్త ఛేర్మెన్‌గారే ఆర్డర్ వేయలేదా? వేసినా, హెడ్మాస్టరు తొక్కిపెట్టి ఈపని చేశాడా? ఆవిధంగా చేయడానికి ఆయన సాహసిస్తాడా? ఆ అవసరం ఆయనకేముంది? హెడ్మాస్టరుగారి ఈ ధైర్యానికి అదృశ్యహస్తాలండ ఏమైనా వుందా? ఇవన్నీ నాకు కలుగుతున్న ధర్మసందేహాలు. ఏమైతేనేమి జిల్లాలో పదవ తరగతి పొందలేని అనాధ హైస్కూలును నేనొక్కతెనేనని తెలిస్తే,మీరూపాను భూతితో ఒక్కకట్టూన్పు విడుస్తారనుకుంటాను."

—ఇదీ ఆ హైస్కూలు విలాపం. పాపం అందామా?

---

40 ఏళ్లనాటి 'జమీన్‌రైతు'లో

(4 వ పేజీకొరవ)

వత్సరముల నుండి అమ్ముతుండిన రత్నం అనే యువకుడు అది చాలించుకొని శాంతి సైనికుడుగా చేరబోతున్నాడు."

ఇట్లాంటి వార్తలేకదా ఉద్యమానికి జవము, జీవము యిచ్చేరి; జనాన్ని వుత్తేజపరచేది!

స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న స్త్రీలలో ప్రముఖంగా స్వర్గీయ పొణకా కనకమ్మ తర్వాత పాటూరు బాలసరస్వతమ్మ కనిపిస్తారు. ఆమె భర్త సుబ్బరామయ్య కూడా వుద్యమంలో పాల్గొన్నవారే!

40 యేళ్ళనాటి 'జమీన్‌రైతు' చెప్పే స్వాతంత్ర్యోద్యమ వార్తలు, వ్యాఖ్యలు మరి కొన్ని వచ్చేవారం విందాం.

కావలెను

ప్రెస్సులో కంపోజింగు పనినేర్చుకొనుటకు చదువుకున్న కుర్రవాళ్ళు కావలెను. నెల్లూరి వారయితేనే మంచిది. స్టయిపెండు యివ్వబడును.

మేనేజరు – జమీన్ రైతు, నెల్లూరు.

బహిరంగ వేలం

ఎం. గజరాజ్ అండ్ బ్రదర్స్,

పొగాకువ్యాపారులు, రాజవీధి, గూడూరు, వారి తాలూకు 1967 నం॥ లో కుదువపెట్టి విడిపించని, కుదువవస్తువుల, కేటలాగులో ప్రకటించినప్రకారం 28-11-71 తేదిన వేలము జరుపుటకు వీలులేనందున 30-11-71 తేదిన 11/152 సంతపేట నెల్లూరులో వేలము జరుపబడును.

కె. వి. రామకృష్ణారావు,
ప్రభుత్వము అనుమతించిన వేలముదారు.

గుంటూరు అడిషనల్ సబ్‌కోర్టులో

S. C. 116/71

చిరతనగళ్ల వెంకటేశ్వర్లు —వాది.

కంభంమెట్టు కృష్ణారావు Incometax Practitioner & Auditor సాకిన్: బాపట్ల —ప్రతివాది.

వాదితరపున తెలియజేయునదిఏమనగా:

యీనెంబరులో వాది ప్రయింటుదాఖలా ప్రామిసరినోటునుబట్టి రు 500/- లకు మీమీద దావావేసియుండగా మీకుగల ఆక్షేపణల నిమిత్తము 8-12-71 తేది పగలు 11 గంటలకు వాయిదావేసినారు. గాన మీరు స్వయముగాగాని, అడ్వకేటుగారి ద్వారాగాని హాజరుకానిచో మీమీద ఎక్స్‌పార్టి డిక్రి యివ్వబడునని యిందువల్ల తెలియజేయడమైనది.

—గొర్లమూడి నారాయణరావు, అడ్వకేటు.

అనంతపురం డి॥ము॥ కోర్టులో

E. P. 127/71 O. S. 211/70

ఎస్. అన్నప్ప శెట్టి —వాది.

ఎ. సుబ్బరాయ శర్మ —ప్రతివాది.

పై నంబరులో జప్తికాబడి యాలంవకు తీసుకొని రాబడిన షెడ్యూలు దాఖలా ఆస్తి పైకోర్టువారిచే 24-12-71 తేది వుదయం 11 గంటల లాగాయతు వేలం వేయబడును.

షెడ్యూలు: అనంతపురం R. D. అనంతపురం S. R. D. కిచెందిన కల్లూరు R. S. వద్ద యుండు కల్లు.

చెక్కుబంది: తూ॥ వన్నూరుసాబ్ ఇల్లు. ద॥ రామకృష్ణశర్మ ఇల్లు (B. షెడ్యూల్). ప॥ రైల్వేస్టేషనుకు పోవురోడ్డు. ఉ॥ రోడ్డు. తూ॥ వైపు. 20 లింకులు లేక 4 మీటర్లు ద॥ వైపు. 145 లింకులు లేక 29-10 మీటర్లు. ఉ॥ వైపు 160 లింకులు లేక 32-19 మీటర్లు. ప॥ వైపు. 36 లింకులు లేక 7-04 మీటర్లు. ప॥ తలవాకిలి. వెల రూ 3000/

—హెచ్. కేదార్‌నాద్, వాది అడ్వకేటు

రాజమండ్రి పి.డి ము. కోర్టులో

O. S. 587/1971

C. K. Stores representeted by its proprietor Sri Devilal Jamwar —వాది.

A. K. Jilani —ప్రతివాది.

ఈ ప్రతివాదికి దావానమన్సు యెన్నిపర్యాయములు చేసినా తీసుకొనక తప్పించుకొనుచున్నందున దావానమను ఈపేపరు ప్రచురణద్వారా చేయించమని వుత్తరవుచేసినందున 17-12-1971 తేదిన పగలు 10 గంటలకు పైకోర్టు సమక్షమున హాజరై వారి ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేనిచో వారిపరోక్షమందు విచారించి తీర్మానించబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

ఉత్తరువు ప్రకారం.

—బి వి. సుబ్బారావు, అడ్వకేటు.

జనవాణి

(2 వ పేజీకొరవ)

వహింది వున్నారు. బి. డి. ఓ. ను, సమితి అధ్యక్షుణ్ణి అడిగితే సమితి నిధుల కొరత వల్ల జీతాలు ఇవ్వలేక పోతున్నామంటారు. కాని వాస్తవ పరిస్థితులను గమనిస్తే ఆ సమాధానం సరికాదనిపిస్తుంది. ప్రభుత్వం మంజూరు చేసే నిధులను అయా వస్తుల క్రింద ఖర్చు చేయక, నిధులురాని యితర వస్తువుల క్రింద ఖర్చు చేస్తున్నారు. నిధుల కొరత గణమే అయితే, కంట్రాక్టర్లకు, తీపు పెట్రోలుకు, బి. డి. ఓ. గారు మాత్రం ప్రమోషన్లమీద వెళ్ళిపోతూ జీతం తిసికోడానికి డబ్బు ఎక్కడనుండి వచ్చింది? మాకు జీతాలివ్వమంటే వత్తత్తేతులు చూపుతున్నారు; యిట్టాంటి వాటికి మాత్రం బోలెడంత ఖర్చు చేస్తున్నారు!

రెండు నెలలుగా ఉద్యోగులు అప్పుల పాలై వున్నారు; పాతబాకీలు తీర్చక పోవడంతో కొత్త అప్పులు పుట్టలేదు. దాలా కాలంగా వుద్యోగరీత్యా యిక్కడ వున్న వారికే వరవతి లేకుండా పోయింది; యిక రెండునెల్ల క్రితం వచ్చిన నా బోటివారి అవస్థ చెప్పనలవికాదు. టీచరు శర్మ విషాద సంఘటన నాబోటివారికూడా తట్టి స్పృహ వచ్చునేమో నని పిస్తుంది. దినదినికీ తాము వ్రాయడానికవరు కొనేందుకు కూడా డబ్బుల్లేక, కార్డులో వ్రాయవలసి వచ్చింది. ఈ పరిస్థితి మారకపోతే సమితి కార్యాలయం ఎదుటనే నిరాహారదీక్ష చేయవలసి వస్తుంది.

వింజమూరు --ఒక బాధితుడు.

▼

డెల్టాలో చెరువులు

భూములు లేనివారికి బంజర్లు పంచిపెట్టే పథకంకింద, డెల్టాలో దాలా చెరువులు పంపకం చేయబడ్డాయి. శంకరదాయంలో ఆర్థి పెట్టుకోనివాడిది పాపం; లేదన్నమాటే లేకుండా బంగార్లు పందారు; డెల్టాచెరువులు దాలవరకు పట్టాలయి పోయాయి దీనివల్ల చెరువుక్రింద సాగు బడి వున్న రైతులు నష్టపోయారు కారణం-చెరువులో నీళ్లు నిలవ వుండడానికి అస్కారంలేకపోయింది. పెన్నానుండి నీళ్లు నేరుగా మదవవద్దకు పోవాలి. వీరువద్దిన వారం పదిరోజులు నీళ్లు దండిగా వుండేవి. ఎక్కువనీళ్లు సముద్రం పాలయ్యేవి. ఎండాకాలం యేట్లో నీళ్లులేకపోతే పంటలు యెండిపోవల్సిందే! పిల్లరుపాయింట్లు మహారాజులకు యిబ్బందిలేదు; అరయెకరా, యిరవా వున్న పేదవాని సంగతేదిటి?

రేవు లాండ్ సీలింగ్ చట్టం రాబోతుంది. పరిమితిని మించిపోయి వ్యక్తుల పరమయే భూమిని ముందు చెరువు హక్కుదార్లకు పంచడం అవసరం. ఉప్పొంగే నదీజలాలు వృధాసిటిలో కలిసిపోకుండా, చెరువులకు మళ్ళించి, స్టాక్ చేసికోవడం మంచిది. జిల్లానాయకులు యీ విషయం వ్యక్తుల దృష్టికి తిసికొనిపోవాలి.

లేబూరు —యం. సుబ్బరామరెడ్డి
బి. యస్. సి.

▼

టీచింగు నోట్సుతో బోధించండి

మూడవతరగతి 'సాంఘిక శాస్త్రము' పిల్లల మానసికస్థాయికి మించి వుందని 29-10-71 సంచికలో నాయుడుపేట ఉపాధ్యాయుడు విమర్శించాడు. కాని ఆ పాఠ్యపుస్తకాన్ని ముందుగా టీచర్లు వంటబట్టించుకొని, టీచింగునోట్సు తయారు చేసికొని, క్లాసుకువెళ్తే, పిల్లలకు బాగా బోధపడేట్టు చెప్పవచ్చు. ఇప్పుడెంతమంది టీచింగునోట్సు వ్రాస్తున్నారు? గెజిటెడ్ యిన్స్పెక్టరు వస్తున్నాడంటే, ఆ హడావుడిలో మాత్రమే టీచింగునోట్సులు ముఖాలు వెళ్ళబెడ్తున్నాయి ఈ అలవాటు మార్చుకొని, దిన్నక్లాసుకైనా సమగ్రంగా నోట్సు వ్రాసుకొనివెళ్తే పిల్లకు బాగా బోధపడేట్టు చెప్పవచ్చు. ఆట్టాచేస్తే మూడవతరగతి 'సాంఘిక శాస్త్రము' స్థాయికి దిందిదం అనలేము.

పోకూరు. —సోమనాథ్.

▲

శ్రీశ్రీపై విమర్శ

నెల్లూరు పౌరహక్కుల మహాసభలో శ్రీశ్రీ ప్రసంగంపై 'మాటకచేరి' లో గోపి చేసిన సమీక్ష సహేతుకంగా వుంది. ఒక నాడు దిగంబర కవిత్వాన్ని- "కవిత్వం కాదు, కసిత్వం" అని ముద్దుపేరు పెట్టిన శ్రీశ్రీగారే యీనాడు దిగంబర కవిత్వానికి బ్రహ్మరథం పడ్తున్నారు.

'జనవాణి' పేర్చికలో శారదాకుమార్ వెలిబుచ్చిన అభిప్రాయం దాల మందిని పాటుగా కర్నస్తుంది శ్రీశ్రీ చరిత్రను తలక్రిందులు చేయలేదు. శారదాకుమార్‌కు చరిత్రపుటలు త్రిప్పే ఓపిక లేకపోయింది కాబోలు! చైనా - యిండియా సరిహద్దు విషయంపై మార్క్‌వెల్ వ్రాసిన గ్రంథం చదివితే చరిత్ర యెవరు తలక్రిందులు చేసింది అవగతమౌతుంది. ఒక్కసారి చదువమని నా సలహా.

కావలి. —సమతాకుమార్

(శారదాకుమార్‌ను విమర్శించే నవలాకుమార్ కాస్త సంయమనం పాటించి వుంటే బాగుండేది. చైనా, యిండియా సరిహద్దు విషయంపై చైనా దుందుడుకు తనాన్ని ఆయన సమర్థించదలచుకొంటే, అది వొక గ్రంథకర్తను పేర్కొనటంతోనే పూర్తికాగలదనుకోవడం పొరపాటు. తనవాదనకు అది బలమిస్తుందనుకోవడం హాస్యాస్పదం. వాదనకు, విమర్శకు దిగుతున్నప్పుడు, అది సమగ్రంగా, సహేతుకంగా వుండేట్టు చూసుకోవాలి గదా! —— -సం.)



(మొదటిపేజీ కొరవ)

ముఖాపు మధ్య శీవ్రమైన పొటీ బయల్దేరింది. క్రితంవారం వరకు జిల్లా పరిషత్ అధ్యక్షుడుగా వీరికాంతరెడ్డిగారిని గద్దెదింపే స్తామని మంత్రి వర్గీయులు చెప్పుకున్నారు. కాని విజయభాస్కర్‌రెడ్డిగారు కర్నూలులో మకాంవేసి తమబలాన్ని కూడగట్టుకొని అవ్యవాదం జరగకుండా గిరోదించుకోగలిగారు.

పశ్చిమ గోదావరి జిల్లాలో, మూర్తిరాజుగారు మంత్రివర్గంలో ప్రవేశించిన తరువాత పరిస్థితి తారుమారవుతున్నది. బ్రహ్మానందరెడ్డిగారి అనుయాయులైన అల్లూరి బాపిసిడులాంటివారు అయన్ను ప్రజల దృష్టిలో కించపరచాలని పూనుకున్నారు. కొమ్మారెడ్డి సూర్యనారాయణగారు, విజయరామరాజుగారు, బాపిసిడుగారు సంయుక్తంగా ఒక ప్రకటనచేస్తూ మూర్తిరాజుగారిపైన వ్యక్తిగతమైన ఆరోపణలు చాలా చేశారు. జిల్లాలో తమ పెత్తనానికి భంగం కలుగకుండా వుండేందుకే పీరీపణికి పూనుకున్నారనడానికి ఆధారాలు లేకపోలేదు. ఇందుకు విరుద్ధంగా, మూర్తిరాజు అనుయాయులకూడా, వారిపైన ప్రతి ఆరోపణలు చేయడమేకాక, జిల్లా పరిషత్ అధ్యక్షపదవినుంచి బాపిసిడుగారిని తొలగించడానికి పూనుకున్నారు.

ఇలా అన్ని జిల్లాల్లోను కాంగ్రెసువాదుల్లో కుమ్మలాట తప్పదు. వ్యవసాయ కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీ, తరువాత జిల్లా అడ్‌హాక్ కమిటీలు ఏర్పడిన తరువాత పెరుగుతూపోయేదాని తగ్గవు.

యాహ్యాఖాన్ ధర్మమా అని యుద్ధం వస్తే తప్ప ఫిబ్రవరిలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి. ఎన్నికలకుముందు ఆంధ్ర వ్యవహారాలో కాంగ్రెస్ వ్యవస్థ ఇలా అస్తవ్యస్తంగా వుంది.

మాటకచేరి

(5 వ పేజీ కొరవ)

ఎదుర్కొంటూ, నడుమబికితగిలిన దెబ్బలను లెక్కచేయకుండా వ్యయాణంచేసిన వస్తిక యిది. స్వర్గీయ రామావాయుడుగారు ఆరోజుల్లో యీ దీపాన్ని వెలిగించి, వల్లెంకు, పట్టణాలకు యీ వెలుగును వ్యాపరింపజేయడానికి పడిన కష్టాలు, యెదుర్కొనిన అవరోధాలు, అధిగమించిన అనస్థలు నెల్లూరుజిల్లా చరిత్రలో ఒక వ్యముఖాధ్యాయంగా గలిదిపోతాయి. అందుకే 'అభిజాత్యం' నెల్లూరుజిల్లాజీవితంలో ఒక అవిచ్ఛిన్న భాగమైపోయింది. ఈ మహోపన్యాసంలో నేనూ ఒక ఉపనది కాగలిగాననే తృప్తికలుగుతుంది.

"The functions of the Press are to record, to criticise, to stimulate, and suggest"- అన్నాడు అనాన్. చూడగలిగేదర్శనం, అర్థంచేసికొనగలిగే బుద్ధి వుండాలిగాని, మనిషట్టా వార్తాప్రవాహమే! అగ్నిపుల్ల, కుక్కపిల్ల, సబ్బుబిళ్ళ- అన్నీ వ్యాఖ్యలకు అర్హమే! మనస్సువుండిచూస్తే, సానుభూతితో పరికిలిస్తే ఒక్కొక్కటీ ఒక్కొక్కకథ చెపుతాయి. ఒక్కొదాని వెనుక అగాధంలాంటి వ్యథ దోబుచేసికొని వుంటుంది. ఈసమాజంలో సమస్యలు లేనిదెవరికి? ఆ సమస్యను యింకమంది నోచవిప్పి చెప్పుకోగలుగుతున్నారు? మనచుట్టూ యింకమంది, యింకెంత చెపురోజూ జరిగిపోతూవుండి? ఎవరు పట్టించుకొంటున్నారు వాటిని?

—అందుకే యీ 'మాటకచేరి'. ఇది చేరటం నా ఒక్కడికీ, నా అభిప్రాయాలకు, ఆలోచనలకే పరిమితం చేయాలని నేననుకోవడంలేదు. ఈ వేదిక అందరిదీ! అందరూ యీ వేదికమీదికివచ్చి, తమ సమస్యలు, సంతోషాలు తలపోసుకోవచ్చు!

[పత్యేక నాటకర్త ఇవ్వెన్ విరచించిన టు సాహిత్య ప్రక్రియకైనా లక్ష్యం జనసామాన్యాన్ని జాగృతం చేయడమే! "ఇదో యిదీ మనంవున్న సమాజం; యిదీ మన సమస్యలు; యిదీ మన కష్టసుఖాలు, మన వ్యక్తిత్వాలు. ఈ పరిస్థితులను అవగాహనం చేసికోండి" అని చెప్పడమే రచయిత లక్ష్యం.

—అదే నా లక్ష్యమూ, 'యీ మాటకచేరి' లక్ష్యమున్నూ!

జమీందారైతు

సంవత్సరం చందా	రు. 15-00
6 మాసములకు	రు. 8-00
విడిప్రతి	రు. 0-30

ముఖ్య ప్రకటన

కందుకూరు తాలూకా, కొల్లారుపాడు రాజుపాలెం మజరా, ఉలవపాడు గ్రామ కావురస్తులు దేవరపల్లి వెంకటకృష్ణారెడ్డి అయనభార్య వరదాయమ్మ. కోటు అది రెడ్డి భార్య రంగమ్మ. కోటు వెంకట సుబ్బారెడ్డిగారలు మరణించియున్నారు. వారి తాలూకు ఆస్థికి కోటు వెంకటసుబ్బారెడ్డి భార్యనైన నేను ముఖ్యారసురాలనై వాక్కుగలిగియున్నాను. ఇందు నిమిత్తము లామరునోటీసుకూడా పంపడమైనది. అనం శేషారెడ్డిగారి, అనంశరత్‌కుమార్ రెడ్డి, అనంకమలమ్మ వగైరాలు ఎవరికిని వీలుపడని అస్తులను అమ్ముటకు హక్కు లేదు. కొనుగోలుదారులకు కలగునష్టము లకు నేను బాధ్యులను కాను యీ, అట్టి వారిపై చట్టరీత్యా వ్యవహరించవచ్చని తెలుపడమైనది.

ఇట్లు,

కోటు మహలక్ష్మమ్మ వ్రాలు,

ఒంగోలు 24-11-71.

నెల్లూరు సబ్ కోర్టులో

Scs. No. 53 of 71

కంది లక్ష్మయ్య —వాది.

తిరత్నజి కుప్పుస్వింగంఆదారి -ప్రతివాది.

ఈ నెంబరు వాదికి ప్రతివాదివలన చేరగల ప్రోనోటు తాలూకు బాకీ రాబట్టుకొనుటకు దావావేసినందుకు కోర్టువారు దావా నోటీసుచిత్రము 9 12-71 నేదికి వాయిదావేసినారు. ఇందునుగురించి ఏమైనా అక్షేపణలంశియెడల వాదినంపదయు, 10 గంటలకు కోర్టుకు హాజరై తెలుపుకోవలెను. లేయెడల యక్‌పార్టీచేసి డిక్రీ చేయబడునని ఇందుమూలముగా తెలియ చేయడమైనది.

—ఎ. రామనాథం.
వాది లక్ష్యకేటు.

శ్రీ శ్రీనివాస

సైనాన్సు కార్పొరేషన్

(రిజిష్టర్డు నెం. 1334)

ట్రంకురోడ్డు నెల్లూరు.

★

సై కార్పొరేషన్

ప్రథమ వార్షికోత్సవ సందర్భమున

3-12-71 తేది శుక్రవారం సాయంత్రం గం. 2-00 లకు

శ్రీ ధనలక్ష్మీ పూజ

జరుపబడును.

★

కాన యెల్లరు విచ్చేసి చందన పుష్ప ఫల తాంబూలాదుల స్వీకరింప కోరుచున్నాము.

ఇట్లు,

భాగస్తులు.

A. P. STATE ELECTRICITY BOARD
OPERATION DIVISION, KAVALI

TENDER NOTICE

Sealed tenders for the works noted below will be received by the undersigned upto 3 p m. on 8—12—71 and will be opned at 3-15 p. m. on the same day.

S. No.	Specification No.	Name of work	Aproximate value	E.M.D.
1.	8/71-72	Construction of control room at Vinjamur	Rs. 12,650	316
2.	9/71-72	Construction of control room at Darsi	Rs. 14,880	372

Detailed tender specifications referred to above can be had from the office of the Divisional Electrical Engineer, Operation Kavali on any working day during working hours from 25.11-72 to 8-12-71 (upto 1 p. m. only) on payment of Rs. 5-15 per each specification either in cash or money order only in favour of Divisional Electrical Engineer Operation Kavali. Remittances towards cost of tender specification will not be refunded in any case.

The Board will not be held responsible for any postal Delays.

S. S. RAO,
Devisional Electrical Engineer,
Operation, Kavali

Phone No. 78.

Editad, Printed, and Published by M. Esae Ramasaurthy at The Zamin Ryot Press 170 Thipparaiuvari Street Nellore (A. P.)